



2లో

## మావోల కంచుకోటపై భద్రతా బలగాల పాగా

### పాామునూరు గుట్టపై ఎఫ్‌వోబీ ఏర్పాటు



వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 21 జనవరి 2026 16 పేజీలు




2లో

## గడువులోగా మేడారం జాతర పనులు పూర్తి చేయాలి

**కలెక్టర్ దివాకర టి.ఎస్. భక్తుల సౌకర్యాలు, భద్రతపై ప్రత్యేక దృష్టి సారించామన్న కలెక్టర్**

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త. మేడారం మహాజాతరకు ఇంకా వారం రోజుల సమయం మాత్రమే మిగిలి ఉండటంతో, తుది దశకు చేరుకున్న అన్ని అభివృద్ధి, ఏర్పాట్ల పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, అవస రమైన మెరుగులు దిద్దాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలంలోని మేడారం హరిత హోటల్‌లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పీఓ చిత్ర మిశ్రాతో కలిసి జాతర ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జాతరకు వచ్చే లక్షలాది మంది భక్తులు ఎక్కువగా ఇబ్బందులు పడే తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుధ్యం వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

# గుప్పు మంటోంది...!

జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గంజాయి గుప్పు మంటోంది. జిల్లాలో విచ్చలవిడిగా వినియోగంలో ఉన్న గంజాయి పోలీసుల సాధారణ తనిఖీల్లో బయట పడుతుండటం గంజాయి వినియోగంకు ఉదాహరణ నిలుస్తుంది. కొత్త ఏడాదిలో మూడు రోజుల వ్యవధిలో 2.85 కేజీల గంజాయి దొరకడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతుంది. భూపాలపల్లి పట్టణంతో పాటు గ్రామాల్లో కుడా గంజాయి వినియోగం పెరగడం యువత మత్తు పదార్థంకు బానిస అవుతుండటం ఆందోళన కలిగించే అంశంగా పరిగణించాల్సి ఉంది. గ్రామాల్లో గంజాయి వినియోగం విచ్చలవిడిగా పెరుగుతున్న నియంత్రించల్సిన పోలీస్ డిపార్ట్‌మెంట్ మొద్దునిద్రలో ఉన్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.




2లో

# చిన్న గట్టమ్మపై చిన్నచూపు

- మినీ మేడారంగా విరాజిల్లుతున్న అగ్రం పహడ్ జాతర
- ఏటా 20లక్షల మంది భక్తులు దర్శించుకుంటున్న ఘనంకాలు
- గట్టమ్మ దర్శనం తర్వాతనే తల్లుల దర్శనం ఆనవాయితీ
- అధికారులకు కనబడక అభివృద్ధికి నోచుకోలేని చిన్న గట్టమ్మ తల్లీ
- ప్రతి ఏటా జాతరకే పరిమితం అవుతున్న నిధులు
- ఘట్టమ్మ తల్లిని పట్టించు కోవాలని కోరుతున్న భక్తులు





2లో

వరంగల్ బ్యూరో జనవరి20 ప్రభాతవార్త : మినీ మేడారం జాతరగా విరాజిల్లుతున్న అగ్రంపహడ్ సమ్మక్క సారలమ్మ జాతర ప్రసిద్ధి చెందింది. సమ్మక్క సారలమ్మను దర్శించుకునే భక్తులకు ముందుగా గట్టమ్మ తల్లిని దర్శించుకోవడం కొన్ని వందల శతాబ్దాల నుండి ఆనవాయితీగా వస్తున్న ఆచారం. అగ్రంపహడ్ సమ్మక్క సారలమ్మ జాతరకు వస్తున్న భక్తులు మొగిలిచర్ల శివారులో ఉన్న గట్టమ్మ తల్లిని దర్శించుకోవడం ప్రతి ఏటా కొనసాగుతున్న తంతు. జాతర అభివృద్ధి కోసం లక్షలు నిధులు విడుదల చేసిన మొగిలిచర్ల శివారు లోని గట్టమ్మ తల్లి అభివృద్ధికి నోచుకోవడం లేదు. స్థానిక ఎమ్మెల్యే చొరవ చూపి ఈసారైనా గట్టమ్మ వద్ద భక్తులకు సౌకర్యాలు తీర్చే విధంగా ఏర్పాట్లు చేస్తారా..లేదా అని వేచి చూడాల్సిందేనని భక్తులు అంటున్నారు.

# గుప్పు మంటోంది...!

## జిల్లాలో విచ్చలవిడిగా గంజాయి వినియోగం

## జిల్లా కేంద్రంలో విరివిరిగా దొరుకుతున్న గంజాయి

## పోలీసుల సాధారణ తనిఖీల్లో పట్టుబడుతున్న వైనం

## గ్రామాల్లో యథేచ్ఛగా అమ్మకాలు....?

## నిద్ర వ్యవస్థలో విలేజ్ పోలీసింగ్



**జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గంజాయి గుప్పు మంటోంది. జిల్లాలో విచ్చలవిడిగా వినియోగంలో ఉన్న గంజాయి పోలీసుల సాధారణ తనిఖీల్లో బయట పడుతుండటం గంజాయి వినియోగంకు ఉదాహరణ నిలుస్తుంది. కొత్త ఏడాదిలో మూడు రోజుల వ్యవధిలో 2.85 కేజీల గంజాయి దొరకడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతుంది. భూపాలపల్లి పట్టణంతో పాటు గ్రామాల్లో కుడా గంజాయి వినియోగం పెరగడం యువత మత్తు పదార్థంకు బానిస అవుతుండటం ఆందోళన కలిగించే అంశంగా పరిగణించాల్సి ఉంది. గ్రామాల్లో గంజాయి వినియోగం విచ్చలవిడిగా పెరుగుతున్న నియంత్రించల్సిన పోలీస్ డిపార్ట్‌మెంట్ మొద్దునిద్రలో ఉన్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. టేకుమట్ల మండల కేంద్రం పరిసరా గ్రామాల్లో గంజాయి వినియోగం యేథేచ్ఛగా జరుగుతున్న గుర్తించలేని స్థితిలో పోలీసులు ఉండటం వారి నిర్లక్ష్యంకు నిలువుటద్దంగా నిలుస్తుంది. విలేజ్ పోలీసింగ్‌ను నిర్వహించడంలో ఖాకీలు విఫలం అవుతుండటం వంటి కారణాలు జిల్లాలోగంజాయి వినియోగం పెరుగుదలకు అవకాశాలను కల్పిస్తున్నాయి.

### జిల్లాలో విచ్చలవిడిగా గంజాయి వినియోగం

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రోజురోజుకు గంజాయి వినియోగం పెరిగిపోతుండటం ఆందోళన కలిగిస్తోంది. జిల్లా కేంద్రంతో పాటు గ్రామాల్లో సైతం ఏదేచ్ఛగా గంజాయి అమ్మకాలు జరుగుతుండటం శోచనీయం. విద్యా సంస్థలు, ప్రధాన కూడళ్ల, షాపుల వద్ద గంజాయి అమ్మకాలు జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సులభంగా డబ్బులు సంపాదించవచ్చు అనే ఆత్యాశతో కొంత మంది తమ స్వార్థం కోసం అమాయకులను గంజాయి రొంపిలోకి దింపుతున్నట్లు తెలుస్తుంది. గంజాయి అమ్మకాల కోసం ముఖ్యంగా మద్యంకు బానిసలుగా మారిన యువకులను టార్గెట్ చేసి వారికి గంజాయిని అలవాటు చేసి సోమ్ము చేసుకుంటున్నారు. ఇదే కోవలో ఇటీవల సంక్రాంతి సెలవులకు సొంతుళ్లకు వచ్చిన యువతను టార్గెట్ చేసి గంజాయి సెల్స్ చేసినట్లు సమాచారం. జిల్లా కేంద్రంలోని ప్రధాన ఏరియాలతో పాటు నిర్మానుష ప్రాంతాల్లో గంజాయి అమ్మకాలు జోరుగా సాగుతున్నట్లు సమాచారం.

### చైన్ బ్రేక్ చేసేదేలా

ఈఏడాదిలో ఇప్పటి వరకు రెండు గంజాయి కేసులు నమోదు చేసిన పోలీసులు నిందుతుల నుంచి 2.85 కిలోల గంజాయిని పట్టుకున్నారు. నలుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేశారు. 2025 సంవత్సరంలో 23 కేసులు నమోదు చేసిన ఖాకీలు 82 కిలోల గంజాయిని పట్టుకొని 74మందిని కటాకటాల్లోకి నెట్టారు. 2024 సంవత్సరంలో 27 కేజీల గంజాయి దొరికితే 2025 సంవత్సరంలో ఆసంఖ్య రెండింతలు పెరిగింది. ఈఏడాదిలో జనవరి 12వ తేదిన భూపాలపల్లి పట్టణంలో నిర్వహించిన తనిఖీల్లో ఇద్దరు వ్యక్తుల నుంచి 1.65 కిలోల గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. అదే విధంగా ఈనెల 15వ తేదిన టేకుమట్ల శివారులో 1.2 కిలోల గంజాయిని పట్టుకున్న అధికారులు ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. గంజాయి పూర్తిగా తగ్గిపోయినట్లు అబ్కారీశాఖ అధికారుల లెక్కలు చెబుతున్నప్పటికి క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి కనిపించడంలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భద్రచలం,ములుగూరు,ఏటూరునాగారం ప్రాంతాల నుంచే కాకుండా మహారాష్ట్ర, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లోని ప్రాంతాల నుంచి గంజాయి జిల్లాకు వస్తున్నట్లు సమాచారం. జిల్లాకు వివిధ మార్గాల ద్వారా వస్తున్న గంజాయి చైన్‌ను ఛేదించడంలో పోలీసులు విఫలం అవుతున్నట్లు సమాచారం. మరోవైపు జిల్లాలో పులి తిరుగుతున్న అటవీ ప్రాంతాల్లో కొంత మంది అక్రమార్కులు గంజాయి పంటను సాగుచేసి సోమ్ము చేసుకుంటున్నట్లు సమాచారం.

### నిద్ర వ్యవస్థలో విలేజ్ పోలీసింగ్

జిల్లాలో గంజాయి వినియోగం నియంత్రించడంలో పోలీసులు పూర్తి స్థాయిలో విఫలం అయినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. భూపాలపల్లి జిల్లా కేంద్రంతో పాటు గ్రామాల్లో గంజాయి వినియోగం పెరిగిన సందర్భాలను పోలీసుల వైఫల్యంకు కారణాలుగా చూపిస్తున్నారు. గ్రామాల్లో శాంతి భద్రతలను అదుపుచేయడంతో పాటు పోలీసులను ప్రజలకు చేరువచేసే ఉద్దేశ్యంతో గ్రామాల్లో నెలకొల్పిన విపిఓ(విలేజ్ పోలీస్ ఆఫీసర్) వ్యవస్థ పూర్తిగా కట్టుతప్పినట్లు తెలుస్తుంది. గ్రామాల్లోని ప్రజలతో పోలీసులు సన్నిహితంగా ఉండుంటే ఇటీవల టేకుమట్ల మండలం కేంద్రంలో సాధారణ తనిఖీల్లో పట్టుబడ్డ గంజాయి అంతకుముందు నుంచే గ్రామాల్లో అమ్ముతున్న సమాచారం పోలీసులకు చేరేది. తద్వారా మరికొంత మందికి గంజాయి చేరకుండా ఖాకీలు అడ్డుకున్నట్లు అయ్యేది. గ్రామాల్లో ఎప్పటి నుంచే అమ్ముతున్న గంజాయి సమాచారం చేరవేసేంత సన్నిహిత్యంను అక్కడి పోలీసులు ప్రజలతో ఏర్పాటుచేసుకోవడంలో విఫలం చెందారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్ ఎవరు అనేది చాలా గ్రామాల్లోని ప్రజలకు తెలియదు అంటే అతిశయోక్తి కాదు. 100కు డయల్ చేసేందుకు సుముఖతలేని వారు విలేజ్ పోలీస్ ఆఫీసర్‌ను వినియోగించుకొని గ్రామాల్లోని సంఘ విద్రోహచర్యలను సమాచారం అందించే అవకాశం ఉంటుంది. గ్రామాల్లో అక్రమంగా ఏర్పాటుచేసిన బెల్ట్‌షాపుల నుంచి మాముళ్లు వసూలు చేసేందుకే విపిఓ వ్యవస్థ పనిచేస్తుందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి

# మావోల కంచుకోటపై భద్రతా బలగాల పాగా

## పాముమూరు గుట్టపై ఎఫ్‌వోబీ ఏర్పాటు




**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త :** మావోయిస్టుల కంచుకోటపై కేంద్రం మరో కీలక అడుగు వేసింది. మావోయిస్టుల కదలికలకు చెక్ పెట్టే దిశగా తెలంగాణ ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో విస్తరించిన కీకారణ్యంపై భద్రతా యంత్రాంగం పాగా వేసింది.మార్చి నాటికి వామపక్ష తీవ్రవాదాన్ని పూర్తిగా అంతమొందిస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం ఆదిశగా చర్యలు చేపట్టింది.ములుగు జిల్లా వెంకటాపురం మండలం పరిధిలోని పామునూరు గుట్టపై ఎఫ్‌వోబీ ఏర్పాటు చేసింది.కేంద్ర సాయుధ బలగాలతో కూడిన ఈ యూనిట్‌ను మంగళవారం అధికారికంగా ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.కర్రెగుట్టలపై తొలి భద్రతా క్యాంపు ఎత్తయిన కొండలు, దట్టమైన అడవులతో కూడిన క్లిష్ట భౌగోళిక పరిస్థితులున్న కర్రెగుట్టలపై తొలి భద్రతా క్యాంపు ఏర్పాటు కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఛత్తీస్‌గఢ్‌లోని అబూజ్‌మాడ్‌తో పాటు తెలంగాణాలోని ఈ గుట్టలను మావోయిస్టు అగ్రనేతలు, దళాలు ఏళ్లుగా తమ స్థావరాలుగా మార్చుకుని కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పామునూరు గుట్టపై ఏర్పాటు చేసిన ఎఫ్‌వోబీ, మావోయిస్టులపై ఒత్తిడి పెంచే కీలక కేంద్రంగా మారనుందని భద్రతా వర్గాలు భావిస్తున్నాయి. ఎఫ్‌వోబీలతో కట్టడి ఇప్పటికే ములుగు జిల్లా వాజేడు మండలం ముర్మూరులో ఓ ఎఫ్‌వోబీ కొనసాగుతోంది. అలాగే తెలంగాణకు ఆనుకుని ఉన్న ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ జిల్లాలో నంబి, గల్గం, గుంజపర్తి, తడపల, పూజారికాంకేర్ ప్రాంతాల్లో బేస్ క్యాంపులు పనిచేస్తున్నాయి. వీటికి అనుసంధానంగా ఇప్పుడు పామునూరు ఎఫ్‌వోబీ ఏర్పాటు కావడంతో మావోయిస్టుల కదలికలు మరింతగా కట్టడయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఆపరేషన్‌ కగార్‌తో దూకుడు ఆపరేషన్ కగార్‌తో భద్రతా బలగాలు మావోయిస్టులపై దూకుడును మరింత పెంచాయి. ఒకవైపు లొంగుబాట్లను ప్రోత్సహిస్తూనే, మరోవైపు మావోల వేట కొనసాగుతోంది. ఇటీవల కర్రెగుట్టలతో మిళితమై ఉన్న ఛత్తీస్‌గఢ్ నేషనల్ పార్క్ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్లలో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు.ఇప్పటికే ఛత్తీస్‌గఢ్‌తో పాటు తెలంగాణకు చెందిన జేఎండబ్ల్యూపీ (జయశంకర్-ములుగు- వరంగల్-పెద్దపల్లి), బీకే-ఏఎస్ఆర్ (భద్రాద్రి-అల్లూరి సీతారామరాజు) డివిజన్ కమిటీలకు చెందిన కీలక మావోయిస్టులు,రాష్ట్ర కమిటీ సభ్యులు లొంగిపోయారు.పీఎల్‌డీఏ కీలక నేత హిడ్మా ఎన్‌కౌంటర్‌లో హతమైన విషయం తెలిసిందే.ఖాళీ అవుతున్న దండకారణ్యం ఈ పరిణామాలతో దండకారణ్యం క్రమంగా ఖాళీ అవుతోందని, త్వరలోనే ఈ ప్రాంతాన్ని నక్సల్ విముక్త ప్రాంతంగా ప్రకటించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతోందన్న సమాచారం వినిపిస్తోంది.9 కిలోమీటర్ల రహదారి నిర్మాణం కీకారణ్యంలోని పామునూరు గుట్టపై ఏర్పాటు చేసిన ఎఫ్‌వోబీకి ప్రభుత్వం రోడ్డు సౌకర్యాన్ని కల్పించింది.వాజేడు మండలం ముర్మూరు గుట్ట నుంచి పామునూరు వరకు సుమారు 9 కిలోమీటర్ల మేర అరణ్యంలో రహదారి నిర్మించారు.నెల రోజులకుపైగా శ్రమించిన అధికారులు అటవీశాఖతో సమన్వయం చేసుకుని అవసరమైన ప్రాంతాల్లో పనులను పూర్తి చేశారు. ఈ రహదారి ద్వారా ఎఫ్‌వోబీకి అవసరమైన సామగ్రి, నిత్యావసరాల సరఫరా మరింత సులభం కానుంది.




## గడువులోగా మేడారం

# జాతర పనులు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

### భక్తుల సౌకర్యాలు, భద్రతపై ప్రత్యేక దృష్టి సారించామన్న కలెక్టర్.

మొదటిపేజీ తరువాయి

నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా పర్యవేక్షణను మరింత పెంచాలని తెలిపారు. భక్తుల భద్రత అత్యంత ప్రాధాన్యమని పేర్కొన్న కలెక్టర్, జంపన్న వాగులో ఎటువంటి అవక్రతులు జరగకుండా నిరంతరం షిఫ్టుల వారీగా గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అలాగే జాతర ప్రాంతంలోని కీలక ప్రదేశాల్లో ఫైర్ ఇంజిన్లను మోహరించి అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తుల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా టీటీడీ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన 50 పడకల ఆసుపత్రిలో నిపుణులైన వైద్యులు, అవసరమైన వైద్య సదుపాయాలు 24 గంటల పాటు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మేడారం మహాజాతరను సమర్థవంతంగా నిర్వహించినప్పుడే జాతర నిజంగా విజయవంతమైనదిగా భావించవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందుకోసం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో, అంకితభావంతో పనిచేయాలని సూచించారు. అంతకుముందు ఈ నెల 18న మేడారంలో నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యక్రమాన్ని ఎలాంటి అంతరాయాలు లేకుండా విజయవంతంగా నిర్వహించినందుకు జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ అభినందించారు. రాష్ట్ర చరిత్రలో హైదరాబాద్ వెలుపల నిర్వహించిన కేబినెట్ సమావేశాన్ని కూడా సజావుగా నిర్వహించడంలో జిల్లా యంత్రాంగం కీలక పాత్ర పోషించిందని తెలిపారు. మారుమూల అటవీ ప్రాంతమైన మేడారంలో ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించడం జిల్లా యంత్రాంగం సమన్వయం, అంకితభావానికి నిదర్శనమని పేర్కొంటూ అధికారులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్‌రావు, ఆర్డీఓ వెంకటేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# చిన్న గట్టమ్మపై చిన్నచూపు

మొదటిపేజీ తరువాయి



అభివృద్ధి దూరంఅగ్రం పహాడ్ సమ్మక్క సారలమ్మ జాతరకు ప్రతి ఏటా దాదాపు 20 లక్షల కు పైగా భక్తులు వస్తుంటారని అధికారిక ఘనంకాలు చెబుతు న్నాయి. వరంగల్ బస్టాండ్ నుండి కాశి బుగ్గ మీదుగా అగ్రం పహాడ్ సమ్మక్క సారలమ్మ జాతరకు చేరుకోవడానికి ప్రధాన రహదారి కావడంతో భక్తులు లక్షల్లో మొగిలిచర్ల శివారు ప్రాంతాల్లో ఉన్న గట్టమ్మ తల్లిని దర్శించుకుంటారు. గట్టమ్మ వద్ద కనీస సౌకర్యాలు లేకపోవడంతో ప్రతి ఏటా భక్తులు ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. .ప్రధానంగా మంచి నీరు, విద్యుత్, నిలబడడానికి నిలువ నీడ లాంటి సౌకర్యాలు లేకపోవడంతో అసహనం వ్యక్తం చేస్తున్నారు. గట్టమ్మ తల్లి మొక్కు కోసం ఆగి కాళ్ళు చేతులు కడుక్కుని లోనికి పోయి దర్శనం చేసుకోని, కొబ్బరికాయ కొట్టడానికి కూడా వీలు లేకుండా పోతుందని భక్తులు ఆవేదన చెందుతున్నారు. భక్తుల కోసం ఏమైనా కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలంటే మొగిలిచర్ల గ్రామానికి చెందిన గట్టమ్మ సేవకులు, భక్తులు తప్ప ప్రభుత్వం నుండి ఏలాంటి సహకారానికి నోచుకోవడం లేదని మొగిలిచర్ల, ముస్త్యాలపెల్లి గ్రామస్తులు చెబుతున్నారు.ఎమ్మెల్యే చొరవ చూపాలిరెండేళ్లకు ఒక్కసారి వచ్చే పెద్ద మేడారం లాగా, మినీ మేడారంగా పేరు ప్రతిష్టలు సంపాదించుకున్న అగ్రం పహాడ్ సమ్మక్క సారలమ్మ జాతరకు కూడా భక్తులు చేరుకొని మొక్కులు చెల్లిస్తుంటారు. సమ్మక్క సారలమ్మ లు కోర్కెలు తీర్చే తల్లులు గా భక్తులు భావించి మొక్కులు చెల్లిస్తారు. గట్టమ్మను దర్శించుకుని సమ్మక్క సారలమ్మ అంతటి శక్తి గలదిగా భావించి మొక్కులు చెల్లిస్తుంటారు. రాత్రి పగలు అంటూ తేడా లేకుండా జాతరకు చేరుకుంటున్న భక్తులకు మొగిలిచర్ల శివారులో ఉన్న చిన్న గట్టమ్మ దగ్గర సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. చిన్న గట్టమ్మ మొక్కుల కోసం వేల వాహనాలు రోడ్డు పైన ఆగడంతో అక్కడికి చేరుకునే లక్షలాది మంది భక్తులు ట్రాఫిక్ వలన అసహనం చెందుతున్నారు. ఈసారైన అలాంటి ఇబ్బందులు కలగకుండా స్థానిక ఎమ్మెల్యే చొరవ చూపి ములుగు గట్టమ్మలాగా మొగిలిచర్ల చిన్న గట్టమ్మ తల్లి అభివృద్ధి కోసం కృషి చేయాలని భక్తులు కోరుతున్నారు.

# పట్టణ అభివృద్ధే ప్రధాన ధ్యేయం



**నర్సంపేట, జనవరి 20, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని పలు వార్డులలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి కోసం రూపాయలు వంద కోట్లు మంజూరి కాగా ఇందులో నేడు రూ.పది కోట్ల విలువ గల పనులకు శంకుస్థాపనలు చేస్తున్నామని తెలిపారు. పట్టణంలోని అన్ని వార్డులకు అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ, స్మశాన వాటికల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో నర్సంపేట రోడ్లన్ని అస్తవ్యస్తంగా మారాయని వీటన్నింటిని పునరుద్ధరిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా 25వ వార్డులో రూ.40లక్షలతో అంతర్గత రోడ్లు, రూ.39లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు, రూ.25లక్షలు, రూ.35లక్షలతో పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా పట్టణంలోని పోలీస్‌స్టేషన్ నుండి నాగుర్లపల్లి మీదుగా మాదన్నపేటకు రూ.8కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం, మాదన్నపేటలో రూ.10లక్షలతో మహిళా సంఘ భవన నిర్మాణం, రూ.10లక్షలతో మున్నూరుకాపు సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 20 వార్డులో రూ.65లక్షలు, 18వ వార్డులో రూ.58లక్షలు, మూడో వార్డు కమలాపురంలో 3 కోట్లతో సీసీ రోడ్లు, 27వ వార్డులో రూ.35లక్షలు అదేవిధంగా 25, 27వ వార్డులలో 49లక్షల పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పిసిసి సభ్యులు పెండెం రామానంద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మహిళా సమితి అధ్యక్షురాలు దోని కీర్తన, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఒర్సు తిరుపతితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## పోటిపడి దోచుకుంటున్న పార్టీలు



**నర్సంపేట, జనవరి 20, ప్రభాతవార్త**

నర్సంపేటలో బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల నాయకులు పోటీలు పడి దోచుకుంటున్నారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణాప్రతాప్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని పది సంవత్సరాలు బిఆర్ఎస్ నాయకులు దోచుకున్నారని రెండోసారి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సైతం రెండేండ్ల నుంచి దోచుకుంటున్నారని అన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ పాలకులు నర్సంపేట ప్రజలకు ఏం చేశారో చెప్పాలన్నారు. ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ అభివృద్ధిని గాలికి వదిలేస్తున్నారన్నారు. ఇప్పటికైనా విమర్శలు, ప్రతివిమర్శలు మానుకొని అభివృద్ధిపై శ్రద్ధ చూపాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నర్సింహరాములు, పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, నాయకులు గడ్డం అంజనేయులు, గట్ల రామ్‌చందర్‌రెడ్డి, కూనమల్ల పృథ్వీరాజ్, జూలూరి మనీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి కండక్టర్ మృతి... బంధువుల ఆందోళన

**నర్సంపేట, జనవరి 20, ప్రభాతవార్త**



నర్సంపేట డిపోలో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తూ మృతిచెందిన బొమ్మ రాజ్‌కుమార్ మృతిచెందడంతో మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు స్థానిక ఆర్టీసి డిపో ముందు ఆందోళన నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంలో భాగంగా ప్రయాణికురాలికి ఇవ్వాల్సిన జీరో టిక్కెట్‌ను డబ్బులు ఇచ్చిన ప్రయాణికుడికి ఇవ్వడంతో ఆయనను అధికారులు విధుల నుంచి తొలగించారు. దీంతో మనో వేదనకు గురైన రాజ్‌కుమార్ బ్రేయిన్ స్ట్రోక్‌తో మృతిచెందారు. ఆయన మృతికి అధికారుల వేధింపులే కారణం అంటూ ప్రభుత్వం సహాయం చేయాలని డిమాండ్ చేశారు.

## విధుల్లో చేరిన లైసెన్స్‌డు సర్వేయర్లు

**చెన్నారావుపేట, జనవరి 20, ప్రభాతవార్త**



నూతనంగా నియమించబడిన లైసెన్స్‌డు సర్వేయర్లు మంగళవారం విధుల్లో చేరారు. భూసమస్యల పరిష్కారం వంటివి వేగవంతం కావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇటీవలే లైసెన్స్‌డు సర్వేయర్ల నియామకం చేపట్టింది. వారందరికి శిక్షణ అందించింది. ఇందులో భాగంగా మండలానికి 14మంది లైసెన్స్ సర్వేయర్లు నియమితులయ్యారు. వారంతా రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దార్ అబీద్‌అలిని కలిసి జాయినింగ్ పత్రాలు అందించారు. అనంతరం వారికి తహసీల్దార్ పలు సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో లైసెన్స్ సర్వేయర్లు వినోద్, నరేష్, పవన్, సుమన్, రాజు, త్రివేద్, రాజ్‌కుమార్, వరుణ్, శ్వేత, శ్రీహర్ష, మమతలు ఉన్నారు.



## రైతులు వాణిజ్యపంటలను సాగుచేయాలి

**నర్మెట, జనవరి 20 ప్రభాతవార్త :**



రైతులు వాణిజ్య వంటలను సాగుచేయాలని ఐఇఎస్ అడిషనల్ అడ్వయిజర్ శ్రీకాంత్ అన్నారు. ధన ధాన్య పథకంలో భాగంగా నర్మెట మండలంలోని డ్రాగన్, ఫామ్ ఆయిల్ తోటలను మంగళవారం కేంద్ర బృందం పరిశీలించి రైతులతో మాట్లాడి సలహాలు సూచనలు చేశారు. సాధారణ పంటలకు తోడు వాణిజ్య పంటలు సాగుచేస్తే రైతులు అధిక లాభాలను పొందుతారన్నారు. రైతులకు అవగాహన కల్పించి సాగు పి.ఎం.డి.వై కింద జనగామ జిల్లా ఎంపిక కావడం రైతులకు మంచి అవకాశం అని, రైతులు ఉద్యానవన పంటల సాగు ముందుండాలన్నారు. గుంటూరు పల్లి రైతు విద్యావేత్త వేలంగిని రెడ్డి నాలుగు ఎకరాలలో సాగు చేస్తున్న రెండు ఎకరాలలో డ్రాగన్, తానుగుండ్ల ఫ్రాన్సిస్ రెడ్డి చల్ల మల్లయ్య ఆయిల్ ఫామ్ పంటలను పరిశీలించారు. ఆయన వెంట డైరెక్టర్ డైరెక్టర్ ఆఫ్ ఆయిల్ సీడ్స్ డిపార్ట్మెంట్ సీనియర్ టెక్నికల్ అధికారి ఎస్.శ్రీకాంత్, డిహెచ్ఎస్ఓ రవికాంత్, ఆయిల్ సెట్ ప్రత్యేక అధికారి ప్రవీణ్ రెడ్డి, హెచ్ ఓ సందీప్, సర్పంచులు శ్రీధర గౌడ్, బి రెడ్డి చిన్నపరెడ్డి, ఎఫ్ఓ లు ప్రభావతి, శావన్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాలలో మాక్‌పార్లమెంట్



**తరిగొప్పుల, జనవరి 20 ప్రభాతవార్త :**

తరిగొప్పుల ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఇన్‌చార్జి హెచ్ఎం పాలెపు విజయ ఆధ్వర్యంలో మంగళవారం మాక్ పార్లమెంట్ సమావేశాలు నిర్వహించారు. లోక్‌సభ సమావేశాల్లో దేశంలోని సమస్యలపై చర్చించడం, బిల్లులు ప్రవేశపెట్టడం, ఆమోదించడంతో పాటు ప్రశ్నోత్తరాల సమయంలో ప్రధానమంత్రి, మంత్రులు, ప్రతిపక్ష నాయకుల విమర్శలతో చర్చ వాడి వేడిగా జరిగింది. ప్రధానమంత్రి, స్పీకర్, మంత్రులు, ప్రతిపక్ష నాయకుల వేషధారణలో విద్యార్థులు ఆవుల కావేరి, సుంకరి అర్జున్, కర్ణకంటి సహస్ర, రంజిత్ కుమార్, ప్రణయ్ ఆకట్టుకున్నారు. అనంతరం విద్యార్థులకు స్పెల్ బీ, క్విజ్ పోటీ నిర్వహించారు.ఎంఈఓ నెల్లుట్ల జానకి మాట్లాడుతూ విద్యార్థులకు చట్టసభలపై అవగాహన, సమకాలీన సమస్యలు, ఆర్థిక నివేదిక లపై విద్యార్థులకు అవగతం కలుగుతుందని, విమర్శలు, ప్రతి విమర్శలతో మేధాశక్తి పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యూసుఫ్, జోసఫ్ బేబీ, పద్మ,అమర్‌నాథ్, కవితశ్రీ, సుమలత, రవి, సంధ్య, నరేందర్, పాల్గొన్నారు.

## ఉచిత పశువైద్యశిబిరం సద్వినియోగం చేసుకోవాలి

**నర్మెట, జనవరి 20 ప్రభాతవార్త :**

మచ్చుపహాడ్ గ్రామంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ లింగాల హైమ రమేష్ ప్రారంభించారు. శిబిరంలో 62పశువులకు స్థానిక డాక్టర్ కొర్ర జీతేందర్ నాయక్, డా. శశాంక్‌రెడ్డి గర్భకోశవ్యాధుల నిర్ధారణలు చేసి చికిత్సలు చేశారు. దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. డాక్టర్ జీతేందర్‌నాయక్ మాట్లాడుతూ పాడి రైతులు పశువులకు మినరల్ మిక్చర్ క్యాల్షియం విధిగా వాడాలని తద్వారా పశువులు సమయానికి ఎదకువచ్చి చూడి నిలిచేశాతం ఎక్కువగా ఉంటుందని అదేవిధంగా గ్రామాలలో గోపాలమిత్ర సేవలను వినియోగించుకోవాలని పాడి రైతులకు సూచించారు. శిబిరానికి పశుగణాభివృద్ధి సంస్థ సూపర్వైజర్ ఏ జైపాల్ రెడ్డి స్థానిక విజయ పాల కేంద్రం అధ్యక్షులు జెవివో కే.సుభద్ర, వెటర్నరీ అసిస్టెంట్ ఎం.శివ నాగరాజు, గోపాల మిత్రులు కే.నాగేష్, మహేష్, పాడి రైతులు పాల్గొని విజయవంతం చేశారు.

## జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి



**నర్మెట, జనవరి 20 ప్రభాతవార్త :**

మండల ఎంపీడీవో కావ్య శ్రీనివాస్‌ను మంగళవారం ప్రథమ్ ఫౌండేషన్ కోర్స్ జిల్లా కోఆర్డినేటర్ ఆలేటి కల్పలత మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా వారి ఫౌండేషన్ సేవల గురించి తెలియజేస్తూ మండలాల వారిగా జాబ్ మేళాలు నిర్వహించడానికి అనుమతి, సహకారం అందించాలని కోరినట్లు తెలిపారు. యువత కోసం చక్కని ఉచిత నైపుణ్య శిక్షణలు అందిస్తున్న ప్రథమ్ ఫౌండేషన్‌కు అభినందనలు తెలియజేసి తప్పకుండా సహాయ సహకారాలు ఇస్తామని, జాబ్ మేళా నిర్వహించడం కోసం ఏర్పాట్లు చేస్తామని తెలియజేశారన్నారు.

## రైతులు పశువర్ధక సేవలు వినియోగించుకోవాలి



**రఘునాథపల్లి, జనవరి 20 ప్రభాతవార్త :**

రఘునాథపల్లి మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు.శిబిరంను గ్రామ సర్పంచ్ పోకల శ్రీనివాస్, గ్రామ ఉపసర్పంచ్ చింత నరేష్ ప్రారంభించారు. శిబిరంలో 48పశువులు స్థానిక డాక్టర్ ఆసిఫా గర్భకోశ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. గోపాలమిత్ర సేవలు వినియోగించుకొని ఆడ దూడలు పుట్టే సెమెన్ రైతులు వినియోగించుకోవాలని ఆమె వివరించారు. శిబిరానికి జిల్లా సూపర్వైజర్ ఏళ్ల జయపాల్ రెడ్డి, ఎల్ఎస్ ఏ శ్రీనివాస్, గోపాల మిత్రులు చండీ కుమార్, పండుగ యాకన్న, పశుమిత్ర సరళ, మంగ, వార్డ్‌సభ్యులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందించిన సర్పంచ్ గోపగోని

**నర్మెట, జనవరి 20 ప్రభాతవార్త :**

నర్మెట మండలకేంద్రంలో అనారోగ్యం కారణంగా భైరోజు రేణుక మరణించిన విషయం తెలుసుకొని నర్మెట సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు గోపగోని శ్రీధర్‌గౌడ్ రేణుక పార్థివదేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పి రూ.5వేలు ఆర్థిక సహాయం అందచేశారు. కార్యక్రమంలో నర్మెట కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ప్రజాపురం శ్రీధర్, మండల ప్రధాన కార్యదర్శి కన్నెబోయిన రామకృష్ణ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుస అంజయ్య యాదవ్, యూత్ ఉపాధ్యక్షులు గొట్టె రాజశేఖర్, యూత్ గ్రామ కార్యదర్శి నక్కల రవీందర్ యాదవ్, కొన్నే చంద్రయ్య, మేకల పెద్దాపురం, భైరోజ్, కేదారి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.




# జిల్లాలో 13 గ్రామాల్లో రీసర్వే చేపట్టేందుకు ప్రభుత్వ నిర్ణయం

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుండి రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్ రీ సర్వేపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ భూ సర్వే చట్టం సెక్షన్ 5(1), 6(1) కింద గెజిట్ నోటిఫికేషన్లు జారీ చేసి, జిల్లాలో మొదట దశగా మొత్తం 13 గ్రామాలను రీ సర్వే చేయడానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. ఈ గ్రామాల్లో గ్రామ నక్షాలు (గ్రామ పటాలు) లేకపోవడం లేదా అస్పష్టంగా ఉండడం వల్ల రైతుల పొలాల హద్దులను ఖచ్చితంగా నిర్ణయించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, దీనివల్ల గట్టు (సరిహద్దు) వివాదాలు తరచుగా ఉత్పన్నమవుతున్నాయని కలెక్టర్ తెలిపారు. రీ సర్వే ద్వారా రైతులకు పలు ప్రయోజనాలు చేకూరనున్నాయని ఆయన వివరించారు. ఈ ప్రక్రియలో పొలాల గట్టు హద్దులు, రోడ్లు, చెరువులు, కాలువలు, గ్రామ కంఠం భూములు




తదితరాలను ఖచ్చితంగా గుర్తించి, శాస్త్రీయ పద్ధతిలో హద్దు రాళ్ల ఏర్పాటు చేయడం జరుగు తుందని తెలిపారు. అలాగే ప్రతి రైతు భూమికి సంబంధించిన .. అక్షాంశాలు (లాటిట్యూడ్), రేఖాంశాలు (లాంగిట్యూడ్).. తో కూడిన ఖచ్చితమైన భూ పటాలను అందజేయడం జరుగుతుందని చెప్పారు. దీని ద్వారా భూ వివాదాలు పూర్తిగా నివారించ బడతాయని, భూ లావాదేవీలు సులభతరం అవుతాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వెల్లడించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## రీసర్వే ప్రక్రియను ప్రజల భాగస్వామ్యంతో చేయాలి

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో




జిల్లాలో రీసర్వే కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో సమర్థవంతంగా అమలు చేయాలనే ఉద్దేశ్యంతో మంగళవారం టేకుమట్ల మండలం రామకృష్ణాపూర్ (వి) గ్రామం మరియు మొగుళ్లపల్లి మండలం ఆకినేపల్లి (వి) గ్రామంలో గ్రామసభలు నిర్వహించినట్లు భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. సంబంధిత గ్రామాల సర్పంచులు, ఆర్డీఓ, ఎంఆర్ఓతో పాటు రెవెన్యూ మరియు సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామసభల్లో రీసర్వే నిర్వహణ విధానం, దాని ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలపై విపులంగా వివరించారు. రీసర్వే ద్వారా పొలాల గట్టు హద్దులు ఖచ్చితంగా నిర్ణయించడం, గ్రామ నక్షాలు సిద్ధం చేయడం, భూ వివాదాలను నివారించడం వంటి అంశాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. అలాగే రైతులు తమ సందేహాలు, అభ్యంతరాలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చే అవకాశం కల్పించారు. ప్రభుత్వం చేపడుతున్న రీసర్వే కార్యక్రమానికి గ్రామ ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని, అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రక్రియను విజయవంతం చేయాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో సర్వే కండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలి

**సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కొండగొర్ల బాపు**

మహాముత్తారం, జనవరి 20, ప్రభాతవార్త

మహాముత్తారం మండల కేంద్రంలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి కొలువులు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కొండగొర్ల బాపు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహాముత్తారం గ్రామ ప్రజలందరూ తల్లి దీవెనలతో అష్టైశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఎల్లప్పుడూ వర్ధిల్లాలని తాను కోరుకున్నట్లు తెలిపారు. గ్రామంలో భక్తిభావం వెల్లివిరిసేలా ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాపుతో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాటి లచ్చయ్య గౌడ్, ఇతర ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల రాకతో కోలాహలంగా మారింది.



## ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

**గెజిటెడ్ ఉద్యోగుల సంఘం**

**జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి**

**ఐడిఓసిలో జిల్లా గెజిటెడ్**

**ఉద్యోగుల సంఘం సమావేశం నిర్వహణ**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడీఓసీ కార్యాలయంలోమంగళవారం జిల్లా గెజిటెడ్ ఉద్యోగుల సంఘం సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి [illegible] అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉద్యోగుల సమస్యలు, సంక్షేమ కార్యక్రమాలు, సంఘ కార్యకలాపాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో సంఘ కార్యదర్శి సునీల్, అసోసియేట్ అధ్యక్షులు మహమ్మద్ సంధాని, కార్యవర్గ సభ్యులు రాజేందర్, సంతోష్ కుమార్, ఇందిర, స్వాతి, మల్లేశ్వరి, సమ్మయ్య, శ్రీనివాస్, బాలు నాయక్, భరత్ ఆనంద్, శ్రీజ తదితరులు పాల్గొని తమ అభిప్రాయాలు వెల్లడించారు. ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు సంఘం నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. అలాగే రాబోయే రోజుల్లో చేపట్టనున్న కార్యక్రమాలు, ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై కూడా సమావేశంలో నిర్ణయాలు తీసుకున్నట్లు వారు తెలిపారు.

## యామాన్‌పల్లి 7వ వార్డుకు నిరాటంకంగా మంచినీటి సరఫరా

**కొత్త మోటారును ప్రారంభించిన సర్పంచ్ అట్టెం రమేష్**

**యామన్ పల్లిలో నీటి ఎద్దడికి చెక్**

మహాముత్తారం, జనవరి 20, ప్రభాతవార్త

మహాముత్తారం మండలం యామాన్‌పల్లి గ్రామ పంచాయతీలోని 7వ వార్డు పరిధిలో మంచినీటి సరఫరాకు ఉపయోగించే విద్యుత్ మోటార్, స్టార్టర్ చెడిపోవడంతో స్థానికంగా నీటి సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ విషయాన్ని గమనించిన గ్రామ సర్పంచ్, నూతనంగా ఎన్నికైన అట్టెం రమేష్ తక్షణమే స్పందించారు. వార్డు ప్రజల నీటి కష్టాలను దృష్టిలో ఉంచుకుని, ఆయన వెంటనే కొత్త విద్యుత్ మోటార్ కరెంటు స్టార్టర్‌ను కొనుగోలు చేయించి బిగించే ఏర్పాట్లు చేశారు. మరమ్మత్తు పనులను పర్యవేక్షి ంచి, నూతన పరికరాలను స్వయంగా ప్రారంభించారు. దీంతో 7వ వార్డుకు తిరిగి మంచినీటి సరఫరా పునరుద్ధరించబడింది. సకాలంలో స్పందించి నీటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్ అట్టెం రమేష్‌ను వార్డు ప్రజలు అభినందించారు. స్థానిక నాయకులు దుర్గం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలు ఇప్పిస్తానని మోసం వ్యక్తిపై కేసు నమోదు

మహాముత్తారం, జనవరి 20, ప్రభాతవార్త

ప్రభుత్వ పథకాల ద్వారా తక్కువ ధరకే వాహనాలు ఇప్పిస్తానని నమ్మించి, అమాయకుల వద్ద నుండి భారీగా నగదు వసూలు చేసి మోసానికి పాల్పడిన వ్యక్తిపై మహాముత్తారం పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై మహేందర్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మహాముత్తారం మండలం కొర్లకుంట గ్రామానికి చెందిన బొబ్బి వినోద్ కుమార్, మాదారం గ్రామానికి చెందిన పంతకాని సంజీవ్ అనే ఇద్దరు వ్యక్తులకు ములుగుపెల్లి గ్రామానికి చెందిన భూతం మధుకర్ పరిచయమయ్యాడు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మత్స్య శాఖలో అశోక్ లీలాండ్ ట్రాలీ వాహనం, ట్రాక్టరును అతి తక్కువ ధరకే ఇప్పిస్తానని వారిని నమ్మించాడు. అతని మాటలు నమ్మిన బాధితులు రెండు వాహనాల కోసం కలిపి మొత్తం రూ. 1,40,000 నగదును మధుకర్‌కు అందజేశారు. అయితే డబ్బులు తీసుకుని రెండేళ్లు గడుస్తున్నా.. వాహనాలు ఇప్పించకుండా, అడిగితే డబ్బులు తిరిగి ఇవ్వకుండా మధుకర్ బాధితులను తిప్పుకుంటూ వస్తున్నాడు. తాము మోసపోయామని గ్రహించిన బాధితుడు బొబ్బిలి వినోద్ కుమార్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు నిందితుడు భూతం మధుకర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## కాళేశ్వరంలో అక్రమ లాటరీ దందా గుట్టు రట్టు..!

**ఎస్ఎస్ఆర్ లాడ్జి యజమాని సంతోషం శ్రీనివాస్ రెడ్డి అరెస్ట్..**

కాటారం, జనవరి 20, ప్రభాతవార్త

అక్రమ మార్గాల్లో అడ్డగోలుగా డబ్బు సంపాదించాలనే దురాశతో ప్రజలను మోసగిస్తున్న ఒక లాడ్జి యజమాని ఉదంతం వెలుగులోకి వచ్చింది. కాళేశ్వరంలో శ్రీఎస్ఎస్ఆర్ లాడ్జిని నిర్వహిస్తున్న సంతోషం శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి, తన లాడ్జిని సాకుగా చూపి లాటరీ విధానం ద్వారా భారీగా నగదు వసూలు చేస్తూ పోలీసులకు చిక్కాడు. నిందితుడు శ్రీనివాస్ రెడ్డి తన ఆధీనంలోని ఎస్ఎస్ఆర్ లాడ్జిని అత్యధిక ధరకు విక్రయించి, తక్కువ సమయంలో ఎక్కువ లాభం పొందాలనే ఉద్దేశంతో ఒక అక్రమ లాటరీ పథకాన్ని రూపొందించాడు. ఈ లాటరీలో గెలుపొందిన వారికి లాడ్జి దక్కుతుందంటూ సామాన్య ప్రజలను నమ్మించి, పెద్ద ఎత్తున లాటరీ కూపన్లను విక్రయించాడు. అమాయక ప్రజల నుండి లక్షలాది రూపాయలను ఈ విధంగా అక్రమంగా సేకరించాడు. కాగా మంగళవారం కాటారం మండలం గుండ్రాత్ పల్లి గ్రామ శివారులోని ఉట్లపల్లి పోచమ్మ గుడి వద్ద ఈ అక్రమ లాటరీ డ్రా తీయనున్నట్లు పోలీసులకు నమ్మదగిన సమాచారం అందినట్లు తెలిపారు. దీనిపై తక్షణమే స్పందించిన పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని, అక్కడ లాటరీ నిర్వహించేందుకు సిద్ధమవుతున్న సంతోషం శ్రీనివాస్ రెడ్డిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు తెలిపారు. వెంటనేనిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు అతని వద్ద ఉన్న లాటరీ కూపన్లు, నగదును స్వాధీనం చేసుకున్నారు. ప్రజలను మోసగించి అక్రమంగా డబ్బు సంపాదించాలని చూసినందుకు గాను అతనిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు కాటారం ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. ఈ మోసపూరిత లాటరీలో ఇంకా ఎవరి ప్రమేయమైనా ఉందా అనే కోణంలో పోలీసులు విచారణను ముమ్మరం చేశారు. చట్టవిరుద్ధమైన ఇలాంటి లాటరీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరూ ఇలాంటి మోసాలకు గురికావద్దని పోలీసులు హెచ్చరించారు.

## సహాయ కార్యదర్శి పదవికి బత్తిని మహేష్ రాజీనామా

**నల్లబెల్లి, జనవరి 20, ప్రభాతవార్త**



నల్లబెల్లి గ్రామ అభివృద్ధి కమిటీ సహాయ కార్యదర్శి పదవికి మండల కేంద్రానికి చెందిన బత్తిని మహేష్ రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ గత సుమారు రెండున్నర సంవత్సరాలు పైబడి నల్లబెల్లి గ్రామ అభివృద్ధి కమిటీలో సహాయ కార్యదర్శిగా కొనసాగుతున్నానని ఇటీవల గ్రామంలో జరుగుతున్న పరిణామాల పట్ల తన పదవికి రాజీనామా చేసినట్లు ఆయన తెలిపారు. గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నాగేల్లి శ్రీనివాస్ తీసుకుంటున్న నిర్ణయాలు సరైన ఆలోచనలు లేకుండా ఒంటెద్దుపోకడలా ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కమిటీలో సహాయ కార్యదర్శిగా ఉన్నప్పటికీ తనను ఏ సమావేశానికి ముందస్తుగా సమాచారం ఇవ్వకుండా సమావేశాలు ఏర్పాటు చేసి ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. గ్రామాభివృద్ధి కమిటీ కాలపరిమితి పూర్తయినప్పటికీ కొత్త కమిటీని నియమించకపోవడం పట్ల ఆంతర్యం ఏమిటని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి కారణాల నేపథ్యంలో తాను తన పదవికి స్వచ్ఛందంగా తప్పుకుంటున్నట్లు అదేవిధంగా రాజీనామా చేస్తున్నట్లు బత్తిని మహేష్ పేర్కొన్నారు.

## బిజెపి నుండి బిఆర్ఎస్ లోచేరిక



**నల్లబెల్లి, జనవరి 20, ప్రభాతవార్త**

భారతీయ జనతా పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి మంగళవారం చేరికలు జరిగాయి. పార్టీ మారిన వ్యక్తులకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. మండల కేంద్రానికి చెందిన నాలుగో వార్డ్ నుండి బిజెపి బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేసిన కొండ్లె,శ్రావణ్ తోపాటు ఐదో వార్డ్ నుండి బిజెపి బలపరిచిన జక్కోజు సరోజన కృష్ణ లు మంగళవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కొండ్లె రాజేష్ ఉడుత సాయి వంశీలు పార్టీలో చేరడంతో వీరందరికీ మాజీ ఎమ్మెల్యే పెద్ది శుభాకాంక్షలు తెలియజేస్తూ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పెద్ది మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే కేవలం బిఆర్ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే సాధ్యమని భావించిన అన్ని పార్టీల కార్యకర్తలు నాయకులు భారత రాష్ట్ర సమితి పార్టీ వైపు చూస్తున్నారని ఆయన గుర్తు చేశారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకోవడం తన బాధ్యతని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుమ్మడి వేణు మాజీ సర్పంచ్ నానబోయిన.రాజారాం. మాజీ ఎంపీటీసీ వైనాల వీరస్వామి. నాగెల్లి.ప్రకాష్. మాజీ సొసైటీ డైరెక్టర్ సట్ల శ్రీనివాస్ గౌడ్. మేడిపల్లి రాజు గౌడ్ , కొత్తపల్లి రాంనరసయ్య,తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతరలో ప్లాస్టిక్‌ను వాడకండి

**నర్సంపేట, జనవరి 20, ప్రభాతవార్త**



ఏ.ఎస్.ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు ఎర్రబోయిన రాజశేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మాధవరెడ్డి ప్లాస్టిక్ వాడకండి మేడారంను రక్షించండి అనే వాల్ పోస్టర్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగే మేడారం జాతరలో ప్లాస్టిక్ వస్తువులను వాడకుండా, మీ ఆరోగ్యాన్ని రక్షించుకుంటూ గాలి,నీరు, భూమిని కలుషితం చేయకుండా పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత మేడారం జాతరకు వెళ్ళే ప్రతి భక్తుడిపై ఉందన్నారు. జాతరకు వెళ్ళే భక్తులు ప్లాస్టిక్ రహిత వస్తువులు స్టీల్ ప్లేట్స్,గ్లాస్, బాటిల్స్,మరియు మట్టి పాత్రలు, గుడ్డ సంచులు వాడుతూ పర్యావరణ పరిరక్షించాలని ఎమ్మెల్యే మాధవరెడ్డి పిలుపునిచ్చారు. సంస్థ నిర్వాహకుడు రాజశేఖర్ మాట్లాడుతూ మేడారం జాతరకు వెళ్ళే భక్తులు ఇంటి దగ్గర నుండి ప్లాస్టిక్ రహిత వస్తువులను తీసుకెళ్లి వాడుతూ,మేడారం అడవితల్లిని రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు బెజ్జంకి ప్రభాకర్, గండిగిరి సంస్థ సభ్యులు తంగెళ్ల రవికాంత్,రాముసేవక్, నాగుర్లపల్లె మాజీ సర్పంచ్ రాజహంస,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ డెవలప్మెంట్ అధ్యయన కమిటీ సభ్యుడిగా మల్లేష్



**నర్సంపేట, జనవరి 20, ప్రభాతవార్త**

తెలంగాణ జాగృతి నూతన రాజకీయ పార్టీ ఏర్పాటుకై జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో పలు విభాగాల్లో అధ్యయన కమిటీలను నియమించారు. రాష్ట్రంలోని సుమారు 50 విభాగాలకు చెందిన అధ్యయన కమిటీలు ప్రజల అభిప్రాయాలను స్వీకరించడంలో భాగంగా అందులోని భాగమైన క్రీడాభివృద్ధి,నైపుణ్య కమిటీలో సభ్యుడిగా జాగృతి యూత్ రాష్ట్ర కార్యదర్శిగా ఉన్నటువంటి తడిగొప్పుల మల్లేష్‌ని నియమించారు. ఈ కమిటీతోపాటు గతంలో బీసీ అధ్యయన కమిటీలో కూడా చోటు కల్పించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో విద్యార్థి నాయకుడిగా చురుగ్గా పాల్గొనడం ,కవితకు ప్రధాన అనుచరులలో ఒకరిగా నమ్మకమైన వ్యక్తిగా ఉన్నటువంటి మల్లేష్‌కి ఈ బాధ్యతను ఇవ్వడం జరిగిందని కవిత తెలిపారు. నాపైన నమ్మకంతో బాధ్యతలను ఇచ్చిన కవితకి మల్లేష్ కృతజ్ఞత,ధన్యవాదాలు తెలియజేశారు.

## ఆల్ ఫాస్టర్స్ ఫ్రీపు ఫెలోషిప్ నూతన కార్యవర్గం



**నర్సంపేట, జనవరి 20, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణంలో పాకాల రోడ్డు సెంటర్లో ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర సీయోను ప్రార్థన మందిరం ప్రాంగణంలో ఏపీపీఎఫ్ నర్సంపేట డివిజన్ పాస్టర్ల ఎన్నికలు రేవా ఆనంద్ దాస్ ఆధ్వర్యంలో నిర్వహించగా నర్సంపేట డివిజన్ నుండి అన్ని మండలాల ప్రార్థన మందిరాల పాస్టర్లు పాల్గొనగా గెలుపు అంగీకార సూచనగా చేతులు పైకి ఎత్తగా రెండు సంవత్సరాల కాలపరిమితిగా ఏన్నుకోవడం జరిగింది. ఇందు చైర్మన్ రేవా పిబి రూబెన్, యు శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు కొమురయ్య, విల్సన్, పి రవి, ఆర్ మత్తయి, వై మిల్టన్, డివిజన్ అధ్యక్షులు సిహెచ్ ఐజాక్, ఉపాధ్యక్షులు పి ఎలీషా, రాజు, సిహెచ్ వెంకటయ్య, కార్యదర్శిగా మట్ల బాబు, బిక్షపతి, ఫిలోమోన్, కోశాధికారిగా సాముయేలు, సిహెచ్ రవి, ముఖ్య సలహాదారులు సిహెచ్ జాకోబ్ పాల్‌లను ఎన్నుకోగా దైవ చిత్తముతో నిస్వార్థంగా పనిచేస్తామని అన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

**ఖానాపురం,జనవరి 20, ప్రభాతవార్త**



యువకులు విద్యతో పాటు క్రీడాల్లో కూడా రాణించాలని క్రీడలతోనే మానసిక ఉల్లాసం ఉంటుందని యువనేత దొంతి అవియుక్త్‌రెడ్డి అన్నారు. మండలంలోని అశోక్‌నగర్ గ్రామంలో రాజుపేట ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రధాన కార్యక్రమాన్ని సోమవారం అవియుక్త్‌రెడ్డి చేతుల మీదుగా అందించారు. ముత్తోజిపేట విజేతలకు మొదటి బహుమతిగా 50వేలు అవియుక్త్‌రెడ్డి అందివ్వగా నర్సంపేట విజేతలకు ద్వితీయ బహుమతిగా 20వేల రూపాయలను పడిదెల నవీన్ అందించారు. ఈ సందర్భంగా అవియుక్త్‌రెడ్డి మాట్లాడుతూ యువకులు ఆటపాటలతో పాటు చదువుల్లో కూడా రాణించాలని విద్యతోనే ఉన్నత శిఖరాలను అందుకోవచ్చని క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నియోకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులతో పాటు అశోక్‌నగర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

**ఖానాపురం, జనవరి 20, ప్రభాతవార్త**



మండలంలోని ధర్మరావుపేట గ్రామంలో సంరక్ష ఆసుపత్రి వరంగల్ వారి సహకారంతో సర్పంచ్ వెంకన్న ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో గ్రామస్తులకు ఉచితంగా పలు రకాల టెస్టులను నిర్వహించి ఉచితంగా మందులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో డా.కలింతో పాటు వైద్య బృందం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా తక్కళ్లపల్లి

**నర్సంపేట, జనవరి 20, ప్రభాతవార్త**



నర్సంపేట బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ గా ఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపిపి తక్కళ్లపల్లి రవిందర్ రావు నియమిస్తు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ నియమిస్తు ఉత్తర్వులు జారీచేశారు. ఈ మేరకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మంగళవారం రవిందర్ రావుకు నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా నియమించిన ఉత్తర్వుల కాపీని అందజేశారు. ఈ సందర్భంగా రవిందర్ రావు మాట్లాడుతూ నాపై నమ్మకంతో నర్సంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్‌గా కేటీఆర్ ఆదేశాల మేరకు నియమించిన మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత పెద్ది సుదర్శన్ రెడ్డికి,నర్సంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు, నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## గీత కార్మికునికి తీవ్ర గాయాలు

**దుగ్గొండి, జనవరి 20, ప్రభాతవార్త**



ప్రమాదవశాత్తు గీత కార్మికుడు తాటి చెట్టు ఎక్కి పై నుండి పడి తీవ్ర గాయాలపాలైన సంఘటన తిమ్మంపేట గ్రామంలో మంగళవారం జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం కూనూరి అశోక్ అనే గీతాకార్మికుడు రోజు వారిగా ఊరు చివరగా తాటి వనంకు వెళ్లి తాటి చెట్టు ఎక్కి గెలగీస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలు జారి క్రింద పడ్డాడన్నారు. చుట్టు పక్కల వారు గమణించి వచ్చే సరికి క్రింద పడ్డాడన్నారు. కాళ్లకు చేతులకు మొకానికి తీవ్ర గాయాలయ్యాయన్నారు. వెంటనే చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరళించారన్నారు. గీత కార్మికున్ని ప్రభుత్వం ఆదుకొని ఎక్స్ గ్రేషియా చెల్లించాలని గౌడ సంఘం అధ్యక్షుడు నాగెల్లి భాస్కర్, మాజీ సర్పంచ్ మోడెం విద్యాసాగర్, కుల పెద్దమనిషి తడకు సందీప్, ఉపాధ్యక్షుడు నల్లగొండ రమేష్, కార్యదర్శి తడుక మొగిళి, కోశాధికారి తోటకూరి కుమారస్వామి, నాంపెల్లి సాంబశివుడు తదితరులు కోరారు.

## పెండెం రామానంద్ చేసిన వాఖ్యలు సరికాదు



**దుగ్గొండి, జనవరి 20, ప్రభాతవార్త**

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ చేసిన వాఖ్యలు సరికాదని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, నర్సంపేట మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ పొన్నం మొగిళి అన్నారు. మండలంలోని గిర్నిబావిలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన విలేకరులసమావేశంలో మాట్లాడుతూ నర్సంపేట మున్సిపాలిటీలో జరుగుతున్నటు వంట దోపిడిని, మట్టి దందాను ప్రభుత్వ భూముల ఆక్రమణకు సంబంధించిన విషయాన్ని ఆదారాలతో ప్రజల పక్షాన పత్రికా ముఖంగా ప్రశ్నించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే మాధవరెడ్డి గత రెండు సంవత్సరాలుగా ప్రతిపక్ష నాయకుడి ప్రశ్నలకు సమాదానం చెప్పకుండా తప్పించుకు తిరుగుతున్నాడన్నారు. ప్రజల ఓట్లతో గెలిచిన దొంతి మాధవరెడ్డి ప్రజల యొక్క ఆస్తులను, ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత మీకు లేదా అధికారులు చట్టానికి లోబడి పనిచేయాల్సిన బాధ్యత అధికారులకు లేదా అన్నారు. స్థాయిలేని నాయకులు మాట్లాడటం సరికాదన్నారు. నర్సంపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. తక్షణమే పెద్ది సుదర్శన్‌రెడ్డికి క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, సర్పంచ్‌లు పెండాల రాజు, కామిశెట్టి ప్రశాంత్, బొమ్మగాని వెంకటేశ్వర్లు, భాస్కర్, నాయకులు పల్లాటి కేశవరెడ్డి, మొగ్గం మహేందర్, జైపాల్‌రెడ్డి, కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, పల్లాటి జైపాల్‌రెడ్డి, గుండెకారి రంగారావు, మోహన్‌రెడ్డి, గెండెకారి రవికుమార్, సంజీవ రెడ్డి, తుమ్మలపల్లి మహేందర్, ఓరుగంటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మార్కెట్ చైర్మన్

**నెక్కొండ, జనవరి 20, ప్రభాతవార్త**

నాగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు జమ్ముల వీరస్వామి తండ్రి బిక్షం అనారోగ్యంతో మృతిచెందగా దశదినకర్మకి హాజరైజ బిక్షం చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరిష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లావుడ్య తిరుమల్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, నాగారం గ్రామ సర్పంచ్ నాంపల్లి విజయ శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పల లక్ష్మణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమ్ముల సోమయ్య, ఉప సర్పంచ్ రాజు సానుభూతి తెలియజేశారు.

# భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శనం కల్పించాలి

మేడారం పూజారులు, యువతకు జిల్లా ఎస్పీ సూచన.





**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** మేడారం మహా జాతర-2026కు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సురక్షితంగా, సౌకర్య వంతంగా అమ్మవార్ల దర్శనం కల్పించాల్సిన బాధ్యత పోలీసులతో పాటు మేడారం పూజారులు, అభ్యుదయ యువతపై ఉందని ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ ఐపీఎస్ తెలిపారు. మేడారంలో అమ్మవార్ల పూజారులు, అభ్యుదయ యువతతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. దేశం నలుమూలల నుంచి లక్షలాది భక్తులు మేడారం మహా జాతరకు తరలివస్తారని, మండమెలిగే పండుగ మొదలుకొని జాతర ముగిసే వరకు నిరంతరం భక్తుల రక్షణ, సౌకర్యాల కల్పనలో పోలీస్ యంత్రాంగం నిమగ్నమై ఉంటుందని చెప్పారు. ఈ క్రమంలో పోలీసులకు పూజారులు, యువత తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. మేడారం వచ్చే భక్తులకు మంచి అనుభవాలు కలిగేలా అందరూ సమన్వ యంతో పనిచేయాలని సూచించారు. జాతర నిర్వహణలో పూజారులు, యువత ఎదుర్కొనే సమస్యలపై కూడా చర్చించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు డీఎస్పీ రవీందర్, పసర సీఐ దయాకర్, ఎస్బీఐ ఇన్స్పెక్టర్ శంకర్, మేడారం ఎస్హెచ్వో కమలాకర్‌తో పాటు మేడారం పూజారులు, అభ్యుదయ యువత పాల్గొన్నారు.

# ములుగు వార్త

## లక్నవరం చెరువులోకి గోదావరి జలాలు

35 కోట్లు మంజూరు చేసిన మంత్రి సీతక్క.

పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు.

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** దేవాదుల నీటిని రామప్ప ద్వారా,



లక్నవరం సరస్సుకు 35 కోట్ల నిధులను తీసుక రావడానికి అనుమతికి సహకరించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు మంత్రులకు పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం మండల కేంద్రంలో ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకట కృష్ణ ఆధ్వర్యంలో, మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో, ముఖ్యమంత్రి కి మరియు మంత్రులకు పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటకృష్ణ మాట్లాడుతూ, దేవాదుల నీటిని రామప్ప ద్వారా లక్నవరం సరస్సుకు నీటిని మళ్లింపునకు 35 కోట్ల నిధులను మంజూరు చేసిన విషయంలో సహకరించిన ముఖ్యమంత్రి కి, మరియు మంత్రులకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మరియు 35 కోట్ల నిధులను మంజూరు చేసినందుకు ములుగు నియోజకవర్గంలోని ప్రజలు కూడా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గణపాక సుధాకర్ కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారాం నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మద్దాల నాగమణి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి, సూదిరెడ్డి జయలక్ష్మి, వసంత, కట్ల జనార్ధన్ రెడ్డి, పాశం మాధవరెడ్డి, గ్రామ నాయకులు, నాయకురాలు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డ్ మెంబర్లు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ప్రజాబాట.....

భూపాలపల్లి రూరల్, జనవరి 20, ప్రభాతవార్త:




భూపాలపల్లి మండలంలోని కొంపల్లి గ్రామంలో ప్రజాబాట కార్య క్రమంలో ఎల్టి లైన్ క్రింద తగిలే చెట్టుకొమ్మలు కొట్టివేయడం జరిగింది మరియు లూస్ లైన్ ఉంటే సరిచేయటం జరిగింది. ఎల్టి లైన్ లో మిడిల్ పోల్స్ కొరకు ఎస్టిమేషన్ పంపించి మిడిల్ పోల్స్ వేస్తాము అని చెప్పారు, విద్యుత్ షాక్ కు గురికాకుండా ఉండడానికి కనీస జాగ్రత్తలు తీసుకోవాలని రైతులు వ్యవసాయ బావుల వద్ద ఉన్న ట్రాన్స్ఫర్మర్స్ ఫ్యూస్ బూర్న్ అయినపుడు ఫ్యూజ్లను వెంటనే వేయవద్దని వెంటనే విద్యుత్ సిబ్బందికి తెలియపర్చాలి. తెగివున్న లైన్ను తాకకూడదు వెంటనే విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించాలని అన్నారు. రైతులు జాయింట్ ఉన్న సర్వీస్ వైర్స్‌ను వెంటనే మార్చాలని అన్నారు. విద్యుత్ వినియోగదారుల్లు ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని అన్నారు. సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1912 కి సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి గ్రామ సర్పంచ్ సడల శ్రీకాంత్ గారు, విద్యుత్ శాఖ భూపాలపల్లి రూరల్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్, సిబ్బంది , సీనియర్ లైన్ మెన్లు మల్లేశం, ఎండి .బాబా సాదిక్ హైదర్, జూనియర్ లైన్మెన్ లు సాగర్ , గణేష్ , రైతులు తదితరులు పాల్గొన్నారు...

## జిల్లా ఆస్పత్రికి నూతన ల్యాబ్ టెక్నీషియన్లు.. ..

పేద ప్రజలకు మరింత దగ్గర కానున్న వైద్య సేవలు..

**భూపాలపల్లి రూరల్, జనవరి 20, ప్రభాతవార్త:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆసుపత్రిలో వైద్య సేవలు మరింత విస్తృతం కానున్నాయి. కొత్తగా 24 మంది ల్యాబ్ టెక్నీషియన్లను కేటాయించారు. నూతనంగా ఎంపికైన వీరు మంగళవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ కు నివేదించారు. అనంతరం బొకేలు అందించి శాలువాలతో సన్మానించారు... ఈ సందర్భంగా ల్యాబ్ టెక్నీషియన్లకు పలు సూచనలు చేశారు...వీరి రాకతో ల్యాబ్ సేవలు మరింత వేగంగా అందుతాయని సూపరింటెండెంట్ హర్షం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో సిబ్బంది కొరత తీరడమే కాకుండా, పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు సకాలంలో అందుబాటులోకి రానున్నాయి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ వెంకట్ రత్నం, ఆర్ ఎం ఓ లు, అడిషనల్ డైరెక్టర్ తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు..



# ఘోర రోడ్డు ప్రమాదం..

ఇద్దరు యువకులు దుర్మరణం..

ఒకరి పరిస్థితి విషమం



**మల్హర్ రావు, జనవరి 20, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలంలో మంగళవారం చోటుచేసుకున్న ఒక భీకర రోడ్డు ప్రమాదం రెండు కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. మండలంలోని రుద్రారం గ్రామపంచాయతీ పరిధిలో గల చిగురుపల్లి గ్రామ సమీపంలో ఒకే మోటారు వాహనంపై ముగ్గురు యువకులు అతివేగంతో వచ్చి మూల మలుపు వద్దనున్న చెట్టును ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందగా, మరో యువకుడు మృత్యువుతో పోరాడుతున్నాడు. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానికులు, పోలీసుల సమాచారం ప్రకారం.. మంగళవారం మధ్యాహ్నం చిగురుపల్లి వద్ద వేగంగా వెళ్తున్న బైక్ ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాద ధాటికి బైక్ పై ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులు తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతులలో ఒకరిని మల్హర్ రావు మండలంలోని కిషన్ రావు పల్లి గ్రామానికి చెందిన ఉష్క మల్ల రాజు (28)గా గుర్తించారు. మృతి చెందిన రెండో యువకుడిని మహా ముత్తారం మండలం పోలారం గ్రామానికి చెందిన వంశీ గా గుర్తించారు. ప్రమాద సమయంలో వీరితో పాటు ఉన్న మరో యువకుడు బోర్ల గూడెం గ్రామానికి చెందిన వాంకుడోత్ వినోద్ శరీర భాగాలు ఛిద్రమై తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న కొయ్యూరు పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. 108 వాహనం ద్వారా క్షతగాత్రుడిని అత్యవసర చికిత్స నిమిత్తం భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మృతి చెందిన రాజు వయస్సు కేవలం 28 ఏళ్ల కావడం, మరణించిన మరో యువకుడు కూడా చిన్న వయస్సు వాడే కావడంతో కిషన్ రావు పల్లి మరియు పోలారం గ్రామాలలో విషాద ఛాయలు అలుముకున్నాయి. చేతికి వచ్చిన కొడుకులు కళ్లముందే విగతజీవులుగా పడి ఉండటంతో ఆ కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. కొయ్యూరు పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అతివేగమే ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా భావిస్తున్నారు.

## కుళ్లిపోయిన స్థితిలో వృద్ధుడి మృతదేహం లభ్యం

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :



ఒక వృద్ధుడి కుళ్ళిపోయిన మృతదేహం లభ్యమైన సంఘటన మండలం లోని రామంజపూర్ గ్రామంలో జరిగింది. ఎస్ఐ చల్ల రాజు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 14 నుండి తన తండ్రిగారైన భీమనేని ఓదేలు (75) కనిపించుటలేదని అతని పెద్ద కుమారుడు భీమనేని లాల్ బహుదూర్ ఈనెల 18న ఫిర్యాదు చేశాడని ఎస్సై తెలిపారు. ఇట్టి విషయమై ఓదెలు కోసం బంధువుల ఇళ్లలో మరియు పరిసర ప్రాంతాలలో వెతుకు తున్నామని కానీ మంగళవారం ఉదయం తన ఇంటి ముందున్న పశువుల కొట్టంలో కుళ్ళిపోయిన స్థితిలో మృతదేహం లభించిందని కుమారుడు లాల్ బహుదూర్ ఫిర్యాదు చేశాడని ఎస్ఐ పేర్కొన్నారు. మృతదేహం పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించే అవకాశం లేకపోవడంతో ములుగు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నుండి డాక్టర్లను పిలిపించి సంఘటన జరిగిన స్థలంలోని పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చల్ల రాజు పేర్కొన్నారు. కాగా మృతునికి నలుగురు కుమారులు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన బీజేపీ నాయకులు

**పరకాల జనవరి 20 (ప్రభాత వార్త**



)పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు కు చెందిన ఎరుకొండ సరోజన మృతి చెందారు. విషయం తెలుసుకున్న 12వ వార్డు బీజేపీ నాయకులు ఆకుల శ్రీధర్, బండి రవి నాయకులతో కలిసి మృతురాలి ఇంటికి వెళ్లారు. సరోజన భౌతికకాయం వద్ద పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మిరుదొడ్డి నరేష్, మెంతుల సురేష్, పచ్చిక శాంతన్ రెడ్డి, గాజుల రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ సేవాభావమును కలిగి ఉండాలి

**హసన్ పర్తి, జనవరి 20, ప్రభాతవార్త**

.ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ఒకచోట కలుసుకొని ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకొని వాకర్స్ అసోసియేషన్ లుగా ఏర్పడిన సభ్యులు సామాజిక సేవలో పాల్గొనే సేవ భావమును కలిగి ఉండాలని కిడ్స్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బొక్క కుమార్ తెలిపాడు.మంగళవారం కిట్స్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బొక్క కుమార్ ఆధ్వర్యంలో ఇంటర్ నేషనల్ వాకర్స్ వ్యవస్థాపకులు శ్రీ ఆల్వార్ దాస్ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం స్థానిక సోమశేఖర్ హాస్పిటల్ లో సిబ్బందికి , రోగులకు పండ్ల పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ గవర్నర్ నాగమళ్ళ సుదీర్, డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ పుల్లా దుర్గారామ్, ప్రధాన కార్యదర్శి చకిలం చంద్రశేఖర్, ముఖ్య సలహాదారులు బోడ యుగేందర్, సిహెచ్ సత్యనారాయణ, ఏ. రమేష్, చంద్రకర్ రెడ్డి, దుబాల భాస్కర్, వీసం అనిల్ రెడ్డి, రాకేష్, రాజిరెడ్డి, పావుశెట్టి వెంకటేశం, వెల్ది రమణాచారీ తదితర వాకర్స్ పాల్గొన్నారు.

## అధికార పార్టీ ఒత్తిడితో సర్పంచ్ ఎన్నిక ఫలితం మార్పు

**ఆత్మకూర్ ప్రభాత వార్త జనవరి 20**

మండలంలోని పెద్దాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో అధికార పార్టీ జోక్యంతో ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచారని బి పార్టీ బలపరిచిన అభ్యర్థి వేల్పుల సురేష్ ఆరోపణలు చేశారు. ఎన్నికల్లో తాను మూడు ఓట్ల మెజార్టీతో గెలిచినట్లు తొలుత ప్రకటించిన ఎన్నికల అధికారులు, కొద్దిసేపటికే మాట మార్చి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి ఎలుకటి రవిని గెలిచినట్లు ప్రకటించారని విమర్శించారు.మంగళవారం ఆత్మకూరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సురేష్ మాట్లాడుతూ, అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల ఒత్తిడితో ఎన్నికల అధికారులు పూర్తిగా పక్షపాతంగా వ్యవహరించారని ఆరోపించారు. చెల్లని ఓట్లను తిరిగి పరిగణలోకి తీసుకుని ఏకపక్షంగా ఫలితాన్ని మార్చడం ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడేనని అన్నారు.

## హన్మకొండ బస్టాండ్ ను ఆధునీకరించాలి

**కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి**



**జనవరి 20, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:హన్మకొండ బస్టాండ్ ఆధునీకరించాలని కోరుతూ.. రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు హన్మకొండ డీసీసీ అధ్యక్షుడు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హైదరాబాద్ లో కలిసి వినతిపత్రం అందజేశారు. పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సూచన మేరకు వినతిపత్రం అందజేసి హన్మకొండ బస్టాండ్ ఆధునీకరణకు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ త్వరలోనే ఆధునికరిస్తామని హామీ ఇచ్చారు

## వాస్తవ వార్తలతో ముందుకెళుతున్న వార్త దినపత్రిక

**ఆత్మకూరు ప్రభాత / జనవరి 20**



:సమాజంలో ప్రజలకు నిజమైన సమాచారం చేరవేయడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ అన్నారు. వాస్తవ వార్తలతో ముందుకు సాగినప్పుడే ప్రజల విశ్వాసం నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు.మంగళవారం ఆత్మకూరులో స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వార్తా క్యాలెండర్‌ను సీఐ సంతోష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అసత్య ప్రచారాలు, నిర్ధారణ లేని వార్తలు సమాజంలో అపోహలు, అనవసర ఉద్రిక్తతలకు దారితీస్తాయని హెచ్చరించారు. వార్తల ప్రచురణలో బాధ్యత, నైతిక విలువలు తప్పనిసరిగా పాటించాల్సి న అవసరం ఉందన్నారు.మీడియా ప్రతినిధులు ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు, చట్టపరమైన అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్ శాఖ ప్రజల భద్రత, శాంతి పరిరక్షణకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని సీఐ తెలిపారు.

## పరీక్షల ఒత్తిడి పై విద్యార్థులకు అవగాహన డాక్టర్ ప్రహసిత్

**భీమదేవరపల్లి: జనవరి 20 (ప్రభాత వార్త)**



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వంగర పీవీ రంగారావు గురుకుల పాఠశాలను డాక్టర్ ప్రహసిద్ సందర్శించారు . విద్యార్థులకు పరీక్షల ఒత్తిడి నిర్వహణ , మార్గదర్శకత్వంపై కౌన్సెలింగ్ నిర్వహించారు.పరీక్షల సమయంలో ఎంతసేపు నిద్రపోవాలి, ఎలాంటి ఆహారం తీసుకోవాలి,చదివిన విషయాలు గుర్తుంచుకునేందుకు ఉపయోగపడే చిట్కాలు పరీక్షలో ప్రశాంతంగా మంచి ప్రదర్శన ఎలా చేయాలనే అంశాలపై అవగాహన కల్పించారు.ఒత్తిడి తగ్గించుకునేందుకు శ్వాస వ్యాయామాలు చేయించారు. మంచి మార్కులు సాధించాలంటే శారీరక ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం రెండూ సమానంగా ముఖ్యమని విద్యార్థులకు సూచించారు.అలాగే టెలీ మానస్ 14416 మానసిక ఆరోగ్య సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన వన నర్సరీ పనులు ప్రారంభం

**మోతె, జనవరి 21 ప్రభాత వార్త..**



మోతె మండలంలోని మామిళ్లగూడెం గ్రామంలో సర్పంచ్ కొరివి నాగమణి ఆధ్వర్యంలో నూతన వన నర్సరీ పనులు ప్రారంభించారు. గ్రామంలో పచ్చదనం పెంపొందించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆమె తెలిపారు.పంచాయతీ కార్యదర్శి దేవేందర్, అమృత రెడ్డి, ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

## యూత్ ఐడియాథాన్ లో డి.పి.ఎస్ వరంగల్ విద్యార్థుల ప్రతిభ

**జనవరి 20, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**




:పెండ్యాల లోని డి.పి.ఎస్ వరంగల్ సి.బి.ఎస్.ఈ పాఠశాల విద్యార్థులు, ఆదివారం ఐ.ఐ.టి ఢిల్లీలో, థింక్ స్టార్టప్ మరియు సి.బి.ఎస్.ఈ. లు సంయుక్తంగా నిర్వహించిన ప్రతిష్టాత్మక యూత్ ఐడియాథాన్ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించి, పాఠశాలకు గర్వకారణంగా నిలిచారని పాఠశాల చైర్మన్ రవి కిరణ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేసారు.ఈ కార్యక్రమంలో డి.పి.ఎస్ వరంగల్ విద్యార్థులు మేధా పెండ్యాల మరియు జోయా తహ్మీనా లు పాల్గొన్నారు. అధ్యాపకుడు కాసిపేట మనోజ్ రాజ్ సమర్థవంతమైన మార్గదర్శకత్వంలో విద్యార్థులు, రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని 'ఫామ్ లింక్' అనే యాప్‌ను అభివృద్ధి చేశారు. కృత్రిమ మేధస్సు ( ఏఐ) ఆధారిత ఈయాప్ ద్వారా రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను సులభంగా మార్కెటింగ్ చేసుకునే అవకాశం లభిస్తుంది. రైతులు నేరుగా మార్కెట్లతో అనుసంధానం కావడం, సరైన ధరలు పొందడం వంటి అంశాల్లో ఈయాప్ కీలక పాత్ర పోషింస్తుందని విద్యార్థులు వివరించారు. విద్యార్థులు తమ వినూత్న ఆలోచనతో న్యాయనిర్ణేతలను ఆకట్టుకున్నారు. ఈ ఆలోచన దేశంలోని ప్రముఖ వ్యాపారవేత్తలు మరియు నిపుణుల నుంచి విశేష ప్రశంసలు అందుకుంది. ఆధునిక సాంకేతికతను వ్యవసాయ రంగ అభివృద్ధికి వినియోగించే దిశగా ఈ ప్రాజెక్ట్ ఆదర్శంగా నిలిచిందని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీ వి. రవి కిరణ్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా.. ఇన్నారెడ్డి, మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులోనూ సమాజానికి ఉపయోగపడే మరిన్ని వినూత్న ఆలోచనలతో ముందుకు రావాలని ఆకాంక్షి ంచారు.

## వార్త పత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన సర్పంచ్ మాచర్ల జ్యోతి

**ధర్మసాగర్ జనవరి 20 ( ప్రభాతవార్త )**




:హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో వార్త పత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ధర్మసాగర్ సర్పంచ్ మాచర్ల జ్యోతి మంగళవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాచర్ల జ్యోతి మాట్లాడుతూ, ప్రజలకు నిత్యం సమాజ హితాన్ని చాటే వార్తలను అందిస్తూ వార్త పత్రిక ప్రజల విశ్వాసాన్ని పొందిందని అన్నారు. జర్నలిజం ప్రజాస్వామ్యంలో కీలక పాత్ర పోషిస్తోందని, గ్రామీణ సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో మీడియా పాత్ర అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ గ్రామపంచాయతీ సిబ్బంది మహేందర్ రెడ్డి వార్త పత్రిక ప్రతినిది ,గ్రామ పెద్దలు మాచర్ల ఏలియా కొలిపాక రమేష్ ధర్మసాగర్ వార్త పత్రిక ప్రతినిధి పోలుమారి ప్రఫుల్లకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నెస్పీ క్వార్టర్ సబ్ రిజిస్టర్ కార్యాలయానికి కేటాయించిన కలెక్టర్

**మిర్యాలగూడ, జనవరి 20 ప్రభాతవార్త**

పట్టణం లోని ఎన్నెస్పీ క్వార్టర్ ని సబ్ రిజిస్టర్ కార్యాలయానికి కేటాయిస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇవ్వగా... ఎన్నెస్పీ ఆస్తులపై కలెక్టర్ కి అధికారం లేదంటూ ఎన్నెస్పీ డీ ఈ క్వార్టర్ లోకి రాకుండా అడ్డు కోగా రెవెన్యూ ఎన్నెస్పీ ఉద్యోగుల మధ్య వాగ్వివాదం జరిగింది. వివరాలు పరిశీలిస్తే... అద్దె భవనాల్లో వున్న ప్రభుత్వ కార్యాలయాలను ప్రభుత్వ ఆధీనంలో ఖాళీగాఉన్న భవనాల్లోకి మార్చాలన్న ప్రభుత్వ నిర్ణయం మేరకు వాక్ఫ్ బోర్డు భవనం లో అద్దెకు నిర్వహిస్తున్న సబ్ రిజిస్టర్ కార్యాలయంను, ఖాళీగా ఉన్న ఎన్నెస్పీ డీ ఈ నివాస క్వార్టర్ ని అందుకు కేటాయిస్తూ ఈ నెల 12న జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు

# బకాయిల సాధనకై నేడు చలో బస్ భవన్ కార్యక్రమం విజయవంతం చేయండి

**ఆర్టీసీ విశ్రాంతి ఉద్యోగుల సారధ్య కమిటీ పిలుపు**

**జనవరి 20, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

నేడు 21 న మధ్యాహ్నం 12 గంటలకు హైదరాబాద్ లో బస్ భవన్ వద్ద జరుగు శాంతియుత నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విశ్రాంత ఉద్యోగుల సారధి కమిటీ నాయకులు పట్టాభి లక్ష్మయ్య, ఎం ఎస్ రావు, మనోహర్, శివాజీ, సోమయ్య, అశోక్ రావు, విశ్వనాథం, పి రవీందర్, గుర్తురు వెంకన్న లు పిలుపునిచ్చారు. ముఖ్యంగా 2017 నుండి రిటైర్ అయిన విశ్రాంత ఉద్యోగులకు రావలసిన బకాయిల గూర్చి సారధ్య కమిటీ ఆధ్వర్యంలో గత ఆరు నెలల నుండి నాలుగు సార్లు ఎండి ని, ఈడి, ఎఫ్ ఏ. సిపిఎం లను బస్సు భవన్ లో కలిసి విజ్ఞాపన పత్రాలు ఇవ్వడం జరిగింది. అందుకు కేవలం 18 నెలల లీవ్ ఎన్కాష్మెంట్ మాత్రమే చెల్లించారు. అసలు రావాల్సిన 2017 ఏరియర్స్, గ్రాజిటీ మరియు లీవ్ ఎన్కాష్మెంట్ డిఫరెన్సులు, 2025 డిసెంబర్ వరకు రావాల్సిన లీవ్ ఎన్కాష్మెంట్ డబ్బులు, ఈ మధ్యకాలంలో రిటైర్ అయిన ఉద్యోగులకు రావలసిన గ్రాజిటీ ఇతర సెటిల్మెంట్లు అసలు చెల్లించ లేదు. రిజెక్ట్ అయిన పిఎఫ్ అప్లికేషన్లు సరి చేయడం లేదు, డీడీలు కట్టిన వారందరికీ పెన్షన్ సాంక్షన్ కావడం లేదు, 2013, 2017 పేస్కేలు వివరాలు పిఎఫ్ కమిషనర్ కు పంపక పోవడంతో అందరికీ తగ్గిన పెన్షన్ వస్తుంది, ఇలాంటి సమస్యలతో రిటైర్ అయిన ఉద్యోగులందరూ ఇబ్బందుల్లో ఉన్నారు అని వారన్నారు. రోజురోజుకు రిటైర్మెంట్ అయ్యే ఉద్యోగుల సంఖ్య పెరిగి బకాయిలు పేరుకుపోతుండడం ఒకవైపు కాగా, అనారోగ్య కారణాలవల్ల చనిపోయే వారి సంఖ్య పెరుగుతుంది. నూతన



సంవత్సర సందర్భంగా (2.1.2026) సారధ్య కమిటీ హైదరాబాదులో సమావేశమై ఎండి ని, ఈడి ని, ఎఫ్ ఏ మేడం ని కలవడం జరిగింది. సిసిఎస్ కార్యదర్శులను బస్ భవన్ లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ రిటైర్మెంట్ ఉద్యోగుల ఆర్థిక ఇబ్బందులు తెలియజేయడం జరిగింది. కానీ ఎవరి వద్ద నుండి నేటి వరకు కూడా సానుకూలమైన సమాధానం రాలేదు. రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిల గూర్చి చెప్తే విన్నారు, వత్తిడి లేకుండా మన బకాయిలు వచ్చే అవకాశం లేనందున తప్పనిసరి పరిస్థితుల్లో ఉద్యమ కార్యాచరణ తీసుకోవడం జరిగింది. కాబట్టి బకాయిలు రావలసిన ప్రతి ఒక్కరూ నా బకాయి డబ్బుల కొరకు నేను అనే నినాదంతో జనవరి 21 రోజున బస్ భవన్ వద్దకు పెద్ద ఎత్తున తరలి రావాలి అని వారు పిలుపునిచ్చారు. పై కార్యక్రమానికి శ్రామిక్ నుండి ఈడి గార్ల వరకు పెద్దలందరూ వరంగల్ రీజియన్ నుండి పెద్ద ఎత్తున రావాలని బస్సు భవన్ వద్ద జరుగు నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## రైతు సమస్యలనుపరిష్కరించాలి

**జనవరి 20, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:ది 20 01 2026 న ఆల్ ఇండియా కిసాన్ ఫెడరేషన్( ఏఐ కెఎఫ్) తెలంగాణ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఏఐ కెఫ్ హనుమకొండజిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం లో సూపర్డెంట్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐకేఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి మాట్లాడుతూ రైతులకు సరిపడా యూరియా అందించాలని ఆన్లైన్ బుకింగ్ యాప్ రద్దు చేయాలని జిల్లాలో క్షేత్రస్థాయిలో భూసార పరీక్షలు నిర్వహించాలని రైతులకు తగిన సూచనలు ఇవ్వాలని పండించిన రైతులకు కింటాకు 500 రూపాయల బోనస్ ను వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని అన్నారు. గత సంవత్సరం అధిక వర్షాలకు పంటను కోల్పోయి తీవ్రంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ప్రకటించిన ఎకరాకు పదివేల రూపాయలు తక్షణమే ఇవ్వాలన్నారు విత్తన వ్యాపారులకు పెట్టుబడి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉన్న నూతన విత్తన చట్టాన్ని



సవరించాలని రైతులకు హాని కలిగించే చట్టాన్ని అమలు చేయొద్దన్నారు. యాసంగి సీజన్లో రైతులు వరి మొక్కజొన్న మిర్చి కూరగాయల పంటలు సాగు చేసుకుంటున్నారు రైతులకు ఏరియా చాలా అత్యవసరంగా ఉన్నది ప్రభుత్వం నుండి రైతులకు సరిపడా ఏరియా అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు వక్కల కిషన్, జిల్లా కమిటీ సభ్యులు దామర కొండ రమేష్, వెంకటేశ్వర్లు, చీపురు ఒదయ్య, సౌజన్య తదితరులు పాల్గొన్నారు

## నిలుపుకోవాలని... గెలుచుకోవాలని పాగా వేయాలని ఇంకొకరు

**( పరకాల ప్రభాత వార్త )**

పరకాల పురపాలక ఎన్నికలలో వినూత్న చర్యలకు పూనుకునే ప్రయత్నాలలో ఆయా ప్రధాన పార్టీల అది నాయకత్వం ఉన్నట్లు తెలుస్తున్నది. రెండు పర్యాయాల కాలంలో మున్సిపాలిటీ పీఠంపై బిఆర్ఎస్ ప్రజాప్రతినిదులు రాజ్యమేలను గమనార్హం. ఇదిలా ఉండగా పరకాల పురపాలక పరిధిలో 22 కౌన్సిలర్ పదవులు ఉన్నాయి. ఇంతకు ముందు జరిగిన మున్సిపల్ ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ 16 కౌన్సిలర్ స్థానాలను కైవసం చేసుకుంది. వీటిలో 11 కౌన్సిలర్ స్థానాలు ఏకగ్రీవం కావడం గమనార్హం. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నాలుగు స్థానాలను గెలుచుకుంది. కాంగ్రెస్ పార్టీకి కంచు కోటగా విలసిల్లిన పరకాల పురపాలకంలో కేవలం ఒక్క స్థానమే దక్కింది. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ అధికార దర్పం ప్రదర్శించుకోవాల్సిన అవసరం ఏర్పడిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు అధికారం కోల్పోయిన పార్టీ తన ఉనికిని మునిసిపల్ ఎన్నికల్లో ప్రతిష్టాపించుకోవాలనే యువతలో ఉన్నట్లు సమాచారం. పరకాల ప్రాంతంలోని బిఆర్ఎస్ పార్టీలో తాలు మాత్రమే కొట్టుకుపోయిందని, మేలు రకం పార్టీలోనే ఉందని చెబుతున్నారు. ఇది మేక పోతూ గంభీర్యమేనా లేమో ? పలువురు ప్రశ్నిస్తున్నారు. అధికారంలో ఉన్నామని తమ అభ్యర్థులకే ఖచ్చితం గా ఓట్లు వేస్తారని వారు సైతం దీర్ఘాలు తీస్తున్నారు. తమది హైట్రిక్ పాలన అని జనం (ఓటర్లు) తమ వంకే చూస్తున్నారని మరో పార్టీ ఆశాభావం వ్యక్తం చేస్తోంది. కాగా ఈ విషయంలో ఓటరు మహాశయుడి అభిప్రాయం ఎలా ఉందో తెలుసుకోవాలని యోజన ఆ నేతల తీరుపై మండిపడుతున్నారు.

# పెన్షనర్ల సమస్యలపై అండగా ఉంటా ఎమ్మెల్యే నాయిని

**కాజిపేట్ జనవరి20(ప్రభాతవార్త)**

కాజీపేట రైల్వే సంఘ్ కార్యాలయంలో పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కాజీపేట సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు,నాయిని. రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగాహ జరయ్యారు.కార్యక్రమానికి ముందు ఎమ్మెల్యే,నాయిని. జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను అధికారికంగా ,ప్రారంభించారు.అనంతరం సంఘం తరఫున విడుదల చేసిన పాకెట్ డైరీలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ, పెన్షనర్లు సమాజానికి అందించిన సేవలు ఎనలేనివని, వారి సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా విశ్రాంత ఉద్యోగుల యోగక్షేమాల కోసం మాట్లాడుకునేందుకు భవన ఏర్పాటుకు సంబంధించి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి తప్పకుండా స్థల కేటాయింపు చేయిస్తానని తెలిపారు.పెన్షనర్ల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలుతీసుకుంటున్నామని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా పెన్షనర్లకు అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.







## అభివృద్ధి నిరంతర ప్రక్రియ..అన్ని డివిజన్ లలో సమిష్టి అభివృద్ధి

**.ప్రభాతవార్త సుబేదారి**



అనేది నిరంతర ప్రక్రియ అని, వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో సమిష్టి అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు అన్నారు.మంగళవార వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 58వ డివిజన్ ఎన్జీవోస్ కాలనీలో చేపట్టనున్న పైపులైన్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే నాయిని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం అందించడమే లక్ష్యంగా మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని పేర్కొన్నారు.ప్రతి డివిజన్లో ప్రజల అవసరాలను గుర్తించి, సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## అధికార పార్టీ ఒత్తిడితో సర్పంచ్ ఎన్నిక ఫలితం

**ఆత్మకూర్ ప్రభాత వార్త జనవరి 20**

మండలంలోని పెద్దాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో అధికార పార్టీ జోక్యంతో ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచారని బి పార్టీ బలపరిచిన అభ్యర్థి వేల్పుల సురేష్ ఆరోపణలు చేశారు. ఎన్నికల్లో తాను మూడు ఓట్ల మెజార్టీతో గెలిచినట్లు తొలుత ప్రకటించిన ఎన్నికల అధికారులు, కొద్దిసేపటికే మాట మార్చి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి ఎలుకటి రవిని గెలిచినట్లు ప్రకటించారని విమర్శించారు.మంగళవారం ఆత్మకూరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సురేష్ మాట్లాడుతూ, అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల ఒత్తిడితో ఎన్నికల అధికారులు పూర్తిగా పక్షపాతంగా వ్యవహరించారని ఆరోపించారు. చెల్లని ఓట్లను తిరిగి పరిగణలోకి తీసుకుని ఏకపక్షంగా ఫలితాన్ని మార్చడం ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడేనని అన్నారు.

## రోడ్డు వెడల్పు చేసి నూతన పనులు చేపట్టాలి

**హసన్ పర్తి, జనవరి 20, ప్రభాతవార్త.**

గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66వ డివిజన్ హసన్ పర్తి లో సిసి రోడ్ల పనులకు టెండర్లు పూర్తయిన పనులు ఇంకా ప్రారంభించకపోవడానికి ప్రజాప్రతినిధుల అలసత్వమే కారణమని డివిజన్ ప్రజలు వాపోతున్నారు. స్థానిక కార్పొరేటర్ సరైన నిర్ణయం తీసుకోకపోవడంతో పనుల్లో జాప్యం జరుగుతుందని ప్రజలు అనుమానిస్తున్నారు. ముఖ్యంగా రామ్ నగర్ నుంచి చేపల మార్కెట్ వరకు, గాంధీ నగర్ లో మటన్ షాప్ ల నుంచి నాగమల్ల సురేష్ ఇంటి వరకు నిర్మించనున్న సిసి రోడ్లను గతంలో ఉన్న పాత రోడ్డు పైన కాకుండా ఇరువైపులా అక్రమంగా నిర్మించుకున్న గద్దెలను తొలగించే కనీసం 30 ఫీట్ల రోడ్ల నిర్మాణం చేపట్టాలని కాలనీవాసులు స్థానిక ఎమ్మెల్యే నాగరాజును కోరుతున్నారు. రాంనగర్, గాంధీ నగర్ రోడ్ల వెంబడి ప్రతి సంవత్సరం శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి రథం తిరగడం తెలిసింది. జాతర సమయంలో రథమును తీసుకురావడం, తీసుకుపోవడం ఎంతో కష్టతరమవుతుందని దీన్ని దృష్టిలో పెట్టుకొని అయినా ప్రజాప్రతినిధులు ఆ రోడ్లను వెడల్పు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని డివిజన్ ప్రజలు ముక్తకంఠంతో కోరుకుంటున్నారు. మన గ్రామం నుంచి వెళ్లవలసిన నేషనల్ హైవే రోడ్డును కొంతమంది అడ్డుకొని, ఎంతమంది ప్రాణాలు పోవుటకు కారణమవుతున్నాము ప్రత్యక్షంగా చూస్తున్నాము. అలాంటి తాత్కాలిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని సరైన అభివృద్ధిని అడ్డుకోకూడదని ప్రజల విజ్ఞప్తి.

# నిరక్ష్యంతో కుటుంబాలు రోడ్డుమీద పడుతున్నాయి

## మీ నిరక్ష్యమ్మే మీకుటుంబానికి శాపంగా మారుతుంది

### వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత

వరంగల్ క్రైం జనవరి 20 ప్రభాతవార్త



వాహనాలు నడిపే క్రమంలో నిరక్ష్యల్ల కారణంగా మీ కుటుంబ సభ్యులు రోడ్డున పడుతున్నాయని సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత పేర్కొన్నారు. మంగళవారం ఆరైవ్/ఆలైవ్ కార్యక్రమములో భాగంగా వరంగల్ ట్రై సిటి పరిధిలో ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రంక్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వాహనదారులతో పాటు వారి కుటుంబ సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సెంట్రల్ డిసిపితో పాటు ట్రాఫిక్ అదనపు ప్రభాకర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితం చాలా విలువైనదని, మద్యం సేవించి వాహనాలు నడపటం ద్వారా జరిగే రోడ్డు ప్రమాదాల సంఖ్య ఘణనీయంగా పెరగడంతో పాటు మరణం సంఖ్య కూడ పెరగడం జరుగుతోందని తెలిపారు. ప్రధానంగా మద్యం సేవించి వాహనాలను నడపటం కారణంగా మీతో పాటు పాదచారులు, ఇతర వాహనదారులు మృత్యువాత పడుతున్నారని అన్నారు. మీపై అధారపడిన మీ కుటుంబ సభ్యుల క్షేమం కోరి మద్యం సేవించి వాహనం నడపోద్దని ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ మీ గమ్యస్థానాలకు క్షేమంగా చేరుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన వాహన దారులకు జరిమానాలు విధించి వారిని ఇబ్బందులకు గురిచేయడం ప్రభుత్వం లక్ష్యం కాదని, ప్రతి వాహనదారుడు క్షేమంగా వారి గమ్య స్థానాలకు చేరుకోవడమే వరంగల్ ట్రాఫిక్ పోలీసుల ప్రధాన లక్ష్యమని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించి వాహనం నడపటం కారణంగా మీతో పాటు మీ పక్కవారు సైతం ప్రమాదాల భారిన పడతారని, ప్రతి వాహనదారుడు క్రమ శిక్షణతో వాహనాలు నడపాలని తెలియజేసారు. ఈ కార్యక్రమములో ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, ట్రాఫిక్ ఇన్స్‌స్పెక్టర్లు సుజాత,సీతా రెడ్డి,వెంకన్న, ట్రాఫిక్ ట్రైనింగ్ సెంర్ ఇన్స్‌స్పెక్టర్ శ్రీనివాస్‌తో పాటు ట్రాఫిక్ ఎస్.ఐలు ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## పోరు దీక్ష లో వరంగల్ ఉద్యమ కళాకారులు

వరంగల్ సిటి జనవరి20 ప్రభాతవార్త



ఇందిరాపార్క్ వద్ద తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పోరు దీక్ష లో వరంగల్ నుండి అధిక సంఖ్యలో కళాకారులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కళాకారులకు 550 మందికి సాంస్కృతిక సారధి లో ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. మిగిలిన నిరుద్యోగ కళాకారులందరికీ ప్రభుత్వం వెంటనే స్పందించి కళాకారులకు ఉద్యోగాలు ప్రకటించాలని హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద ధర్నా చౌక్ లో వరంగల్ నిరుద్యోగ కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. వరంగల్ జిల్లా అధ్యక్షులు పాలాటి రాజు,డప్పు కళాకారులు జన్ను భారత్, శ్రీకాంత్, మని, అంకుసు రాజు,పిట్ట భవాని, పోతుల మంజుల,సిద్ధమల్ల రమాదేవి, భూ పెల్లి కమలాకర్,బొమ్మగాని దిలీప్,ఇందూరి అజయ్ కుమార్ మరియు వరంగల్ సిటి నుండి నలభై మంది కళాకారులు పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించాలి

### కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ కలెక్టరేట్ ప్రభాతవార్త :20 జనవరి 2026



గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిసిపి అంకిత్ కుమార్ తో కలసి అన్ని శాఖల అధికారులతో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఖుష్ మహల్ వద్ద నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవం సందర్భంగా.. చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆయా శాఖల వారీగా అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలో వేడుకలు నిర్వహించ నున్నందున అందుకనుగుణంగా వేదిక, సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలా వైద్య బృందాన్ని, అగ్నిమాపక యంత్రాన్ని వేడుక స్థలం వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. ఈ నెల 25 లోగా ప్రశంసా పత్రాలు సిద్ధం చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ.. వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఆర్డిఓలు సుమా, ఉమారాణి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో శాస్త్రీయ పద్ధతిలో "అరటి సాగుపై "అవగాహన

గీసుగొండ ప్రభాతవార్త.

గీసుగొండ మండలంలోనికొనాయమాకుల గ్రామములో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో శాస్త్రీయ పద్ధతిలో "అరటి" సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ వెంకట రాజ్ కుమార్‌మాట్లాడుతూ అరటిలో పోషక యాజమాన్యం ,ఎరువుల యాజమాన్యం ,నీటి యాజమాన్యం పద్ధతుల గురించి వివరించడం జరిగింది. అరటిలో మొదటి 6 నెలలు ఇచ్చే పోషకాలు ఎంతో కీలకము . అరటి పంట కాలంలో ఒక మొక్కకి 200: 50 :200 గ్రా: ఎన్ .పి .కె .ని ఇచ్చే ఎరువులు వేసుకోవాలి. పిలుకలు నాటిన మొదటి 35 రోజులలో భాస్వరం సంబంధిత ఎరువులు వేసుకోవాలి. 30 నుండి 40 రోజుల వ్యవధితో నాలుగు దఫాలలో నత్రజనిని, పొటాష్ ఎరువులను వేసుకోవాలి . సూక్ష్మ పోషకాల మిశ్రమము 5 గ్రా: ఒక లీటరు నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలి . అదేవిధంగా అరటిలో వచ్చే చీడపీడలు, తెగుళ్లకు సంబంధించిన వివరాలు రైతులకు తెలియచేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ఉద్యాన శాఖ అధికారి శ్రీనివాసరావు రైతుల్ని ఉద్దేశించి అరటి తోటలో వేసుకోవలసిన ఎరువులు, డ్రిప్పు విధానము ,పటిగేషన్ విధానము గురించి వివరించడం జరిగింది.అధిక ఆదాయం వచ్చే దిశగా ముందుకు వెళ్లాలని సూచించారు .మండలంలో కొత్తగా ఆయిల్ ఫామ్ వేసే రైతులకు ఆ మొక్క యొక్క లాభాలను ప్రభుత్వ రాయితీలను వివరించడం జరిగింది. ఉద్యానవన అధికారి తిరుపతి మాట్లాడుతూ అరటికి డ్రిప్పు ,మల్చింగ్ బంచ్, ఫ్రూట్ కవర్ ప్లాస్టిక్ ట్రేడ్స్ తైవాన్ స్ప్రేయర్ ,పవర్ విడర్, బ్రష్ కట్టర్స్ కి రాయితీలు ఉన్నాయి .రైతులు సద్వినియోగం చేసుకోవాలి . ఆసక్తి గల రైతులు సంప్రదించవలసిన మొబైల్ నెంబర్లు 8977714060 తిరుపతి ,వేణు కుమార్ 9000534596. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి శ్రీనివాసరావు , శాస్త్రవేత్తలు రాజకుమార్ ,ఉద్యాన శాఖ అధికారి తిరుపతి ,ఉద్యాన విస్తరణ అధికారి వేణు కుమార్, ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ దీపక్, గ్రామ సర్పంచ్ వజ్ర రాజు ,రైతులు శిరీష,గోపాల్ రావు,రహీం ,ప్రసాద్,బొమ్మినేని రాజిరెడ్డి, జక్కుల సంపత్ ,బానోతు దేవసింగు, కండారి రాజు మొదలగువారు, గీసుకొండ కొమ్మల విశ్వనాథపురం ధర్మారం రైతులు పాల్గొన్నారు.



## 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ కలెక్టరేట్ ప్రభాత వార్త :20 జనవరి 2026

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఈనెల 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహణకు వివిధ కార్యక్రమాల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో జాతీయ ఓటర్ల దినోత్సవం సంబంధించిన వివిధ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. స్కూల్స్ లో, కాలేజీలలో ఓటు ప్రాముఖ్యత పై వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేయాలని,సీనియర్ సిటిజన్స్ గుర్తించి వారిని నేషనల్ ఓటర్స్ డే సందర్భంగా సన్మానించాలని, ఫ్లాష్ మాబ్ , మానవహారం తో పాటు సాంస్కృతిక కళాజత బృందాలచే ఓటర్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి జెడ్పిసిఓ రాంరెడ్డి ఆర్డీవోలు సుమ,ఉమా రాణిలు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాల సంస్కృత విభాగాధ్యక్షునిగా హరికుమార్

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 20 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సంస్కృత విభాగ నూతన అధ్యక్షునిగా వేదాంతం హరికుమార్‌ను నియమిస్తూ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పదవిలో ఆయన ఒక సంవత్సరంపాటు కొనసాగనున్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్, డాక్టర్ చందర్, డాక్టర్ పుల్ల రమేష్, హరికుమార్‌ను అభినందించారు.

## సౌత్ జోన్ క్రికెట్ పోటీలకు ఆర్ట్స్ కళాశాల విద్యార్థుల ఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 20 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో చదువుతున్న విద్యార్థినులు సౌత్ జోన్ మహిళా ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ పోటీలకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. మద్రాస్‌లోని అన్నా యూనివర్సిటీలు జరిగే పోటీలలో వీరు పాల్గొంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, డాక్టర్ ఎ.టి.బి.టి. ప్రసాద్, డాక్టర్ పుల్లా రమేష్, డాక్టర్ సుచరిత, డాక్టర్ సంజీవ్‌లు విద్యార్థినులను అభినందించారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు శ్రీ విద్యానికేతన్ పాఠశాల బాలిక ఎంపిక

**నల్లబెల్లి, జనవరి 20, ప్రభాతవార్త**



రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు మండల కేంద్రానికి చెందిన శ్రీ విద్యానికేతన్ పాఠశాల బాలిక ఎంపికైనట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ ఆదర్శవాణి విద్యాసంస్థల చైర్మన్ నాగనబోయిన రవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ ఇటీవల నర్సంపేట పట్టణంలో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి రగ్బీ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన తమ పాఠశాల విద్యార్థి రామిని స్నేహిత ను అభినందించినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం నియామక పత్రాన్ని అందించడం తోపాటు పుష్పగుచ్ఛంతో అభినందించారు. ఈనెల 22, 23 తేదీలలో మహబూబాద్ జిల్లా డోర్నకల్ పట్టణంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో స్నేహిత అర్హత సాధించిందని ఈ పోటీలలో పాల్గొంటుందని ఆయన పేర్కొన్నారు. స్నేహిత మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించి విద్యను అభ్యసించిన పాఠశాలతో పాటు తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని ఆయన కోరారు. నేటి రాష్ట్రస్థాయి నుండి రేపటి జాతీయస్థాయి అంతర్జాతీయ స్థాయి వరకు ఎదగాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాలిక తల్లిదండ్రులు రామిని అర్చన, వెంకటేష్ పాల్గొని తమ కూతురు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం సంతోషకరమని అదే విధంగా జాతీయస్థాయిలో రాణించాలని ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. పాఠశాల డైరెక్టర్ కవిత బిక్షపతి, పీఈటి దేవేందర్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పశు సంపద వృద్ధికి అందరూ సహకరించాలి

**నల్లబెల్లి, జనవరి 20, ప్రభాతవార్త**



గ్రామాలలో పశు సంపద వృద్ధి చెందాలని పశు సంపద వృద్ధికి అందరూ సహకరించాలని ఆసరవెల్లి సర్పంచ్ కేలోతు రాజకుమార్ గ్రామస్తులను కోరారు. మండలంలోని ఆసరవెల్లి గ్రామంలో మంగళవారం ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మేడపల్లి పశువైద్యాధికారి భూక్య సురేష్ బాలాజీ, పాల ఉత్పత్తి, పశు సంపద పెరుగుదలపై గ్రామస్తులకు అవగాహన కల్పించడంతోపాటు పశువులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. పాల ఉత్పత్తి కోసం దూడలకు నట్టల మందుల పంపిణీ చేయడం జరిగింది అన్నారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ వైద్య సిబ్బంది సూచన మేరకు పశువులకు ఎలాంటి అంటూ వ్యాధులతో పాటు మరే ఇతర వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలో భాగంగా సూచనలను పాటించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రజిత, గోపాలమిత్ర సాయి ప్రకాష్, రమేష్, సతీష్, గ్రామస్తులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# రుద్రగూడెం గ్రామంలో ప్రజా బాట కార్యక్రమం

**నల్లబెల్లి, జనవరి 20, ప్రభాతవార్త**




మండలంలోని రుద్రగూడెం గ్రామంలో విద్యుత్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక సర్పంచ్ మంద సుజాత రాజిరెడ్డి ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖ నర్సంపేట ఏడిఈ లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యుత్ సమస్యల పట్ల రైతులకు గ్రామస్తులకు అవగాహన కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ సమస్య ఏర్పడినప్పుడు వెంటనే సంబంధిత శాఖ అధికారులకు సమాచారం అందించి తక్షణమే ఆ సమస్యను పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. విద్యుత్ వైర్లు అక్కడక్కడ వేలాడు ఉండే సంఘటనలు ఎదురైనప్పుడు ఆ వైర్లను ముట్టుకోకుండా అతి జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ సమస్యపై వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించినట్లయితే తక్షణమే ప్రమాదాలు నివారించడంతో పాటు సమస్య పరిష్కరించి క్రమబద్ధీకరిస్తారని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి మధుకర్, స్థానిక లైన్ ఇన్స్పెక్టర్ సాగర్, ఏఎల్ఎం రమేష్, అన్నా గణేష్, శ్రీనివాస్, గ్రామస్తులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# పోటీ తత్వంతో పరీక్షలకు సిద్ధం కావాలి

**చెన్నారావుపేట, జపవరి 20, ప్రభాతవార్త**



పదో తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు పోటీ తత్వంతో సిద్ధం కావాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి సృజన్ తేజ అన్నారు. మండలంలోని పలు పాఠశాలలను జిల్లా అధికారి మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. హాజరు రిజిస్టర్‌లను, ఉపాధ్యాయుల టీచింగ్ డైరీలను, విద్యార్థుల హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు. అలాగే తరగతి గదిలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మధ్యాహ్న భోజన నిర్వాణ ఎలా చేస్తున్నారో తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనంను వడ్డించాలని తెలిపారు. అలాగే పదవ తరగతి పదవ తరగతి వార్షిక పరీక్షలలో విద్యార్థులు 100 ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఉదయం, సాయంత్రం జరుగుతున్న ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎం.ఆర్.సి. కార్యాలయాన్ని సందర్శించి సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిణి బైరి సరళ, కాంప్లెక్స్ హెచ్ఎంలు పాపమ్మ, ప్రభాకర రావు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు కిషోర్, రవి, రామాచారి, సూరయ్య, అనిల్ ,మాధురి, జగన్మోహన్, కృష్ణమూర్తి, బిక్షపతి, ఈర్య, తేజస్విని, సత్యనారాయణ, స్వామి, నర్సింహారెడ్డి, ఎం. ఆర్.సి.సిబ్బంది అశోక్, స్వప్న, సీఆర్పీలు సంపత్, బాలు, శిల్ప తదితరులు పాల్గొన్నారు.

# సూర్యోదయ శ్రమ శక్తి సంఘం అధ్యక్షుడిగా కుమార్

**చెన్నారావుపేట, జనవరి 20, ప్రభాతవార్త**



మండలంలోని అమీనాబాద్ గ్రామంలో సూర్యోదయ శ్రమ శక్తి పొదుపు సంఘం నూతన అధ్యక్షుడిగా బరిగల కుమార్ ఎన్నికయ్యారు సంఘం 17వ వార్షికోత్సవం సందర్భంగా నూతన అధ్యక్షుడితోపాటు ఇతర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వృధా ఖర్చులు తగ్గించుకొని డబ్బులు పొదుపు చేయడం నేర్చుకోవాలన్నారు. తద్వారా వృద్ధాప్యంలో ఎంతో పయోగపడుతుందన్నారు. అవసరానికి అనుగుణంగా అప్పులు తీసుకొని క్రమం తప్పకుండా తిరిగి చెల్లించే అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలన్నారు. కాగా ఉపాధ్యక్షుడిగా ఐత రామ్మోహన్, పాలకవర్గ సభ్యులుగా రవికుమార్, సదయ్య, రమేష్, రవికుమార్, అక్షిత్, గణకులు నరేష్, జాయింట్ అకౌంట్ మెంబర్స్ స్వామి, సందీప్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు సంపత్, రమేష్ ,రాములు, రఘు, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం



**నల్లబెల్లి, జనవరి 20, ప్రభాతవార్త**

తమ గ్రామాన్ని మండలంలోని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని మూడు చెక్కల పల్లె సర్పంచ్ సభావట్ కవిత దేవు నాయక్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని మూడు చెక్కలపల్లి గ్రామంలో అభివృద్ధి పనులను ప్రారంభించిన సర్పంచ్ కవిత దేవు నాయక్ మాట్లాడుతూ పంచాయతీ పాలకమండలితోపాటు గ్రామస్తుల సహకారంతో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ఆమె పేర్కొన్నారు. గ్రామంలోని రహదారి పనులను గ్రామం ముందు నుండి వయా లైన్ తండా టేకుల మేడారం వెళ్లే దారిని గ్రామపంచాయతీ నిధుల నుండి మట్టి రోడ్డు ప్రారంభించినట్లు ఆమె పేర్కొన్నారు. రహదారుల్లో ఆటంకముగా ఉన్నచోట పైపులు వేసి చదును చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్వరూప నెహ్రూజీ. వార్డు సభ్యులు రమేష్, రవీందర్, నరసింహ, ప్రేమ్, కుమార్, లక్ష్మణ్, యాకూబ్, శ్రీను, మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచ్, స్థానికులు శివారెడ్డి, భక్ష, బోడ సురేష్, హుస్సేన్, భోజ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోఆర్డినేటర్‌గా రవీందర్ రావు నియామకం

**నల్లబెల్లి, జనవరి 20, ప్రభాతవార్త**



ఖానాపూర్ బండల మాజీ ఎంపీపీ రాజకీయ సీనియర్ నాయకుడు తక్కల్లపల్లి రవీందర్ రావును బిఆర్ఎస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నియమించడం హర్షనీయమని బిఆర్ఎస్ పార్టీ నల్లబెల్లి మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు తక్కల్లపల్లి రవీందర్ రావును నియోజకవర్గ కోఆర్డినేటర్ గా నియామక పత్రాన్ని అందించడం పట్ల నల్లబెల్లి మండల బిఆర్ఎస్ పార్టీ తరఫున మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డితో పాటు కేటీఆర్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. రవీందర్ రావు అనుభవం నాయకత్వంతో నర్సంపేట నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ మరింత పుంజుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం నల్లబెల్లి మండల పార్టీ తరఫున రవీందర్ రావుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మా గ్రామంలోనే రేషన్ సరుకుల పంపిణీ చేయాలి

**నల్లబెల్లి, జనవరి 20, ప్రభాతవార్త**



ప్రతి నెల రేషన్ సరుకులు సుదూరం వెళ్లి మా గ్రామస్తులు తీసుకోవడం పట్ల ఇబ్బందులకు గురవుతున్నారని ఈ సమస్య పరిష్కరించేందుకు మా గ్రామంలోనే రేషన్ సరుకుల పంపిణీ జరిపేలా చూడాలని కోరుతూ నల్లబెల్లి తాసిల్దార్ ముప్పుకృష్ణకు ఆసరవెల్లి గ్రామ సర్పంచ్ కేలోతు రాజకుమార్ ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ ఆసరవెల్లి గ్రామంలో రేషన్ షాప్ లేవకపోవడంతో మేడపల్లి లక్ష్మితండ గ్రామానికి వెళ్లి రేసర్ సరుకులు తీసుకొస్తున్న పరిస్థితి నెలకొనడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత శాఖ ఉన్నతాధికారులు వెంటనే ఈ సమస్యపై స్పందించి ఆసరవెల్లి గ్రామంలోనే రేషన్ సరుకులు అందించే విధంగా ప్రజలకు రేషన్ షాపు అందుబాటులో ఉండే విధంగా చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేరుకే మండల విద్యావనరుల కేంద్రం...

## సిబ్బంది లేక అస్తవ్యస్తంగా మారిన విద్యా వ్యవస్థ

పలిమెల, జనవరి 20, ప్రభాతవార్త



మండలంలో విద్యా ప్రమాణాల పెంపు, ఉపాధ్యాయులకు శిక్షణ, విద్యార్థుల అభ్యాసాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన మండల విద్యావనరుల కేంద్రం (ఎంఆర్సీ) ప్రస్తుతం పేరుకే పరిమితమైందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నూతనంగా ప్రారంభమైన ఎంఆర్సీ భవనం ఉన్నప్పటికీ, అవసరమైన మౌలిక సదుపాయాలు మరియు సిబ్బంది లేకుండా పూర్తిగా నిర్వీర్యంగా మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా ప్రతి మండల విద్యావనరుల కేంద్రంలో సి.ఆర్.పి (క్లస్టర్ రిసోర్స్ పర్సన్), ఎంఐఎస్ ఆపరేటర్, కంప్యూటర్ ఆపరేటర్, మెసెంజర్ వంటి కీలక పోస్టులు మంజూరు కావాలి. అయితే, ఈ ఎంఆర్సీకి ఇప్పటివరకు ఒక్క పోస్టు కూడా మంజూరు కాకపోవడం గమనార్హం. దీంతో ఎంఆర్సీ కార్యకలాపాలు పూర్తిగా స్తంభించిపోయాయి.

**ఇద్దరు ఉపాధ్యాయులతోనే ఎంఆర్సీ బాధ్యతలు..**

మండలంలో మొత్తం 13 పాఠశాలలు ఉండగా, వాటి పర్యవేక్షణ, ఉపాధ్యాయ శిక్షణ, ప్రభుత్వ పథకాల అమలు వంటి కీలక బాధ్యతలు ఎంఆర్సీ ద్వారా జరగాల్సి ఉంది. అయితే సిబ్బంది లేకపోవడంతో, ఇద్దరు పాఠశాలల ఉపాధ్యాయులను అదనపు బాధ్యతలతో ఎంఆర్సీ విధులకు నియమించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది ఒకవైపు ఉపాధ్యాయులపై అదనపు భారం పెంచుతుండగా, మరోవైపు పాఠశాలల బోధనా పనితీరుపై ప్రతికూల ప్రభావం చూపుతోంది.

**ఉండాల్సిన సి.ఆర్.పిలు ఇద్దరు – లేరు..**

ఒక్కరూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈ మండలానికి కనీసం ఇద్దరు సి.ఆర్.పిలు ఉండాల్సి ఉన్నా, వాస్తవానికి ఒక్క సి.ఆర్.పి కూడా లేకపోవడం అత్యంత ఆందోళన కలిగించే అంశం. సి.ఆర్.పిలు లేకపోవడంతో పాఠశాలల అకడమిక్ పర్యవేక్షణ, ఉపాధ్యాయులకు మార్గనిర్దేశం, విద్యా కార్యక్రమాల సమన్వయం అన్నీ అస్తవ్యస్తంగా మారాయి.

**ప్రభుత్వ స్పందన అవసరం..**

ఎంఆర్సీ అనేది విద్యా వ్యవస్థకు వెన్నెముక లాంటిదని, అలాంటి కేంద్రం సిబ్బంది లేకుండా కొనసాగితే ప్రభుత్వ లక్ష్యాలే ప్రశ్నార్థకంగా మారతాయని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. వెంటనేఅవసరమైన సి.ఆర్.పి పోస్టులు మంజూరు చేయడం, ఎంఐఎస్, కంప్యూటర్ ఆపరేటర్, మెసెంజర్ పోస్టులను భర్తీ చేయడం, ఎంఆర్సీని పూర్తి స్థాయిలో కార్యాచరణలోకి తీసుకురావడం అత్యవసరమని వారు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే మండలంలోని విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతినే ప్రమాదం ఉందని, ప్రభుత్వం తక్షణమే స్పందించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. మండల విద్యాధికారి తిరుపతి మాట్లాడుతూ..మండల విద్యావనరుల కేంద్రంలో అవసరమైన ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలు జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగినదన్నారు. దీనిపై ఉత్తర్వులు రావాల్సి ఉందని తెలిపారు.

# ఫార్మర్ ఐడీ నమోదును రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

## వైరా డివిజన్ వ్యవసాయ శాఖ ఏడిఏ కరుణ శ్రీ.

ఏన్కూరు,జనవరి 20, ప్రభాతవార్త:

ఫార్మ ర్ ఐడీ నమోదును రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని.. వైరా డివిజన్ వ్యవసాయ శాఖ ఏడిఏ కరుణశ్రీ సూచించారు. మండల పరిధిలోని రాజలింగాల గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఫార్మర్ ఐడి నమోదుపై రైతులకు అవగాహన ఆమె కల్పించారు.ఈ సందర్భ ముగా ఏడిఏ కరుణశ్రీ మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి న అగ్రి స్టిక్ పథకంలో భాగంగా..ప్రతి రైతుకు11.నెంబర్లతో విశిష్ట సంఖ్య (యూనిక్ కోడ్) ఫార్మర్ ఐడీని అందజేయనున్నామన్నారు.ఫార్మర్ రిజిస్ట్రేష న్ లో ఏరకమైన చట్టబద్ధత యాజమాన్య హక్కును కల్పించబోదని..ఇది కే వలం రెవిన్యూ శాఖ వద్ద ఉన్న భూయాజమాన్య వివరాల ప్రమాణికంగా తీ సుకొని రైతులకు ఫార్మర్ ఐడీని కేటాయించడం జరుగుతుందని ఆమె అన్నా రు.అలాగే కేంద్ర ప్రభుత్వం పథకాలకు ఈ ఫార్మర్ ఐడీ అనుసంధానం చేయ నున్నారు.పిఎం కిసాన్ లబ్ధిదారులకు తదుపరి విడత లబ్ధి పొందుటకు ప్ర మాణికంగా ఫార్మర్ ఐడీ రిజిస్ట్రేషన్ నమోదు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభు త్వం ఉత్తర్వులను జారీ చేసింది అన్నారు.ఈ మేరకు మండలంలోని అన్ని గ్రామాలలో ఫార్మర్ ఐడీ రిజిస్ట్రేషన్ చేపడుతున్నామని ఆమె అన్నారు.ఇది ఆధార్ కార్డు లాగా పనిచేస్తుందని ఆమె అన్నారు.ఈ 11అంకెలు సంఖ్య నెం బర్ ద్వారా రైతు వ్యక్తిగత వివరాలు..భూమి రికార్డులు..( పట్టాదారు పాసు పుస్తకం )సాగు వివరాలు డిజిటలైజ్ చేయబడతాయని ఆమె అన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే వదిలేది లేదు

## ఎస్ఐ సంధ్య

## ఏన్కూరులో వాహనదారులకు

## డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు.

ఏన్కూరు, జనవరి 20, ప్రభాత వార్త :

డ్రంక్ అండ్ డ్రైవ్ చట్టరీత్యా నేరమని..మద్యం సేవించి రోడ్డెక్కితే భారీ జరి మానాతో పాటు..వెహికల్ సీజ్ చేస్తామని ఏన్కూరు ఎస్ఐ నారబోయిన సం ధ్య హెచ్చరించారు.మండల కేంద్రంలో వాహనాలు తనిఖీలను నిర్వహించా రు.వెహికల్ డాక్యుమెంట్స్ పరిశీలించారు. ఖమ్మం కమిషనర్ ఆఫ్ పోలీస్(సీ పీ) సునీల్ దత్ ఆదేశాలు మేరకు మండల కేంద్రమైన ఏనుకూరులో స్పెషల్ డ్రైవ్ ను ఎస్ఐ నారబోయిన సంధ్య నిర్వహించారు.ప్రతి వాహనదారులకు బ్రీత్ అనలైజర్ తో డ్రంకెన్ కండిషన్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ నా రబో యిన సంధ్య మాట్లాడుతూ...వాహనదారులు మద్యం సేవించి





వాహన ములను నడపరాదని ఆమె సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడిపి తే రోడ్డు ప్రమాదాలు జరిగి..ప్రాణాలు పోయే అవకాశం ఉంటుందని ఆమె తె లిపారు.మద్యం సేవిం చి వాహనం నడిపే వారికి జరిమానాతో పాటు జైలు శి క్ష ఉంటుందని ఆమె వెల్లడించారు.ఎక్కువ శాతం ప్రమాదాలు మద్యం సేవిం చి వాహనాలు నడపడం వల్లనే జరుగుతున్నాయని ఆమె తెలిపారు.డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల ఏదైనా ప్రమాదం జరిగితే..కుటుంబాలు రోడ్డున పడతాయ న్న విష యాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని ఆమె సూచించారు.అలాగే ప్రతి ఒక్కరు..హెల్మెంట్ తప్పనిసరిగా ధరించాలి అన్నారు.ఎన్నో రోడ్డు ప్రమా దాలలో హెల్మెంట్ ధరించడం మూలంగా ప్రాణాపాయస్థితి నుండి బయట ప డిన సం ఘటనలు ఉన్నాయని..హెల్మెంట్ అవశ్యకత గురించి ధరించడం అ లవర్చుకోవాలని ఆమె అన్నారు.ట్రాఫిక్ రూల్స్ కంపల్సరీగా ఫాలో అవ్వాలని రూల్స్ బ్రేక్ చేస్తే ఉపేక్షి ంచేది లేదని ఆమె హెచ్చరించారు.మద్యం సేవించిన కే సులు పునరావృతం అయితే వాహనాన్ని సీజ్..డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేస్తా మని ఆమె హెచ్చరించారు.వాహన దారులు రోడ్డు భద్రతా నియమాలు కచ్చి తంగా పాటించి సురక్షి తంగా..తమ గమ్య స్థానాలకు చేరుకోవాలని ఆమె తె లిపారు.ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి సమాచారం ఇవ్వా లని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వెంకట్,శంకర్,న రేష్,పాల్గొన్నారు.

# ప్రాధాన్యత క్రమంలో సమస్యలు పరిష్కరిస్తాం

## పంచాయతీ అభివృద్ధి ప్రధాన లక్ష్యం

## సర్పంచ్ హీరాలాల్

కారేపల్లి జనవరి 20 ప్రభాతవార్త

గ్రామపంచాయతీ లో వార్డుల వారీగా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో వాటిని పరిష్కరించనున్నట్లు భాగ్యనగర్ తండా గ్రామ సర్పంచ్ బానోత్ హీరాలాల్ అన్నారు.సింగరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీలో మంగళవారం పాలకవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ వార్డు సమావేశంలోరెండు రోజుల క్రితం నిర్వహించిన గ్రామ సభలో వార్డు సభ్యులు గ్రామస్తులు ప్రతిపాదించిన సమస్యలను దృష్టిలో ఉంచుకొని పాలకవర్గం సమస్యల తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీకి వచ్చే నిధులకు అనుగుణంగా దశలవారీగా సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామన్నారు. ఇప్పటికే గ్రామంలో విధి దీపాలు ఉన్నటువంటి రహదారుల సమస్యలకు సర్పంచ్ గా ఎన్నిక కాబడ్డ కొన్ని రోజులలోనే రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్ల పొదలను తొలగించి గ్రామస్తులకు ప్రయాణించడానికి వీలుగా చేసామన్నారు. గ్రామపంచాయతీ నిధులతో అంతర్ రహదారులను సిసి రహదారులుగా మారుస్తామని తెలిపారు.మన పంచాయితీ లో ఉన్న సమస్యలను మా దృష్టికి తీసుకురావాలని ఏ సమస్య ఉన్న తప్పకుండా మనకు ఉన్న నిధులను బట్టి పరిష్కరిస్తానని తెలిపారు.అలాగే గ్రామస్తులు తమ సమస్యలను అంగన్వాడీ ఉద్యోగులు శాశ్వత అంగన్వాడి భవనాలు, వైద్య ఆరోగ్య సిబ్బంది తమకు కావలసినటువంటివి సమస్యలు తన దృష్టికి వచ్చాయని వాటిని సంబంధిత అధికారులతో చర్చించి నిధులు వచ్చేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పెండ్ర అనిల్ కుమార్, ఉప సర్పంచ్ గుగులోత్ బిక్కులాల్,వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.



# గడ్డివామి దగ్ధం 50 వేలు నష్టం

## మంటలార్పిన అగ్నిమాపక సిబ్బంది

కారేపల్లి జనవరి 20 ప్రభాతవార్త



సింగరేణి మండలం మాదారం గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున జరిగిన అగ్ని ప్రమాదంలో 50వేల రూపాయలు విలువ చేసే వరిగడ్డి వాము దగ్ధమైంది. మాదారం గ్రామానికి చెందిన గుర్రం సత్యం తన వ్యవసాయ భూమిలో పండించిన వరిగడ్డి తన ఇంటికి దూరంగా ఉన్న ఇంటి స్థలంలో ఉంచారు. అయితే మంగళవారం అర్ధరాత్రి సమయంలో గడ్డివామి నుండి ఒకేసారి మంటలు రావడంతో సమీప ఇరుగుపొరుగు వ్యక్తులు గమనించారు. కుటుంబ సభ్యులు అగ్ని ప్రమాద సమాచారాన్ని ఇల్లందు అగ్నిమాపక సిబ్బందికి తెలియజేయడంతో ఘటన స్థలానికి వచ్చి మంట లార్పి ప్రయత్నం చేశారు. మిషనరీ తో చుట్టబడిన గడ్డి రోలుగా ఉండటంతో మంటలు ఆర్పడానికి సిబ్బందికి ఇబ్బందికరంగా మారింది. ప్రమాదానికి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది. అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఆఫీసర్ ఎం రామారావు భూక్య నరేన్ లు మంటలను ఆర్పారు.

# మహిళా సంఘం ఆలిండియా మహాసభలు జయప్రదం చేయండి

## సిఐటియు జిల్లా నాయకురాలు దుగ్గి పాపారాణి

కామేపల్లి, జనవరి 20 ప్రభాతవార్త:

మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తు న్న ఆల్ ఇండియా మహాసభలలో మహి ళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవం తం చేయాలని సిఐటియు జిల్లా మహిళా నాయకురాలు దుగ్గి పాపారాణి పిలుపు నిచ్చారు.కామేపల్లి మండలం పింజరమ డు గ్రామంలో మహాసభలు విజయవం తం కోరుతూ మంగళవారం ప్రచార కార్యక్ర మం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ మె మాట్లాడుతూ ఈనెల 25న హైదరా బాద్ లో జరగనున్న ఆల్ ఇండియా మ హిళా సంఘం మహాసభలను జయప్ర దం చేయాలని కోరారు.దేశంలో మహిళ లపై జరుగుతున్న హత్య రాజకీయాలను అరికట్టాలని అన్నారు.ఇప్పటికీ వయస్సు తో నిమిత్తం లేకుండా అత్యాచారాలు జ రుగుతున్నాయని మహిళలపై జరుగుతు న్న అన్యాయాలను అరికట్టాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇంటికో మహిళ,ఊరుకో బండి తో హైదరాబాద్ కు తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమం లో కిన్నెర ఉపేంద్ర,పత్తి కోటమ్మ,పద్మ,కి న్నెర రత్నకుమారి,దేవకి,డి.భాను,ముత్త మ్మ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీని ఆదరించాలి

మహబూబాబాద్ అగ్రికల్చర్, జనవరి20, ప్రభాతవార్త: రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా సమస్యలపై పోరాడుతున్న సిపిఎం పార్టీని ప్రజలు ఆదరించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నాగయ్య తెలిపారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు ఎజెండా మీదకు రావాలన్నా, అవి పరిష్కారం జరగాలంటే సిపిఎం అభ్యర్థులను



గెలిపిస్తేనే సాధ్యమవుతుందని అన్నారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చాక పేదల సమస్యలను పట్టించుకోకుండా కేవలం కార్పొరేట్ల కోసమే పనిచేస్తుందని తెలిపారు. పేదలకు ఉపయోగపడే ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేయడం కోసం కుట్రలు పన్నుతుందని తెలిపారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు, 100వాగ్దానాలు చేసి వాటి అమలులో వెనకబడిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సూర్యపు సోమయ్య, ఆకుల రాజు, రాజన్న, శ్రీనివాస్, ఉపేందర్, రాజమౌళి, సీతారాంనాయక్, సత్యవతి, పాపారావు, మోహన్, అశోక్, మధుసూదన్, వెంకన్న, సైదులు తదితరులు పాల్గొన్నారు.




## వార్త దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

**-సబ్ రిజిస్ట్రార్ రవీంద్రబాబు**

మహబూబాబాద్ టౌన్, జనవరి20, ప్రభాతవార్త:



వార్త దినపత్రిక క్యాలెండర్‌ను మంగళవారం సబ్‌రిజిస్ట్రార్ రవీంద్రబాబు కార్యాలయ ఉద్యోగులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి నుండి నేటి వరకు వార్త పత్రిక ప్రజల ఆదరణ పొంది ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంలో ముందువరుసలో ఉందని అభినందించారు. ప్రజల పక్షాన ఉంటూ ప్రజలను చైతన్యపరుచడంలో వార్త పత్రిక నిరంతరం కృషిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ ఎస్.కె నస్రీన్, వార్త జిల్లా బ్యూరో ఆకుల రమేష్, జూనియర్ అసిస్టెంట్లు నరేష్, రాజు, మారతమ్మ, వార్త టౌన్ రిపోర్టర్ సుధీర్, కెమెరామెన్ వేణు పాల్గొన్నారు.

## హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

మహబూబాబాద్ టౌన్, జనవరి20, ప్రభాతవార్త:




హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆల్ హమాలి కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక తహశీల్దారు కార్యాలయం ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఏడులక్షల మంది వివిధ సంస్థలలో పనిచేస్తున్న హమాలీలు ఉన్నారన్నారు. ప్రతి మండలంలో హమాలీలకు కాలనీలకు ఏర్పాటు చేయాలని, హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి గుర్తింపు కార్డులు ఇవ్వాలని పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. ఇచ్చిన హామిలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని లేనియెడల కార్మికులందరం కలసి ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. వెంకన్న, హేమ, మహేందర్, రవి, లక్ష్మణ్, నవీన్, ఐలయ్య, సారయ్య, బిచ్చ, వెంకటనారాయణ, సాగర్, గణేష్, రాజు, శ్రీరామ్, బిచ్చు, నరేష్, వినోద్, శ్రీనివాస్, లాలు, చందు, లింగ, రాజేష్, సారయ్య, వెంకటయ్య, రాజు, రంగన్న తదితరులు పాల్గొన్నారు.

## హరితమిత్ర అవార్డు గ్రహితకు సన్మానం

మహబూబాబాద్ అగ్రికల్చర్, జనవరి20, ప్రభాతవార్త:



హరితమిత్ర అవార్డు గ్రహిత దైద వెంకన్నను డిపిఆర్‌వో రాజేంద్రప్రసాద్ టియుడబ్ల్యూజె ఐజెయు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌తో కలసి మంగళవారం కలెక్టరేట్‌లో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డిపిఆర్‌వో మాట్లాడుతూ రాబోయే భావితరాల కోసం పర్యావరణ పరిరక్షణకు 17సంవత్సరాలుగా కృషిచేస్తూ 17లక్షలకు పైగా మొక్కలు నాటి వాటి రక్షణ కోసం ట్రీగార్డులు పెట్టి నీరు పోసి మొక్కలను బ్రతికించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రాజమల్లు, యాదగిరి, కుమారస్వామి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## వార్త క్యాలెండర్ ఆవిష్కరణ

మహబూబాబాద్ టౌన్, జనవరి20, ప్రభాతవార్త:



వార్త దినపత్రిక క్యాలెండర్‌ను జీతెలుగు అచీవర్స్ అవార్డు గ్రహిత నాళ్ల వీరన్న మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారిధిగా ఉంటూ ప్రజా సమస్యలపై ఎనలేని కృషిచేస్తున్న వార్త పత్రిక కృషి అభినందనీయమని కొనియాడారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు మెరుగు చక్రపాణి, శశిధర్, వార్త టౌన్ రిపోర్టర్ సుధీర్, జీవన్, ప్రేమ్, సూరయ్య, ఖలీల్, సురేష్, నగేష్, జగన్, మధు, రమేష్, సుధాకర్, పూర్ణాచారి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

గార్ల, జనవరి20, ప్రభాతవార్త:



విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా పక్కా ప్రణాళికతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని శంషాబాద్ ఎయిర్‌పోర్టు జనరల్ మేనేజర్ గంగావత్ వెంకన్న అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో పదోవ తరగతి విద్యార్థులకు హెచ్.ఎం సిద్దబోయిన జోగయ్య ఆధ్వర్యంలో ప్రేరణ తరగతులు నిర్వహించి ఆల్ ఇన్ వన్ పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం ఇటీవల అమెరికా రోడ్డుప్రమాదంలో మరణించిన పుల్లంఖండం మేఘన కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఈరునాయక్, శివ, మేఘ్య, సంపత్, రమేష్, హన్మంతు, ఎల్లయ్య, పద్మ, వీరన్న, రాము, రాధిక, అలివేలు, సరిత, రజని, హన్మ, శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## వార్త కథనానికి స్పందన

బయ్యారం, జనవరి20, ప్రభాతవార్త:



బయ్యారం మండలంలో గుడుంబా గుప్పు అనే శీర్షికతో మంగళవారం వార్త దినపత్రికలో వచ్చిన కథనానికి మహబూబాబాద్ ఎక్సైజ్ శాఖ అధికారులు, వరంగల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సంయుక్తంగా మండలంలోని గంధంపల్లి, సింగారం, చోక్లతండా గ్రామాల్లో గుడుంబా తయారీదారులపై దాడులు నిర్వహించినట్లు వరంగల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ చంద్రశేఖర్ తెలిపారు. ఈ దాడుల్లో ఎనిమిది లీటర్ల గుడుంబా, ఒక ద్విచక్ర వాహనంతో పాటు ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి బయ్యారం తహశీల్దారు నాగరాజు ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై మౌనిక, సిబ్బంది పాల్గొన్నారు.

## బయ్యారంలో డ్రంక్ అండ్ డ్రైవ్

బయ్యారం, జనవరి20, ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లా ఎస్పి శబరీష్ ఆదేశాల మేరకు అరైవ్ అలైవ్ ప్రోగ్రాంలో భాగంగా మండల కేంద్రంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించినట్లు సీఐ రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, ట్రాఫిక్‌రూల్స్ అనుగుణంగా నడుచుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపతి, ఇతర పోలీస్ స ఇబ్బంది పాల్గొన్నారు.



## బంజారాల మహాజాతరను విజయవంతం చేయాలి

మహబూబాబాద్ అగ్రికల్చర్, జనవరి20, ప్రభాతవార్త:



రాష్ట్రంలో మొదటిసారిగా బంజారాల సాథి భవాని మహా జాతర ఈ నెల 27 నుండి ఫిబ్రవరి 2వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రేగళ్ల క్రాస్‌రోడ్ వద్ద నిర్వహించే జాతరలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ సేవాలాల్ వెంకన్ననాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం అంబేద్కర్ విగ్రహం ఎదుట సంబందిత పోస్టర్‌లను ఆవిష్కరించారు. సురేష్‌నాయక్, రామునాయక్, మాలునాయక్, రాములు, మోతీలాల్, హరి, రాందాస్, మోహన్, హాతీరాం తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణాదారుల అరెస్ట్

**-టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి**

మహబూబాబాద్ క్రైమ్, జనవరి20, ప్రభాతవార్త:



గంజాయి అక్రమ రవాణాదారున్ని అరెస్ట్ చేసినట్లు టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం వారు తెలిపిన వివరాల ప్రకారం గతవారం అక్రమ గంజాయి రవాణా కేసులో మూడవ నిందితుడు కరీంనగర్ జిల్లాకు చెందిన డాకూరి నవీన్‌ను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. గత సోమవారం ముడుకోట్ల సెంటర్‌లో వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న క్రమంలో అనుమానితుడైన వ్యక్తిని విచారించగా అతనికి కూడా నేరంలో ప్రమేయం ఉన్నట్లు ఒప్పుకున్నాడన్నారు. నిందితుని వద్ద నుండి ఒక మొబైల్ ఫోన్, టిఎస్16ఎఫ్‌డి6906 నెంబర్ గల జూపిటర్ స్కూటీని స్వాదీనం చేసుకొని జ్యూడీషియల్ కస్టడీకి తరలించినట్లు సీఐ తెలిపారు.

# తొర్రూరు మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధికి కృషి

**మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలి**

**ఎమ్మెల్యే యశస్విని రెడ్డి..**

**తొర్రూరు జనవరి 20 ప్రభాతవార్త**

తొర్రూరు పట్టణ సమగ్రాభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తున్నామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ.6.75 కోట్ల నిధులతో నిర్మించిన ధోబి ఘాట్, స్మశాన వాటిక, మైత్రి భవన్ కమ్యూనిటీ, పద్మశాలి, స్వామి వివేకానంద, గౌడ సంఘం, పద్మశాలి, నాయి బ్రాహ్మణ, విశ్రాంత ఉద్యోగుల, ఎస్సీ కమ్యూనిటీ హాల్ లను మంగళవారం స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పలు సామాజిక వర్గాల కమ్యూనిటీ హాళ్ల నిర్మాణంతో ఆయా వర్గాలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం శంకుస్థాపనలకే పరిమితమైందని, ఎక్కడా పనులు పూర్తి చేయలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండున్నర ఏళ్ల కాలంలో అనేక పనులు చేసి చూపించామన్నారు. తొర్రూరును స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. పట్టణవాసులకు ఆహ్లాదం పంచేందుకు టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ.3 కోట్ల తో పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండ్ గా అభివృద్ధి పరుస్తున్నామని తెలిపారు. ఇది పూర్తయితే ఉదయం, సాయంకాలం వేళల్లో పట్టణవాసులు సేద తీరవచ్చని తెలిపారు. తొర్రూరు మున్సిపాలిటీలో



సుందరీకరణ పనులు పూర్తిచేసి అందమైన పట్టణంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. మినీ ట్యాంక్ బండ్ పనులు పూర్తి చేస్తామని, మంచినీటి సమస్య పరిష్కారానికి ఓవర్ హెడ్ ట్యాంక్ ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలోనే ఉత్తమ మున్సిపాలిటీగా తొరూరును తీర్చి దిద్దుతామన్నారు. మున్సిపాలిటీలో పర్యటించి అన్ని సమస్యలను గుర్తిస్తున్నామన్నారు. అవసరమైన పనులను గుర్తించేందుకు ఇప్పటికే అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రతిపాదనలు రూపొందిస్తున్నామన్నారు. నియోజకవర్గాని కి నిధుల కేటాయింపులో ప్రాధాన్యం ఇస్తామని సీఎం హామి ఇచ్చారన్నారు. ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వును చూసే విధంగా సీఎం రేవంత్ రెడ్డి తమకు దిశా నిర్దేశం చేశాడని, ఆ దిశగా ప్రజలకు సేవలందిస్తున్నామన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని గుర్తు చేశారు. తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధికి మరో రూ. 15 కోట్లు మంజూరయ్యాయని, త్వరలోనే ఆ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే రానున్న మునిసిపల్ ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిపక్షాలతో మునిసిపాలిటీకి ఒరిగేది ఏమీ లేదన్నారు. పట్టణవాసులు విజ్ఞతతో ఆలోచించి మున్సి పాలిటీ ఎన్నికల్లో తీర్పు ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్, టీపీసీసీ మాజీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వరరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్, కాంగ్రెస్ మండల వారికి ప్రెసిడెంట్ మేకల కుమార్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య, పోనుగొట్టి సోమేశ్వరరావు, చాపల అనిత బాపురెడ్డి, గంజి విజయపాల్ రెడ్డి, మంగళపల్లి రామచంద్రయ్య, జీనుగా సురేందర్ రెడ్డి, యాకూబ్ రెడ్డి, నరసయ్య, మహిళా బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష, జలకం శ్రీనివాస్, శ్రావణ్ కుమార్, దొంగరి రేవతి శంకర్, కల్లూరి కుషాల్, మనోహర్, సురేష్, రాజేష్ యాదవ్, మహేశ్వరి, మహేష్, స్వామి వివేకానంద సేవా సంఘం ప్రతినిధులు వజనపల్లి అనిల్ కుమార్, కుర్ర శ్రీనివాస్, గౌరీ శంకర్, ఇమ్మడి రాంబాబు, హిరాధర్, మైత్రి వ్యవస్థాపక అధ్యక్షులు జీనుగా విప్లవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొల్లి కృపాల్, సలహాదారులు తీగల కృష్ణారెడ్డి, నాయి బ్రాహ్మణ సంఘం డివిజన్ అధ్యక్షులు గడిల మల్లయ్య, మండల అధ్యక్షులు ఎనగందుల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు లింగాల శంకర్, విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మైస నాగయ్య, మండల అధ్యక్షుడు ఇట్టే సోమిరెడ్డి, కార్యదర్శి యాకూబ్, గౌడ నాయకులు చీకటి రమేష్ గౌడ్, బొమ్మగాని నర్సయ్య, జలగం స్వామి గౌడ్, పద్మశాలి నాయకులు బోతే విక్రమ్, పిండం రమేష్, వెంకన్న, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

## ఘనంగా ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ఇనుగుర్తి జనవరి 20( ప్రభాత వార్త):**



ఉమ్మడి నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఇనుగుర్తి మండల కేంద్రంలో హైస్కూల్ లో భోజన విరామ సమయంలో నిర్వహించారు. ఎంఈఓ రూపారాణి, పీఆర్టీయూ మండల అధ్యక్షులు సూరం భాస్కర్ రెడ్డి, అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బానోతు వీరన్న తదితరులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ముందుండే ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి నిరంతరం ఆయురారోగ్యాలతో ఉండాలని శుభాకాంక్షలు తెలిపారు. బోడ దేవేందర్, బొరిగం రాములు, అమ్మ యాకయ్య, యాదగిరి, ప్రవీణ్, కిషన్, యాకయ్య, ఉప్పలయ్య, ఇస్మాయిల్, పాషా, బాబు నాయక్, సంపత్, అమీన, కౌసర్, వెంకటేశ్వరా చారీ, వైదూర్యం, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించిన బయ్యారం సర్పంచ్

**బయ్యారం, జనవరి 20, ప్రభాతవార్త:**

బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోతు శాంతికిషన్‌నాయక్ ఎన్నికైన నాటి నుండి పాలనవైపు అడుగులు వేస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించి గ్రామంలో వైద్యసేవలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా స ఇబ్బంది పనిచేయాలని కోరారు. ఆరోగ్యకేంద్రంలో సిబ్బంది, వైద్య సిబ్బంది సమస్యలపై ఆసుపత్రి డాక్టర్ విజయ్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో మిషన్ భగీరథ పైప్‌లైన్‌ల లీకేజిలను పరిశీలించారు. పంచాయతీ సెక్రటరీ శశిధర్‌ను లీకేజీలను అరికట్టాలని ఆదేశించారు. పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలి

**తొర్రూరు జనవరి 20 ప్రభాతవార్త**

జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం యువజన కాంగ్రెస్ కీలక భూమిక పోషించాలని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జనగామ జిల్లా ఇన్చార్జి మిట్టపల్లి వెంకటేష్ పిలుపునిచ్చారు. మంగళవారం తొర్రూరు పట్టణ కేంద్రంలో పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధారావత్ రాజేష్ నాయక్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అలువాల కార్తీక్, జనగామ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు క్రాంతి కుమార్ లతో కలిసి వెంకటేష్ మాట్లాడుతూ త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ యువజన నాయకులు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. తొర్రూరు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ల తో పాటు 16 వార్డులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునే విధంగా యువజన నాయకులు కష్టపడి సైనికుల పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్ యాదవ్, తొర్రూరు పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బసవపోయిన మహేష్ యాదవ్, పాలకుర్తి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాజేష్ యాదవ్, పాలకుర్తి, కొడకండ్ల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు హరీష్ గౌడ్, యాకేష్ యాదవ్, జనగామ జిల్లా సోషియల్ మీడియా కోఆర్డినేటర్ మహేష్ , జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి అభిరామ్ నాయక్ యూత్ నాయకులు పాల్గొన్నారు.




## గ్రామ అభివృద్ధికి గ్రామస్తుల సహకారం అవసరం

**నరసింహుల పేట జనవరి 20 ప్రభాతవార్త**



గ్రామ అభివృద్ధికి గ్రామస్తుల సహకారం తప్పనిసరి అని గోప తండ సర్పంచ్ అజ్మీర రాజేందర్ నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని గోపతండ జిపి పరిధిలో నర్సరీ పనులను పరిశీలించి అనంతరం పచ్చదనం పరిశుభ్రత అనే నినాదంతో గ్రామంలో ఇంటింటా వర్షాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించి అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణ తమ బాధ్యతగా భావించి గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రమీల టి ఏ సావిత్ర వార్డ్ మెంబర్లు బద్రు తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు అండగా పూర్వ విద్యార్థి బొబ్బిలి

**ఇనుగుర్తి, జనవరి 20, ప్రభాతవార్త**



ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు చదువులో రాణించాలనే లక్ష్యంతో 199394 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థి బొబ్బిలి మహేందర్ రెడ్డి గత 14 ఏళ్లుగా చేస్తున్న సేవలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయి. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఆయన నిరంతరం కృషి చేస్తున్నారు. ప్రతి ఏటా పాఠశాలలో నిర్వహించే స్లిప్ టెస్టులు మరియు ఎస్ఏ పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు నగదు పారితోషికాలను అందజేస్తున్నారు. దీంతో పాటు విద్యార్థులకు పరీక్షల సమయంలో ఎంతో ఉపయోగపడే ఖిఆల్ ఇన్ వన్ఖి గైడ్లు మరియు ఇతర పరీక్షా మెటీరియల్‌ను తన సొంత ఖర్చులతో పంపిణీ చేస్తున్నారు. ఈ ఏడాది నుండి పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించే సమయంలో ఆకలి తీర్చడానికి ఖిఈవెనింగ్ స్నాక్స్ఖి అందజేసే కార్యక్రమాన్ని కూడా ప్రారంభించారు. పేద విద్యార్థులు చదువులో వెనుకబడకూడదనే ఉద్దేశంతో మహేందర్ రెడ్డి చేస్తున్న ఈ కార్యక్రమాల్లో అనుమాండ్ల యాకూబ్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయండి

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 20 ప్రభాతవార్త :**



ఈనెల 23 ,24 ,25 తేదీలలో ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగే పి.డి.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయాలని (పి.డి.ఎస్.యు) కాకతీయ యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి కావ్య, విద్యార్థులకు పిలుపునిచ్చారు. కేయూ ఫస్ట్‌గేట్ దగ్గర(పి.డి.ఎస్.యు) తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభల వాల్ పోస్టర్ విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పాలకవర్గాలు విద్యార్థులకు విద్యనుదూరం చేసే ప్రయత్నాలు చేస్తున్నాయని, దేశంలో, రాష్ట్రంలో సమానత్వం లేనటువంటి విద్య వ్యవస్థ కొనసాగుతున్నదని, ప్రభుత్వపరమైనటువంటి విద్యాసంస్థలలో మౌలిక వస్తువులు కల్పించకుండా సామాన్య విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్నారన్నారు. గణేష్, సంగీత అనిల్, కీర్తి, సౌజన్య, సాధన, శ్రీజ, చెందిన, వాణి రాహుల్ కుమార్ నాయకులు పాల్గొన్నారు.

## హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి

**కేసముద్రం జనవరి 20 ప్రభాతవార్త....**

అలైవ్ అరైవ్ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లకు అవగాహరోడ్డు ప్రమాదాల నివారణే లక్ష ్యంకేసముద్రం, జనవరి 20 :జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఆదేశాల మేరకు, కేసముద్రం ఎస్ఐ కే. క్రాంతికిరణ్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం పూలే సెంటర్‌లో అలైవ్ అరైవ్ కార్యక్రమంలో భాగంగా ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అలైవ్ అరైవ్ కార్యక్రమంపై కేసముద్రం పోలీసులు రూపొందించిన ఆటో స్టిక్కర్లను ఎస్ఐ కే. క్రాంతికిరణ్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు ద్విచక్ర వాహనం నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనం నడిపేటప్పుడు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. అలాగే మైనర్లకు వాహనాలు



ఇవ్వరాదని, మైనర్ డ్రైవింగ్ చట్టరీత్యా నేరమని తెలిపారు. త్రిబుల్ రైడింగ్ చేయరాదని, పరిమితికి మించి వేగంతో వాహనాలు నడపవద్దని, రాంగ్ రూట్‌లో వాహనాలు నడపరాదని సూచించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే అలైవ్ అరైవ్ కార్యక్రమం ప్రధాన లక్ష ్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వార్తా జర్నలిస్టు ఎసళ్ల సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.




## సమీక్షా సమావేశం లో పాల్గొజిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్



**గంగారం జనవరి 20,ప్రభాతవార్త**

న్యూఢిల్లీలోని నీతి అయోగ్ కార్యాలయం నుండి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం ఆస్పిరేషనల్ బ్లాక్ ఆకాంక్షి త మండలాల జిల్లాల కలెక్టర్లతో వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల ఆమోదం అమలుపై వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష సమావేశం నిర్వహించారు,కలెక్టరేట్లోని ఎన్ఐసి సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, సంబంధిత అధికారులతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు,ఈ సందర్భంగా నీతి అయోగ్ సీఈవో సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ దేశంలోని వివిధ ప్రాంతాల ఆకాంక్షి త మండలాలు (ఆస్పిరేషనల్ బ్లాక్) అభివృద్ధికి ఎంపిక అయిన కేంద్రాలను గుర్తించి నిధులు మంజూరు చేసి క్షేత్రస్థాయిలో ప్రజలకు సేవలు అందించాలని సూచించారు, జిల్లాలోని గంగారం మండలం ఆకాంక్షి త మండలాలలో దేశంలోనే 2024, డిసెంబర్ మాసంలో డెల్టా ర్యాంకింగ్ లో దేశంలోనే ప్రథమ స్థానం అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఎంపిక కాబడినదని, అందులో భాగంగానే మండల పరిధిలో హెల్త్ ,ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్ లపై అభివృద్ధి దిశగా క్షేత్రస్థాయిలో పనిచేయాలని ఆయన సూచించారు,గంగారం మండల పరిధిలోని ప్రజల సౌకర్యార్థం నూతన అంగన్వాడి భవన నిర్మాణం, ఇప్ప పువ్వు లడ్డు తయారీ కేంద్రం, క్షేత్రస్థాయిలో ఆరోగ్య పరిరక్షణ సామర్థం పెంచడం కోసం అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది సమన్వయంతో కలిసి పనిచేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యాలను చేరుకోవాలని కోరారు, ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆస్పిరేషనల్ బ్లాక్ అధికారి శ్రీనాథ్ హాల్కే, జిల్లా వెల్ఫేర్ అధికారిని సబిత, ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ శ్రావణ్, సిడిపిఓ శిరీష, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయినాథ్, తదితరులు పాల్గొన్నారు

## మోడీ ప్రభుత్వ విధానాలపైపోరాడుదాం

**మాస్ లైన్ కొత్తగూడ జనవరి 20 ప్రభాతవార్త**

:!!మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై జనవరి 28న జిల్లా కేంద్రాలలో జరుగు నిరసన ప్రదర్శన ధర్నాలను జయప్రదం చేయాలని సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. మండల కేంద్రంలో నేడు చిత్తారి పాపయ్య అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఉపాధి హామీ చట్ట సవరణ తో గ్రామీణ ప్రాంత పేదలకు ఉపాధి కల్పించడం అనే బాధ్యత నుంచి మోడీ ప్రభుత్వం తప్పుకోబోతుందని అన్నారు. గ్రామీణ పేదలకు కొంత ఆసరాగా నిలుస్తున్న ఆ చట్టాన్ని నిర్వీర్యం చేయటానికి అనేక మార్పులు చేశారని అన్నారు. మరింత ఉపాధిని పెంచడం కోసమేనని చెప్పటం పూర్తిగా అబద్ధం అని అన్నారు. నూతన విత్తన, విద్యుత్ బిల్లుల తో రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతలను తప్పించి కేంద్రం!!!వ్యవసాయ, పారిశ్రామిక రంగాలపై గుత్త పెట్టుబడిదారులకు ఆధిపత్యాన్ని ఇవ్వబోతుందని అన్నారు. అచ్చేదిన్ ఆయెగా అంటూ అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం గత 11సంవత్సరాల కాలంలో రాజ్యాంగ వ్యతిరేక



చట్టాలను చేస్తూ కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్నారని అన్నారు. మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో జనవరి 28న దేశవ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో నిరసన చేయాలని పిలుపునిచ్చిందని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ డివిజన్ సీనియర్ నాయకులు గొంది సమ్మయ్య, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఏ ఐ పి కే ఎస్ జిల్లా నాయకులు జోగరామయ్య ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) జిల్లా నాయకులు పూనం రవికుమార్.. లు ప్రసంగించారు. ఈ సమావ్నేశ లో కంగాల పాపయ్య ఐత శ్రీరాములు గట్టి సారయ్య, రాజబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**గూడూరు, జనవరి 20, ప్రభాతవార్త**

గిరిజన సంక్షేమశాఖలో పని చేస్తున్న గిరిజన ఉపాధ్యాయుల సమస్యల గురించి ప్రభుత్వ ధృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి చొరవ చూపాలని టిఎస్‌టిడబ్ల్యూటియు నాయకులు మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్‌కు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు మంగళవారం ఆయనను కలిసి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు జి శంకర్‌నాయక్ మాట్లాడుతూ ఆశ్రమోన్నత పాఠశాలలకు మంజూరైన 896 పోస్టుల భర్తీకి ఆర్థికశాఖ అనుమతి ఇప్పించాలని, సిఆర్టీలకు కనీస వేతనాలు చెల్లించాలని, రాష్ట్రంలోని 78 గిరిజన వసతిగృహాలను ఆశ్రమ పాఠశాలలుగా అభివృద్ధి పరచాలని, ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అదేవిధంగా సిపిఎస్ విధానం రద్దు చేయాలని, పెండింగ్ డిఎలు, బిల్లులు ఇప్పించాలని, పిఆర్‌సి ఫిట్‌మెంట్ ఇవ్వాలని, సీనియర్ ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలని కూడా



వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఇదే సందర్భంగా టిఎస్‌టిడబ్ల్యూటియు రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘ భాధ్యులు జి హరినాయక్, బి సదర్, పి సమ్మయ్య, డి స్వామి, జె కిషన్, బి పూల్‌సింగ్, పి రమేష్, బి వెంకన్న, జి కృష్ణ, ఎ కిషన్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సి విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణి



**గూడూరు, జనవరి 20, ప్రభాతవార్త**

మండలంలోని తీగలవేణి ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్ఎస్‌సి విద్యార్థులకు పోలీస్‌శాఖలో సిఐగా విధులు నిర్వహిస్తున్న మండలంలోని మచ్చర్ల శివారు తార్యతండాకు చెందిన జాటోతు వసంత్‌నాయక్ నోట్‌బుక్స్ ఉచితంగా పంపిణి చేసారు. ఎస్ఎస్‌సి వార్షిక పరీక్షలు సిద్దమయేందుకు ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న విద్యార్థులకు ఉపయోగపడే ఈ నోట్ బుక్స్‌ను వసంతనాయక్ తన స్వంత ఖర్చుతో 23 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 7 చొప్పున అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రణాళికా బద్దంగా చదువుకొని నిర్భయంగా వార్షిక పరీక్షలకు హాజరై ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దారావత్ రాజు, హెచ్‌ఎం ఫరూక్, ఉపాధ్యాయులు ధర్మానాయక్, పురుషోత్తం, సాంబయ్య, నాగరత్న, రఫి, మహేందర్, రవి, రాంప్రసాద్, రాణి, సరస్వతి పాల్గొన్నారు.

## వాహనాల వేలం ద్వారా రూ.4.02 లక్షలు

**గూడూరు, జనవరి 20, ప్రభాతవార్త**




గూడూరు ఎక్సైజ్ స్టేషన్‌లో మంగళవారం నిర్వహించిన వాహనాల బహిరంగ వేలం ద్వారా ప్రభుత్వానికి రూ.4.02 లక్షల ఆదాయం సమకూరినట్లు ఎక్సైజ్ సిఐ భిక్షపతి తెలిపారు. వివిధ కేసుల్లో సీజ్ చేసి ఉంచిన 32 ద్విచక్రవాహనాలకు మంగళవారం ఎక్సైజ్ స్టేషన్ ప్రాంగణంలో బహిరంగ వేలం నిర్వహించారు. ఈవేలంలో వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన 80 మంది పాల్గొనగా జిల్లా ఎక్సైజ్ అధికారి కిరణ్ సమక్షంలో ఈ బహిరంగ వేలం నిర్వహించారు. కాగా వాహనాల వేలం ద్వారా రూ.3.41 లక్షలు రాగా జిఎస్‌టి రూపంలో రూ.61 వేలు ఆదాయం లభించిందని సిఐ తెలిపారు. బహిరంగ వేలం విజయవంతం చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## యూత్ ఐడియాథాన్ లో డి.పి.ఎస్ వరంగల్ విద్యార్థుల ప్రతిభ

**జనవరి 20, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:పెండ్యాల లోని డి.పి.ఎస్ వరంగల్ సి.బి.ఎస్.ఈ పాఠశాల విద్యార్థులు, ఆదివారం ఐ.ఐ.టి ఢిల్లీలో, థింక్ స్టార్టప్ మరియు సి.బి.ఎస్.ఈ. లు సంయుక్తంగా నిర్వహించిన ప్రతిష్టాత్మక యూత్ ఐడియాథాన్ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించి, పాఠశాలకు గర్వకారణంగా నిలిచారని పాఠశాల చైర్మన్ రవి కిరణ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డి.పి.ఎస్ వరంగల్ విద్యార్థులు మేధా పెండ్యాల మరియు జోయా తహ్మీనా లు పాల్గొన్నారు. . ఆధునిక సాంకేతికతను వ్యవసాయ రంగ అభివృద్ధికి వినియోగించే దిశగా ఈ ప్రాజెక్ట్ ఆదర్శంగా నిలిచిందని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీ వి. రవి కిరణ్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా.. ఇన్నారెడ్డి, మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులోనూ సమాజానికి ఉపయోగపడే మరిన్ని వినూత్న ఆలోచనలతో ముందుకు రావాలని ఆకాంక్షి ంచారు.



# గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి

## కలెక్టర్ డా సత్య శారద



**వరంగల్ కలెక్టరేట్ ప్రభాత వార్త :** జిల్లాలో మత్తు పదార్థాలు, మారకద్రవ్యాల నిరోధకాన్ని సమిష్టి కృషిచేసి యువత విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని జిల్లా కలెక్టర్ డా సత్య శారద పేర్కొన్నారు. మంగళ వారం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ కాన్ఫరెన్స్ హాలులో మత్తు పదార్థాల నియంత్రణపై డిసిపి అంకిత్ కుమార్ తో కలసి సంబంధిత శాఖల అధికారులతో మత్తు పదార్థాల నియంత్రణ పై ఆయా శాఖల సమన్వయ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన చర్యల తో మత్తు పదార్థాల కు అలవాటు పడితే కలిగే నష్టాల పై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు గురి కాకుండా చూడాలని అన్నారు. విద్యాసంస్థల సమీపంలో కిరాణా షాపుల వేదికగా!! గంజాయి ఇతర మత్తు పదార్థాల విక్రించుటకు అనుమానస్పద ప్రాంతాలలో నిఘా వేసి తరచూ పెట్రోలింగ్ చేయాలని డీసీపీకి పలు సూచనలు చేశారు . జిల్లాలో ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కాలేజీలలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు గా విద్యార్థిని విద్యార్థినులను ఏర్పాటు చేసి వారిని తరచు కాలేజీ విద్యార్థుల ప్రవర్తన నియమాల్ని పసిగడుతూ ఏదైనా అనుమానం వచ్చినట్లయితే వారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇప్పించేలా చర్యలు తీసుకోవాల్సిందిగా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ ను ఆదేశించారు. జిల్లాలో మారు మూల ప్రాంతాల రైతులు వారు వేసే పంటలతో పాటు గంజాయిని పెంచకుండా ఏవైనా చర్యలు తీసుకునేందుకు తరచూ తనిఖీలు నిర్వహించి ఏదైనా అనుమామస్పదమైన రైతులు ఉన్నట్లు ఐతే కౌన్సిలింగ్ ఇప్పించాలనిజిల్లా వ్యవసాయ అధికారికి సూచించారు. వరంగల్ ,నర్సంపేటఆర్డిఓలు, సుమ, ఉమారాణి, ఏసిపిలు మామునూర్ వెంకటేష్, ఏసీపీ నర్సంపేట రవీందర్ రెడ్డి, ఏసిపి వర్ధన్నపేట నర్సయ్య, జిల్లా వైద్యశాఖ అధికారి సాంబశివరావు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమ

# పథకాల అమలుపై సమీక్ష

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:** అభివృద్ధి సంక్షేమ పథకాల ఆమోదం అమలుపై న్యూఢిల్లీలో నీతి అయోగ్ కార్యాలయం నుండి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం ఆయా జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. మహబూబాబాద్ నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గంగారం మండలం ఆకాంక్షిత మండలాలలో దేశంలోనే 2024డిసెంబర్ మాసంలో డెల్టా ర్యాంకింగ్‌లో దేశంలోనే ప్రథమస్థానం అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఎంపిక కాబడిందని అందులో భాగంగానే మండల పరిధిలో హెల్త్ ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, శానిటేషన్‌లపై అభివృద్ధి దిశగా క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. గంగారం మండల పరిధిలోని ప్రజల సౌకర్యార్థం నూతన అంగన్వాడి భవన నిర్మాణం, ఇప్ప పువ్వు లడ్డు తయారీకేంద్రం తదితర అంశాలపై అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి లక్ష్యాలను చేరుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు శ్రీనాథ్, సబిత, శ్రావణ్, శిరీష, సాయినాధ్ తదితరులు పాల్గొన్నారు.



# పోస్టర్ ప్రజెంటేషన్ కార్యక్రమం వాయిదా

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 20 ప్రభాతవార్త :** ఈనెల 21వ తేదీన కామర్స్ కళాశాలలో నిర్వహించాల్సిన "పోస్టర్ ప్రెజెంటేషన్" కార్యక్రమాన్ని పరిపాలనా కారణాల వల్ల ఈనెల 23వ తేదీ (శుక్రవారం) ఉదయం 10.00 గంటలకు వాయిదా వేస్తున్నట్లు కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. అమరావేణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# తేలనున్న వన్యప్రాణుల లెక్కలు

## గణనకు శ్రీకారం చుట్టిన అటవీశాఖ

## గూడూరు డివిజన్‌లో ప్రారంభం

## పరిశీలించిన సిసిఎఫ్ భీమానాయక్

**గూడూరు, జనవరి 20, ప్రభాతవార్త** దేశవ్యాప్తంగా మరోమారు చేపడుతున్న ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ (ఎఐటిఇ) కార్యక్రమంలో భాగంగా వన్యప్రాణుల గణన ప్రక్రియకు అటవీశాఖ శ్రీకారం చుట్టింది. ఇందులో మాంసాహార, శాఖాహార జంతువుల లెక్కలను తేల్చనున్నారు. ఈమేరకు గూడూరు వన్యప్రాణి విభాగం డివిజన్‌లో కూడా మంగళవారం నుండి జంతు గణన ప్రారంభమైంది. ఆరు రోజుల ఈ గణన కార్యక్రమం రెండు దశలుగా కొనసాగనుండగా అటవీ అధికారులు, సిబ్బంది అడవుల బాట పట్టారు. గూడూరు వన్యప్రాణి డివిజన్‌లో గూడూరు, కొత్తగూడ, గంగారం అటవీ క్షేత్రాలు ఉండగా అన్ని ప్రాంతాల్లో ఏక కాలంలో ఈ సెన్సస్ ప్రక్రియను ప్రారంభించారు. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా 1.31 లక్షల హెక్టార్లలో అడవులు విస్తరించి ఉండగా గూడూరు వన్యప్రాణి డివిజన్‌లో 99 వేల హెక్టార్లలో అడవులు వ్యాపించి ఉన్నాయి. గతంలో పాకాల వన్యప్రాణి విభాగం నుండి అధికశాతం అడవులు గూడూరు విభాగంలోకి చేరగా ఈ అడవుల్లో వేల సంఖ్యలో వన్యప్రాణులతో పాటు అనేక పక్షిజాతులు నివాసముంటున్నాయి. గతంలో వివిధ కారణాల నేపథ్యంలో వన్యప్రాణుల సంఖ్య క్రమంగా తగ్గుముఖం పడుతున్న క్రమంలో వాటి పునరుద్ధరణకు, రక్షణకు అటవీశాఖ ప్రత్యేక చర్యలకు శ్రీకారం చుట్టింది. అడవులతో పాటు వన్యప్రాణుల అభివృద్ధికి అవసరమైన అన్ని విధానాలను పరిగణనలోకి తీసుకొని గడచిన దశాబ్దకాలంలో అటవీశాఖ చేయని కృషి అంటూ లేదు.



దుప్పి



దున్న



అడవి పంది



సాంబారు

అడవుల్లో సంచరించే వన్యప్రాణులకు అవసరమైన నీటి వనరుల కల్పన, పచ్చిక బయళ్లు ఏర్పాటు చేయడంతో పాటు వాటి కదలికలను ఎప్పటికప్పుడు గమనించేందుకు ఫోటో ట్రాఫింగ్ విధానాన్ని కూడా అమలు చేసారు. ఈ క్రమంలో ఇటీవలి పదేళ్ల కాలంలో వన్యప్రాణుల సంఖ్య మళ్లీ పెరుగుతూ వచ్చింది. పలు వన్యప్రాణులను ఏకంగా జనాలు రోడ్లపైనే చూసిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. ప్రధానంగా అడవిదున్నలు, అడవి పందులు అటవీ ప్రాంత గ్రామాల్లోకి వచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. గూడూరు డివిజన్ అడవుల్లో అడవి దున్నలతో పాటు దుప్పులు, జింకలు, సాంబార్లు, అడవి కుక్కలు, పిల్లులు, తోడేళ్లు, అడవి పందులు వేల సంఖ్యలో ఉండగా నెమళ్లతో పాటు అనేక జాతులకు చెందిన పక్షులు కూడా ఉన్నట్లు సమాచారం. అయితే వన్యప్రాణుల సంఖ్య ఇంకా పెరిగే విధంగా చూడడానికి, వాటి రక్షణకు, అభివృద్ధికి కావాల్సిన చర్యలు తీసుకోవడానికి జంతు గణన చేయడంతో పాటు అడవుల్లో వాటి జీవనానికి అవసరమైన వనరుల అందుబాటు గురించి తెలుసుకోవడానికి అటవీశాఖకు ఈ సెన్సెస్ ఎంతగానో తోడ్పాటు కానుంది.

**రెండు దశల్లో గణన:**

ప్రతి నాలుగేళ్లకొకసారి నిర్వహించే వన్యప్రాణుల సెన్సెస్ ఈసారి రెండు దశల్లో నిర్వహించేందుకు అటవీశాఖ చర్యలు చేపట్టింది. గూడూరు డివిజన్‌లో ఈనెల 20 నుండి ప్రారంభమైన ఈ జంతు గణన 25 వరకు ఆరు రోజుల పాటు జరగనుంది. ఇందులో మొదటి మూడు రోజులు ట్రయల్ పార్ట్‌గా, తర్వాతి మూడు రోజులు ట్రాన్సాక్ట్‌లైన్ పార్ట్‌గా సర్వే జరపనున్నారు. ట్రయల్ పార్ట్‌లో మాంసాహార జంతువులు, రెండవ దశలో శాఖాహార జంతువుల ఉనికిని గుర్తించనున్నారు. గూడూరు డివిజన్‌లోని మూడు రేంజ్‌లలో మొత్తం 103 ఫారెస్టు బీట్స్ ఉండగా 180 మంది సిబ్బంది ఈ సెన్సెస్‌లో పాల్గొంటున్నారు. సెన్సెస్‌కు సరిపడ సిబ్బంది ఉన్న కారణంగా ఇక్కడ వలంటీర్ల అవసరాన్ని గుర్తించలేదని తెలిసింది. ట్రయల్ విధానంలో సిబ్బంది తమకు సంబంధించిన అడవుల్లో కాలి నడకన వెళుతూ ఆయా ప్రాంతాల్లో వన్యప్రాణుల సంచారాన్ని వాటి పాద ముద్రలు, విసర్జకాలు, ఆహార అవశేషాలు, ఇతర సంకేతాల ద్వారా గుర్తించి రికార్డులలో నమోదు చేసుకుంటారు. పశువులు, మేకల లాంటివి అడవుల్లో మేతకు వెళ్లక ముందే, జన సంచారం మొదలు కాకముందే ప్రతి రోజు వేకువ జాము నుండే ఈ సర్వేను ప్రారంభించి పూర్తి చేస్తారు. ఈ సర్వేలో పులులు, చిరుతలు ఇతర మాంసాహార జంతువుల ఉనికిని గుర్తిస్తారు. ఇక రెండవ ఘట్టమైన ట్రాన్సాక్ట్ లైన్ విధానంలో శాఖాహార జంతువులను (డెక్క జాతి) గుర్తించనున్నారు. రెండు కిలోమీటర్ల మేర ఐదు మీటర్ల వెడల్పుతో ఒక లైన్ తీసుకొని ఆ మార్గంలో దీనిని నిర్వహిస్తారు. మొత్తంగా ఈ గణన సమాచారాన్ని ఇందుకొరకు రూపొందించిన ప్రత్యేక యాప్ ద్వారా నిక్షిప్తం చేయనున్నట్లు సమాచారం. దీనిపై సర్వేలో పాల్గొనే అటవీ సిబ్బందికి ముందుగానే అవసరమైన శిక్షణను ఇచ్చి సిద్ధం చేసారు. కాగా ఇటీవల కొత్తగూడ అడవుల్లో పులి సంచరించినట్లు ప్రచారం జరగగా ఈ సెన్సెస్ ద్వారా దాని కదలికలను పక్కాగా గుర్తించే అవకాశం ఉందని తెలుస్తున్నది. ప్రస్తుతం జరుగుతున్న గణన ద్వారా గూడూరు వన్యప్రాణి డివిజన్‌లో ఉన్న వన్యప్రాణుల సంఖ్య తెలిసే అవకాశం ఉందని, దీని ఆధారంగానే వాటి సంఖ్య పెరిగిందా లేదా అన్నది తెలుస్తుందని గూడూరు ఎఫ్‌డిఓ చంద్రశేఖర్‌రావు తెలిపారు.

**సెన్సెస్ పరిశీలించిన సిసిఎఫ్:**

గూడూరు వన్యప్రాణి డివిజన్‌లో మంగళవారం నుండి ప్రారంభమైన వన్యప్రాణి గణనను భద్రాద్రి కొత్తగూడెం అటవీశాఖ కన్సర్వేటర్ భీమానాయక్ పరిశీలించారు. మండలంలోని అప్పరాజుపల్లి సెక్షన్‌లోని



జగన్నాయకులగూడెం అటవీ ప్రాంతంలో కొనసాగుతున్న సెన్సెస్‌లో డిఎఫ్ఓ విశాల్‌తో పాటు పాల్గొన్న సిసిఎఫ్ అడవిలో సిబ్బందితో పాటు ప్రయాణించి జంతువుల సంచారాన్ని గుర్తించే ప్రయత్నం చేసారు. సెన్సెస్‌కు సంబంధించి గణనలో పాల్గొంటున్న అటవీ అధికారులకు పలు సూచనలు జారీ చేసారు. ఆయన వెంట మహబూబాబాద్, గూడూరు ఎఫ్‌డిఓలు వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్‌రావు, ఎఫ్ఆర్ఓ సురేష్, డిఆర్ఓ శ్రీనివాసన్ పాల్గొన్నారు.

## ఏళ్ల నాటి నిరక్షణ భవితకి రక్షణ

( పరకాల ప్రభాత వార్త )

సంవత్సరాల నిరీక్షణ ఇద్దరు యువకుల భవితకి రక్షణగా మారింది. కష్టాలతో మెట్లు ఎక్కిగట్టు నెక్కారు. కాంట్రాక్టు పద్ధతిలో తాత్కాలిక కొలువులు చేపట్టి పని చేశారు. నిలదొక్కుకున్నారు. చివరి ఎంఎల్ టీ పరీక్ష రాసి కృతనిత్యు లయ్యారు. ల్యాబ్ టెక్నీషియన్ గా కొలువు సంపాదించారు. రజకుల్లో ఆణి ముత్యాలుగా నిలిచారు. వివరాల్లోకి వెళితే పరకాల పట్టణానికి చెందిన నేరెళ్ల కృష్ణ కాకతీయ మెడికల్ కళాశాలలో ఎంఎల్ టీ కోర్స్ పూర్తి చేశారు. ఆ తర్వాత అగ్రిమెంట్ ఉద్యోగిగా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ములుగు ఏరియా ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్ గా ఎంపికయ్యాడు. ములుగు ఆసుపత్రిలో దాదాపు 16 సంవత్సరాల పాటు ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేశాడు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వెలువడిన ఉద్యోగ నియామక నోటిఫికేషన్ లో పరీక్ష రాసిన అతను విజయం సాధించాడు. విచిత్రం ఏమిటంటే అతను చదివిన కాకతీయ మెడికల్ కళాశాలలోనే ఉద్యోగం రావడం గమనార్హం. అలాగే పరకాల పట్టణానికి చెందిన ఫ్రెండ్ల రాజ్ కుమార్ కూడా సర్టిఫికెట్ వెరిఫికేషన్




ఉత్తర్వులు వచ్చాయి. అదే రోజు రాత్రి రాజ్ కుమార్ తండ్రి ప్రమాద వశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఇంటి ముందు తండ్రి శవం ఉండగానే సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కు వెళ్లి వచ్చి అంత్యక్రియలో పాల్గొనడం గమనార్హం. కాగా పరకాల లోని ప్రభుత్వ ఆసుపత్రిలో రాజ్ కుమార్ సుమారు 7సంవత్సరాలు ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేసిన అతను కష్టకాలంలో ఉద్యోగం సాధించడం పట్ల రజక సంఘం బాధ్యులు హర్షం వ్యక్తం చేయడం గమనార్హం.

## మహిళా సంక్షేమ పథకాలు పేరు తో మహిళా తిరోగమన విధానాలు అవలంబిస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు

జనవరి 20, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:ది: 2012026 రోజున ..అఖిలభారత ప్రజా తంత్ర మహిళా సమాఖ్య (ఏఐఎఫ్టి డబ్ల్యు) హనుమకొండ జిల్లా కమిటీ సమావేశం ఏకశిల పార్క్ హనుమకొండ లో మాస్ సావిత్రి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కామ్రేడ్ కనకం సంధ్య మాట్లాడుతూ భారత రాష్ట్రపతి గా మహిళా ఉన్నపటికీ మహిళల గురించి మహిళల రక్షణకు కానీ, ఉపాధి, ఉద్యోగ విషయం లో కానీ ఏ లాంటి చర్యలు తీసుకోవడం లేదు అని చట్ట సభల్లో మహిళలకు ప్రాతినిధ్యం విషయంలో కానీ పురుషాధిక్యత తో మహిళల పై లైంగిక దాడులు, అత్యాచారాలు సాగుతున్న తీరు రోజు రోజుకు పెరుగుతున్నది అని అన్నారు. మహిళలపై అత్యాచారాలు, హత్య చేసిన హంతకులను రెడ్ తివాచి పరిచి జైలు ల నుండి విడుదల చేస్తున్న తీరు పైకి సంక్షేమ పథకాలు ప్రకటించి ఆత్మగౌరవం పై దాడులు తీవ్రంగా జరుగుతున్న విధానాన్ని తీవ్రంగా ఖండించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నోట్లో బెల్లం పెట్టి కంట్లో కారం చల్లుతున్నారు అని అన్నారు. ఈ మధ్యలో బీహార్ శాసనసభ ఎన్నికలలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఓట్ల సందర్భంగా నేరుగా ఎకౌంటు లో రూపాయలు 10,000 లు వేసి చేతులు దులుపుకుని ఆ తరువాత అక్కడ దేశ వ్యాప్తంగా అదనపు భారాన్ని వేయడం జరుగుతుంది అని, వివిధ రంగాల్లో పని చేస్తున్న మహిళలకు శ్రమకు తగిన వేతనాలు ఇవ్వడం లేదు అని, ప్రభుత్వ రంగం రద్దు చేసి ప్రైవేటు రంగం ను ప్రోత్సాహిస్తున్న తీరు కానీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా ఉచిత బస్సు ప్రమాదం ప్రకటించిన అది అన్ని ప్రాంతాల మహిళలకు చేరటం లేదు అని ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని, మహిళలకు నెల కు 2500 రూపాయలు ఇస్తామని చేసిన వాగ్దానం ఇప్పటికైనా అమలు చేయాలని, మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం ..హనుమకొండ జిల్లా కన్వెనింగ్ కమిటీ 9 మందితో కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది హనుమకొండ జిల్లా కన్వీనర్ గా మాస్ సావిత్రి కమిటీ సభ్యులుగా అన్నబోయిన ప్రేమలత నరమంద సౌజన్య, రాసలా రమ, మాలోతు దేవమ్మ, దామర కొండ కవిత, వక్కల లత, ఎండి అస్రఫ్, బండారి మమత, రాధికలను కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.

## పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయండి

జనవరి 20, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:ఖమ్మం జిల్లా కేంద్రంలో 2026 జనవరి 23,24,25 తేదీలలో జరుగు పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయాలని పి.డి.ఎస్.యు. వరంగల్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు బోయినపల్లి అజయ్, ప్రధాన కార్యదర్శి బి. నరసింహారావు పిలుపునిచ్చారు. మంగళవారం హన్మకొండలోని అశోక సెంటర్ లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు)తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభ వాల్ పోస్టర్స్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బోయినపల్లి అజయ్, బి. నరసింహారావులు మాట్లాడుతూ జనవరి 23న భారీ విద్యార్థి ర్యాలీ బహిరంగ సభ ఉంటుందని, 24న ప్రతినిధుల సభ, 25న విద్యా గోష్టి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. విద్యార్థి బహిరంగ సభకు సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, ప్రజా కవి జయరాజు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు ప్రసంగిస్తారని, ప్రతినిధుల సభలో సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ పి. లక్ష్మీనారాయణ, ప్రముఖ విద్యావేత్త ఐ.వి. రమణారావు, టిపిటిఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి వి. మనోహర్ రాజులు మాట్లాడుతారని, జనవరి 25న జరిగే విద్య గోష్టి లో ఫాసిజం ప్రతిఘటన విద్యార్థుల కర్తవ్యం అనే అంశంపై రాజకీయ విశ్లేషకులు పరకాల ప్రభాకర్, విద్యారంగం సంక్షోభం అనే అంశంపై ఓయూ ఆర్ట్స్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కొండా నాగేశ్వరరావు, శాస్త్రీయ దృక్పథం విద్యార్థుల కర్తవ్యం అనే అంశంపై పి.డి.ఎస్.యు. మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎల్. పద్మ లు ప్రసంగిస్తారని తెలిపారు. అలాగే విద్యారంగంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువస్తున్న విద్యార్థి వ్యతిరేక సంస్కరణలపై కూలంకషంగా చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను మహాసభలో ప్రకటిస్తామని వారు తెలిపారు. కాబట్టి విద్యార్థులంతా పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. వరంగల్ హన్మకొండ జిల్లా నాయకులు కార్తీక్, అరుణ్, దీక్షిత్,డి.అర్చన, శ్యామ్, బబ్లు, శ్వేత, రవళి, లిఖిత, తేజస్వి, రాజేందర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు

## రాజకీయ కక్షతోనే హరీష్ రావు కు నోటీసులు

పరకాల జనవరి 20 (ప్రభాత వార్త)

ప్రభుత్వ వైఫల్యాలను అడుగడుగునా ఎండగడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పై రాజకీయంగా కక్ష సాధించేందుకే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో నోటీసులు జారీచేసిందనిపరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఒక ప్రకటనలో మండిపడ్డారు. పాలనా వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే సీఎం రేవంత్‌రెడ్డి హరీష్ రావు కు నోటీసులు ఇచ్చారని విమర్శించారు.రేవంత్ సర్కారు డైవర్షన్ డ్రామాలు నడుపుతూ బీఆర్ఎస్‌ను బద్నాం చేసేందుకు యత్నిస్తున్నదని దుయ్యబట్టారు. ఎన్ని చిల్లర ప్రయత్నాలు చేసినా రేవంత్ రాజకీయ అరాచకత్వం విజయం సాధించే ప్రసక్తేలేదని పేర్కొన్నారు. సీఎం డైవర్షన్ పాలిటిక్స్ ప్రజలకు ఇప్పటికే అర్థమయ్యాయని, తగిన సమయంలో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో పస లేదని, అది కేవలం రాజకీయ కక్ష సాధింపు మాత్రమేనని, సాక్షాత్తు సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పడమే కాకుండా కేసును కూడా కొట్టేసిందన్నారు.



అత్యున్నత న్యాయస్థానం తీర్పుతోనే ఈ డ్రామా ముగిసిపోయినా, మళ్లీ హరీష్ రావుకు నోటీసులు ఇవ్వడం చూస్తుంటే రేవంత్ రెడ్డి సర్కార్ ఎంతగా దిగజారిందో అర్థమవుతోందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి బావమరిది సుజన్ రెడ్డి కి బొగ్గు గనుల కేటాయింపు కుంభకోణాన్ని బయటపెట్టినందుకే, దాని నుంచి ప్రజల దృష్టిని మళ్లించే హరీష్ రావుకు నోటీసులు అని ఆరోపించారు.అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడం లో కానీ, క్షేత్రస్థాయిలో ప్రజల పక్షాన నిలబడటంలో కానీ హరీష్ రావు చూపుతున్న చొరవ సీఎం రేవంత్ రెడ్డికి వణుకు పుట్టిస్తోందన్న కేటీఆర్, హరీష్ ను రాజకీయంగా ఎదుర్కోలేకే, ఇలాంటి తప్పుడు కేసులతో ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. గత రెండేళ్లుగా రాష్ట్ర ముఖ్యమంత్రిని, ఈ దారుణమైన పాలనను నిలదీస్తున్నందుకే హరీష్ రావుని టార్గెట్ చేస్తూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు.

## యువతకు వివేకానందుడు స్ఫూర్తి

పరకాల జనవరి 20 (ప్రభాత వార్త)

యువత స్వామి వివేకా నందను స్పూర్తిగా తీసుకు ని ముందుకు సాగాలని సాహితీ వేత్త సౌమ్యశ్రీ లక్ష్మీనారాయణ చార్య పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని మయూరి గార్డెన్ లో అవోపా, సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు స్వామి వివేకానంద జీవితం పై వ్యాస రచన పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో లక్ష్మీనారాయణ చార్య మాట్లాడుతూ దేశ యువతే రేపటి భారతానికి పునాది అన్న నమ్మకాన్ని వివేకానందుడు ఎప్పుడూ వ్యక్తం చేసేవారని, యువ మనస్సుల్లో దాగి ఉన్న నైతిక, మేధో, సామాజిక శక్తే దేశ గమనాన్ని మార్చగలదని ఆయన వివరించారు. అందుకే ఆయన విద్యపై పెట్టిన దృష్టి కేవలం పాఠ్యాంశాలు, పరీక్షల వరకే పరిమితం కాలేదని, వ్యక్తిత్వ వికాసం, ఆత్మవిశ్వాసం, స్వతంత్రంగా ఆలోచించే సామర్థ్యం ఇవే నిజమైన విద్య లక్ష్యాలని ఆయన స్పష్టంగా చెప్పారు.స్వామి వివేకానంద దేశభక్తుడు ఆధ్యాత్మిక భావాలు కలిగిన బోధకుడు పెద్దలపట్ల మర్యాద ఏ విధంగా విద్యార్థిని విద్యార్థులు ఇచ్చిపుచ్చుకోవాలో వారి మాటల్లోనే పరిపూర్ణమైన విద్యాభావం గల మాటలతో ఎంతోమందికి విద్యార్థులకు విద్య సూక్తులు, దేశ భక్తి కోసం దేశభక్తి సూక్తులు వారి ప్రభోధాలు ఎంతోమంది విని ఆకర్షితులై అయ్యారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆవోప గౌరవ అధ్యక్షుడు డాక్టర్ నాగ బండి విద్యాసాగర్, అవొపా అధ్యక్షుడు ఎల్లంకి బిక్షపతి,మాజీ ఎంపీటీసీ బండి సారంగపాణి, మాజీ కౌన్సిలర్ జయంతి లాల్, పరకాల మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, ఆవోప ప్రధాన కార్యదర్శి ఆకినపల్లి విద్యాసాగర్, ఆర్థిక కార్యదర్శి కటకం రాజు,ఉపాధ్యక్షుడు సూర్యదేవర శ్రవణ్, ఆవోపా సీనియర్ నాయకులు చందుపట్ల చంద్రమోహన్, నాగబండి గ్యానానందం, పులుమాటి కిరణ్, ఎర్రం జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

పరకాల జనవరి 20 (ప్రభాత వార్త )

పరకాల మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులంతా సమిష్టిగా, క్రమశిక్షణతో పనిచేయాల్సిన అవసరం ఉందని మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జ్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు అన్నారు. మంగళవారం పరకాల పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో పరకాల బీజేపీ రాష్ట్ర నాయకుడు పగడాల కాళీ ప్రసాద్ రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్‌చార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగాపట్టణానికి చెందిన వ్యాపారవేత్త, కాంగ్రెస్ నాయకుడు వేముల ఆంజనేయులు బీజేపీ పార్టీలో చేరారు. పార్టీ నాయకులు ఆయనకు బీజేపీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ, పరకాల మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించి మున్సిపల్ చైర్మన్ పదవిని కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.ప్రతి బూత్‌ను కేంద్రంగా చేసుకొని ఇంటింటి ప్రచారం నిర్వహించాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలు, ప్రధానినరేంద్ర మోదీ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు

. ప్రతి వార్డులో ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ఇతర పార్టీల నుంచి టికెట్ ఆశించి వచ్చే వారికి అవకాశం లేదని, పార్టీలో నిబద్ధతతో పనిచేసిన వారికే ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురు ప్రసాద్, గుజ్జ సత్యనారాయణ రావు, మేకల రాజవీరు, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కందిమల్ల మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శులు జయంత్ లాల్, మేఘనాథ్ దేవనూరి, జిల్లా నాయకులు సిరంగి సతీష్ కుమార్, దగ్గు విజేందర్ రావు, చందుపట్ల రవీందర్ రెడ్డి, కుక్కల విజయకుమార్, మార్త రాజభద్రయ్య, మారేడుగొండ భాస్కరాచారి, దారుణ నారాయణదాసు, మిడిదొడ్డి నరేష్,దంచనాదుల కిరణ్, ముత్యాల దేవేందర్, దార్న సునీల్, ఆకుల రాంబాబు, ఆకుల శ్రీధర్,గోనెల నరసింహా, మహిళా నాయకురాలు వెలిశెట్టి శారద, వేముల సుధారాణి, ఫ్రెండ్ల రంజిత్, సూర్యదేవర సదానందం, బూత్ అధ్యక్షులు, వివిధ మోర్చాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాళేశ్వరంలో శ్రీపాద స్మారక క్రికెట్ టోర్నీ..
### గారె రాకేష్ టీమ్ విజయం..!

మహాదేవపూర్, జనవరి 20, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామంలో సంక్రాంతి సందర్భంగా లేతకారి రమ్య రాజబాబు ఆధ్వర్యంలో 5వ సంవత్సరం స్వర్గీయ శ్రీపాద స్మారక క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ జరిగింది. కాళేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో గత వారం జరిగిన మ్యాచ్‌లలో ఫైనల్‌లో అన్నారం వారియర్స్‌పై గారె రాకేష్ టీమ్ విజయం సాధించింది. విజేతగా గారె రాకేష్ టీమ్‌కు మహాదేవపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అక్బర్ ఖాన్, రన్నరఫ్ గా అన్నారం వారియర్స్‌కు ఎస్సీ సెల్ లేతకారి రమ్య రాజబాబు ట్రోఫీలు అందజేశారు. ట్రోఫీలు మెట్టుపల్లి సర్పంచ్ వెన్నపురెడ్డి సంజీవరెడ్డి అందజేశారు. ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు అక్బర్ ఖాన్ మాట్లాడుతూ.. యువతను క్రీడల వైపు మళ్లించే ఈ కార్యక్రమం గొప్పదని, శ్రీపాద ఆశీస్సులు రమ్య రాజబాబుపై ఉంటాయని అభినందించారు. రమ్య రాజబాబు మాట్లాడుతూ.. తండ్రి వారసత్వ ఉద్యోగం వదిలి ఐటీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి వచ్చానని, శ్రీపాద సేవల గుర్తుగా టోర్నమెంట్‌లు చేస్తూ సంతోషిస్తున్నానని, మళ్లీ సంక్రాంతికి కొత్తగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో డివిజన్ మైనారిటీ అధ్యక్షుడు అశ్రర్ కురేష్, మండల ప్రధాన కార్యదర్శి చేకూర్తి శంకరయ్య, ప్రచార కమిటీ అధ్యక్షుడు కదర్ల నాగరాజు, పలుగుల సర్పంచ్ డాక్టర్ శంకర్, యూత్ నాయకులు, క్రీడాకారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అప్పుల బాధ, భార్య అనారోగ్యంతో పత్తి రైతు ఆత్మహత్య

### కాటారం గ్రామంలో విషాదం..

### సాగు కలిసిరాక, ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపం

కాటారం, జనవరి 20, ప్రభాతవార్త

పండించిన పంట చేతికి రాక, చేసిన అప్పులు తీరే మార్గం కనిపించక, మరోవైపు భార్య అనారోగ్యం వెరసి ఓ రైతును తీవ్ర మనస్తాపానికి గురిచేశాయి. ఈ క్రమంలోనే జీవితంపై విరక్తి చెందిన ఆయన ఇంట్లోనే ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన కాటారం గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన కోడెల సదానందం(42)వృత్తిరీత్యా రైతు, తనకున్న నాలుగు ఎకరాల భూమిలో ఈ ఏడాది ఎంతో ఆశతో పత్తి సాగు చేశాడు. అయితే ప్రకృతి సహకరించకపోవడంతో పత్తి దిగుబడి ఆశించిన స్థాయిలో రాలేదు. సాగు కోసం చేసిన అప్పులు పేరుకుపోవడంతో సదానందం తీవ్ర ఆందోళనకు గురయ్యాడు. దీనికి తోడు, ఆయన భార్య రమ గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలిపారు. ఆమె వైద్యం కోసం కూడా భారీగా ఖర్చు కావడంతో ఆర్థిక ఇబ్బందులు మరింత పెరిగాయి. అటు పంట నష్టం, ఇటు భార్య ఆరోగ్యం, పెరుగుతున్న అప్పుల భారంతో సదానందం గత కొన్ని రోజులుగా తీవ్ర మనస్తాపంతో ఉంటున్నారు. ఈ క్రమంలోనే సోమవారం రాత్రి తన ఇంట్లోని బిల్డింగ్ కొక్కేనికి చీరతో ఉరివేసుకుని సదానందం బలవన్మరణానికి పాల్పడ్డారు. గమనించిన కుటుంబ సభ్యులు ఆవేదనలో మునిగిపోయారు. మృతుని తల్లి కోడెల రాజక్క ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి, దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. సదానందం మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



## దంతాలపల్లి పాఠశాలలో గణతంత్ర దినోత్సవ ఏర్పాట్ల పరిశీలన

### పాఠశాల అభివృద్ధికి సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి హామీ

### అంగన్‌వాడీ భవన నిర్మాణ పనుల తనిఖీ..

కాటారం, జనవరి 20, ప్రభాతవార్త

కాటారం మండలం దంతాలపల్లి గ్రామ ఎంపీపీఎస్ పాఠశాలలో త్వరలో జరగనున్న గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను గ్రామ సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఆయన సూచించారు. ఇసుక దిబ్బల తొలగింపుకు ఆదేశం..పాఠశాల ఆవరణలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న అంగన్‌వాడీ భవనాన్ని సర్పంచ్ పరిశీలించారు. అయితే, నిర్మాణానికి సంబంధించి ఆవరణలో పోసిన ఇసుక గణతంత్ర వేడుకల నిర్వహణకు ఆటంకంగా ఉండటాన్ని గమనించిన ఆయన, వెంటనే స్పందించారు. వేడుకలకు ఆటంకం కలగకుండా తక్షణమే ఇసుకను అక్కడి నుండి తొలగించి, మైదానాన్ని సిద్ధం చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. తాగునీటి సమస్యపై స్పందన..పాఠశాల ఆవరణలోని బోర్ వెల్ నుండి బురద నీరు వస్తుండటంతో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను ఉపాధ్యాయులు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆయన, వెంటనే ఎయిర్ కంప్రెషర్ ద్వారా బోర్ క్లీన్ చేయించి, విద్యార్థులకు స్వచ్ఛమైన నీరు అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి..పాఠశాల మౌలిక సదుపాయాల కల్పనపై సర్పంచ్ మాట్లాడుతూ.. విద్యార్థుల కోసం పాఠశాల గ్రౌండ్‌ను అభివృద్ధి చేస్తానని తెలిపారు. అంతేకాకుండా, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో మాట్లాడి, పాఠశాల ఆవరణలో విద్యార్థుల కోసం చిల్డ్రన్ పార్క్, యువత, పెద్దల కోసం ఓపెన్ జిమ్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పాఠశాల సమస్యల పట్ల తక్షణమే స్పందిస్తూ, అభివృద్ధికి సహకరిస్తున్న సర్పంచ్ కి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ లను అప్పగించిన పోలీసులు..

మహదేవపూర్, జనవరి 20, ప్రభాతవార్త

స్తాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను వెలికితీసి బాధితులకు అందజేయడంలో మహదేవపూర్ పోలీసులు మరోసారి తమ ప్రత్యేకతను చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్తే..మహదేవపూర్ మండలం సూరారం గ్రామానికి చెందిన కాగితపు కిరణ్ తన ఖిఒప్పో ఖి కంపెనీ మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకోగా, ఎడపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి రాజమౌళి తన ఖిరెడ్ మీ ఖి మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్నారు. తమ ఫోన్లు కనిపించకుండా పోవడంతో బాధితులు మహదేవపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు, కేంద్ర ప్రభుత్వానికి చెందిన సీఇఐఆర్ పోర్టల్‌లో ఫోన్ వివరాలను నమోదు చేశారు. ఈ పోర్టల్ సాయంతో సాంకేతిక విశ్లేషణ జరిపి, పోగొట్టుకున్న ఆ రెండు మొబైల్ ఫోన్ల ఆచూకీని పోలీసులు కనిపెట్టారు. రికవరీ చేసిన మొబైల్ ఫోన్లను మహదేవపూర్ ఎస్ఐ కె. పవన్ కుమార్ మంగళవారం పోలీస్ స్టేషన్‌లో బాధితులకు స్వయంగా అందజేశారు. పోగొట్టుకున్న తమ ఫోన్లను తిరిగి చేజిక్కించుకున్న కిరణ్, రాజమౌళిలు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వారు వెంటనే సీఇఐఆర్ వెబ్‌సైట్ ద్వారా లేదా సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. తద్వారా ఫోన్ల దుర్వినియోగాన్ని అరికట్టడంతో పాటు వాటిని తిరిగి పొందే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.



## చిట్యాల నర్సయ్య మాతృమూర్తికి పుట్ట మధూకర్ నివాళి..

### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మంథని మాజీ ఎమ్మెల్యే..

కాటారం, జనవరి 20, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం దామెరకుంట గ్రామంలో విషాదం నెలకొంది. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్యాల నర్సయ్య మాతృమూర్తి రాజక్క ఇటీవల వృద్ధాప్య సమస్యలతో కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకున్న మంథని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్ పుట్ట మధూకర్ మంగళవారం దామెరకుంట గ్రామాన్ని సందర్శించారు. గ్రామానికి చేరుకున్న ఆయన, రాజక్క నివాసానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం చిట్యాల నర్సయ్య, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. “కుటుంబంలో పెద్ద దిక్కును కోల్పోవడం ఎంతో బాధాకరమని, ఆ కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని“ ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. పరామర్శలో బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బి ఆర్ఎస్ కాటారం మండల యూత్ అధ్యక్షులు రామిళ్ల కిరణ్, ఉప్పు సంతోష్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఉన్నారు.

## కాళేశ్వరం క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్‌కు జెర్సీల వితరణ..

మహాదేవపూర్, జనవరి 20, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో ఘనంగా జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ సందర్భంగా అన్నారం వారియర్స్ మరియు జీఆర్ 11 (గంగపుత్ర టీం) క్రికెట్ జట్ల క్రీడాకారులకు జెర్సీలు అందజేశారు. ఉపసర్పంచ్ సుధీర్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరు కాగా కాళేశ్వరం గ్రామ పంచాయతీ 8వ వార్డు మెంబర్ పెద్ది లక్ష్మీ శ్రీ సడవలి, 10వ వార్డు మెంబర్ పానెం సంతోష్లతో కలిసి క్రీడాకారులకు జెర్సీలు ప్రదానం చేశారు. ఉపసర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్ క్రీడాకారులకు ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ టోర్నమెంట్ ద్వారా గ్రామంలో క్రీడల ఉత్సాహం పెరిగిందని, యువకులు క్రీడల పట్ల ఆసక్తి చూపాలని అన్నారు. ఫైనల్ మ్యాచ్ వరకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.



## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్

చిట్యాల, జనవరి 20 ప్రభాతవార్త:



మండలంలోని గిద్దె ముత్తారం గ్రామానికి చెందిన కోడారి కొమురయ్య ఇటీవల అనారోగ్యముతో మృతి చెందారు. మృతుడి కుటుంబ సభ్యులను సర్పంచ్ చంద్రకళ రవీందర్, ఉప సర్పంచ్ నూ నావత్ సమ్మయ్య, మాజీ జెడ్పిటిసి, ఎంపీటీసీ, ఒరం సమ్మయ్య, పప్పుల విజయలక్ష్మి ్మ శంకర్, మాజీ ఉపసర్పంచ్ ఆవుల ఐలయ్య, అధ్యక్షుడు కోమాండ్ల నరసింగం, వార్డు సభ్యులు బొమ్మ నవీన్, మోరే ఓదెలు, పప్పుల మధునయ్య, శుద్ధపల్లి రవి, ఆవుల శ్రీనివాస్, నిమ్మల రమేష్, రేణు కుంట్ల రంజిత్, లావుడ్య రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భూ రీసర్వే చేయడం వల్ల కలిగే ఉపయోగాలపై అవగాహన సదస్సు

మొగుళ్లపల్లి, జనవరి 20, ప్రభాత వార్త:




మండలంలోని ఆకినపల్లి గ్రామంలో భూ రీ సర్వే అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమములో ఆర్.డి.ఓ హరికృష్ణ పాల్గొని భూ రీ సర్వే ద్వారా పొలాల గట్టు హద్దులు, రోడ్లు, చెరువులు, కాలువలు అన్నింటిని గుర్తించి, ఖచ్చితమైన హద్దురాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి రైతుకు సంబంధించిన అక్షాంశాలు, రేఖాంశాలతో కూడిన ఖచ్చితమైన భూపటంశాన్ని తయారు చేయడం జరుగుతుందన్నారు. తహసిల్దార్ జాలీ సునీతా రెడ్డి, రెవెన్యూ అధికారులు, రైతులు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆదాయ,కుల ధ్రువీకరణ పత్రల జారిలో జాప్యం

### నేటితో ముగియనున్న టీజీ సెట్ దరఖాస్తు గడువు

### ఆందోళనలో విద్యార్థులు, తల్లిదండ్రులు

రేగొండ జనవరి 20 ప్రభాతవార్త :




రేగొండ తాసిల్దార్ కార్యాలయంలో ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాల జారిలో జాప్యం జరుగుతుందని విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సాధారణ సంక్షేమ గురుకుల పాఠశాలలో 2026 27 విద్యా సంవత్సరానికి ఐదో తరగతి ప్రవేశాలతో పాటు 6, 7, 8, 9 బ్యాక్ లాగ్ ఖాళీల భర్తీకి దరఖాస్తు గడువు నేటితో ముగియనున్నది. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఇప్పటికే ఆదాయ, కుల, నివాస ధ్రువీకరణ పత్రాల కోసం తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. తాసిల్దార్ కార్యాలయం చుట్టూ పది రోజులుగా తిరుగుతున్న ఎవరు పట్టించుకోవడంలేదని కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ధ్రువీకరణ పత్రాలు లేకపోతే టీజీ సెట్ కు దరఖాస్తు చేయడం ఆలస్యం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ఆదాయకుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని వారు కోరుతున్నారు. ఈ విషయమై తాసిల్దార్ శ్వేతారావును వివరణ కోరగా మంగళవారం రాత్రి వరకు మొత్తం పూర్తి చేస్తామని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎవరు ఆందోళన చెందారని తెలిపారు. అయినప్పటికీ చివరి రోజు ఇంటర్నెట్లు పనిచేస్తాయో లేదోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

## సీఎం కప్ పోటీలు యువతలో క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు దోహదపడతాయి

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి, జనవరి 20, ప్రభాతవార్త



సీఎం కప్ పోటీలు గ్రామీణ మరియు పట్టణ ప్రాంత యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు దోహదపడతాయని, శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు మంగళవారం భూపాలపల్లి పట్టణంలోని జయశంకర్ సార్ విగ్రహం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం కప్ టార్చ్ ర్యాలీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తదితరులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం టార్చ్ ను వెలిగించి, జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించిన ర్యాలీ లో పాల్గొన్నారు. అనంతరం అక్కడ ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... ఒలింపిక్స్ లో దేశం నుంచి ఎక్కువ సంఖ్యలో పతకాలు సాధించాలనే ఉద్దేశ్యంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తుందని తెలిపారు. సీఎం కప్ పేరిట రాష్ట్రంలోని గ్రామ స్థాయి నుంచి ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికి తీసి జాతీయ స్థాయి, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో రాణించేలా ప్రోత్సాహం అందిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. వివిధ క్రీడా విభాగాల్లో రాష్ట్రంలోని అన్ని గ్రామాల నుంచి షెడ్యూల్ ప్రకారం పోటీలు నిర్వహిస్తుందని వివరించారు. క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు, శిక్షణ అందిస్తుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇస్తుందని, యువత, విద్యార్థులకు ఉత్తమ శిక్షణ, ఉపాధి కల్పించే అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని వెల్లడించారు. సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరికి ఎమ్మెల్యే ఈ సందర్భంగా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## మేడారం కు సింగరేణి రెస్క్యూ టీం

భూపాలపల్లి, జనవరి 20, ప్రభాతవార్త

సింగరేణి భూపాల్ పల్లి ఏరియా నుండి మేడారం సమ్మక్క సారక్క జాతరకు సింగరేణి రెస్క్యూ టీం సభ్యులు మరియు లైఫ్ సేవర్ స్విమ్మింగ్ సభ్యులు మేడారం జాతరలో విధులు నిర్వహించుటకు మంగళవారం బయలుదేరి వెళ్ళుచున్నారు. ఈ రెస్క్యూ మరియు స్విమ్మింగ్ సభ్యులకి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం టీం సభ్యులతో మాట్లాడుతూ గద్దెల వద్ద చక్కటి క్రమశిక్షణతో, గౌరవంతో, సేఫ్టీ తో విధులు నిర్వహించాలని, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని విధులు నిర్వహించడంలో నిరక్ష ్యం వహించకుండా, ఏమైనా అపాయం సంభవిస్తే వెంటనే స్పందించి సకాలంలో ఫస్ట్ ఎయిడ్ అందించాలని ఈ సందర్భంగా ఉద్దేశించి జిఎం మాట్లాడారు. స్విమర్స్ కూడా జంపన్న వాగు దగ్గర విధులు నిర్వహించే వారు ముఖ్యంగా మీ సేఫ్టీ చూసుకుంటూ ఇతరులను కూడా సేఫ్టీ చేయాలని అలాగే లోతైన ప్రదేశంలో ప్రజలను దిగకుండా చూసుకోవాలని అధికారులు చెప్పే సూచనలు తూచా తప్పకుండా పాటిస్తూ విధులు నిర్వహించాలని, అలాగే సింగరేణి పేరుని నిలబెట్టాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం కవీంద్ర పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు అంకుషాపురం గ్రామంలో ప్రజా బాట

### విద్యుత్ శాఖ డివిజనల్ అధికారి సుందర్ కుమార్

మొగుళ్లపల్లి, జనవరి 20, ప్రభాత వార్త:



మండలంలోని అంకుషాపురం గ్రామంలో క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించినట్లు విద్యుత్ శాఖ డివిజనల్ అధికారి సుందర్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రజా బాట కార్యక్రమంలో అంకుషాపురం గ్రామ సర్పంచ్ క్యాతరాజు కవిత, ఉప సర్పంచ్ గజ్జి కుమారస్వామి యాదవ్,పంచాయితి కార్యదర్శి యం సుమత పాల్గొన్నారు. గ్రామంలో ప్రజలకు నిరంతర విద్యుత్ అందచేసేందుకు కృషి చేయాలని, పలుచోట్ల విద్యుత్ ఫోల్స్, ట్రాన్స్ ఫార్మర్లు మంజూరు చేయాలని, ప్రజలకు ఎలాంటి విద్యుత్ సమస్యలు తలెత్తకుండా విద్యుత్ సమస్యలపై విద్యుత్ శాఖ డివిజనల్ అధికారి సుందర్ కుమార్ కు వినతి పత్రంను అందజేశారు

## కూచిపూడి లో ఆడిచర్లకు బంగారు పతకం

భూపాలపల్లి, జనవరి 20, ప్రభాతవార్త



ఈనెల 15 నుండి 17 వరకు వేస్తాను వేస్టన్ కోల్ఫీల్డ్ కంపెనీ నాగపూర్ లో జరిగిన కోల్ ఇండియా స్థాయి కల్చరల్ పోటీలలో భూపాల్ పల్లి ఏరియా కేటీకే వన్ ఇంక్లైన్ లో జనరల్ అసిస్టెంట్గా పనిచేస్తున్న అడిచర్ల శ్రీనివాస్ కూచిపూడి నృత్యంలో మొదటి బహుమతి కైవసం చేసుకొని గోల్డ్ మెడల్స్ సాధించాడు. మంగళవారంఅరిచర్ల శ్రీనివాస్ ను జిఎం కార్యాలయంలో పూల బొకే మరియు శాలువాతో ఘనంగా ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి సన్మానించడం జరిగిందని ఏరియా అధికార ప్రతినిధి ఎస్ శ్యాంసుందర్ తెలిపారు, ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ ఓ టు జి ఎం ఎస్ కవీంద్ర, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్సన్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ అడిచర్ల శ్రీనివాస్ ప్రతిరోజు ఉద్యోగం చేసుకుంటూ కలలపై మక్కువతో కూచిపూడి లో ప్రావీణ్యం సాధించడం చాలా గొప్ప విశేషమని , పట్టుదల ఉంటే ఏదైనా సాధించ వచ్చు అని శ్రీనివాస్ నిరూపించాడాని ఈ సందర్భంగా ఆయనని కొనియాడారు.

## బాధితుని కుటుంబాన్ని పరామర్శించిన నాగుర్ల

### అర్థిక సహాయం అందించి అండగా ఉంటానని హామీ

మొగుళ్లపల్లి, జనవరి 20, ప్రభాత వార్త:



మండలంలోని మేదరమెట్ల గ్రామానికి చెందిన బాలవేణి అంజి గౌడ్ ఇటీవల ఆత్మహత్య చేసుకున్నాడు. తెలంగాణ రైతు విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్ రావు మంగళవారం బాధితుడి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఆర్థిక సహాయాన్ని అందించి,ఆ కుటుంబానికి అండగా ఉంటానని హామీనిచ్చారు. ఆయన వెంట చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్, మొగుళ్లపల్లి సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి, మేదరమెట్ల గ్రామ మాజీ సర్పంచ్ కొనుకటి అరవింద్ రెడ్డి, బీఆర్ఎస్ మండల నాయకులు బాలవేణి వీరస్వామి గౌడ్, బాలవేణి శ్రీనివాస్ గౌడ్, కట్ల స్వామి,కట్ల భాస్కర్, మాటూరి రాజమౌళి, బాలవేణి రవి గౌడ్, గట్టు రాజమౌళి గౌడ్, పెంతల దేవేందర్ తదితరులున్నారు.